# విశ్వాస మాధుర్యం




# Explore our Digital Resources










### Goodword Quran App

Download the free app and access the complete text and audio of the Quran in numerous languages


### Ebooks


Inspire yourself with a range of free ebooks on peace and spirituality


### Audiobooks

A range of free audiobooks to keep you inspired and motivated

# Books on Peace and Spirituality




### The Seeker's Guide

Questions on God, Islam, peace, spirituality and wisdom.

### Discovering God

Discover God and His attributes by reflecting on nature, universe and life's events.

### Leading A Spiritual Life

The art of spirituality is to extract food for the soul from life's different circumstances.

**Momin ki Tasweer**
**(Telugu)**

# విశ్వాస మాధుర్యం


మూలం
**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

అనువాదం
**అబ్దుర్రహ్మాన్**



GOODWORD BOOKS

Wed : www.goodwordbooks.com
www.goodword.net

# Viswasa Madhuryam

## Momin ki Tasweer (Telugu)

**By Maulana Wahiduddin Khan**

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First published 2012**

Price : Rs.

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india

**Contact : 9394003049, 9573522690**

see our complete catalogue at

Wed : www.goodwordbooks.com
www.goodword.net

# విషయ సూచిక


| | |
|---|---|
| ఖుర్‌ఆన్‌తో సంబంధం | 09 |
| నమాజ్ | 20 |
| అతడే విశ్వాసి | 28 |
| ఈ నిర్లిప్తత ఏల? | 52 |
| విశ్వకారుణ్యమూర్తి (స)వారి ఉద్బోధ | 56 |
| వినేవాడెవడు? | 77 |
| పరలోక పంట | 92 |

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# విశ్వాస మాధుర్యం

(ఇది 16.4.1961న జమాఅతె ఇస్లామీ హింద్,
రాంపూర్ మండలం, బదాయుఁ నందు చేయబడిన ప్రసంగం)

ఒక హదీసులో "అల్ మోమిను మిర్ అతుల్ మోమిన్" అని ఉంది. అంటే ఒక మోమిన్ మరో మోమిన్ కొరకు అద్దం లాంటి వాడు అని అర్థం. నేటి సమావేశంలో నేను మీ కొరకు అద్దంలా మారాలనుకుంటున్నాను. ఈ సందర్భంగా, మిమ్మల్ని మీరు స్వయంగా చాలా స్పష్టంగా చూసుకొనేలా నేను చాలా సులభంగా, క్లుప్తంగా కొన్ని విషయాలు మీ సమక్షంలో ఉంచదలిచాను. ఇదే ఉచితమైన పనిగా భావిస్తున్నాను. అల్లాహ్ నాకూ, మీకూ తోడ్పడుగాక. (ఆమీన్)

అసలు విశ్వాసానికి (ఈమాన్‌కు) గల ఆనవాలు ఏమిటి? దీనికి సంబంధించిన ఒక సంక్షిప్త విషయసూచికను రూపొందించదలిస్తే బహుశా రెండే రెండు విషయాలు ముందుకు వస్తాయి. ఖుర్‌ఆన్, నమాజ్. నిజానికి ఈ రెండు పదాలూ సంపూర్ణ ధర్మానికే శీర్షికలు. ఇందులో మొదటిది, సైద్ధాంతికంగా అన్నిటికన్నా ఎక్కువ ప్రాముఖ్యం కలిగి ఉంది. రెండవది ఆచరణకు సంబంధించింది. ఖుర్‌ఆన్‌ను, నమాజ్‌ను పొందిన వారే నిజానికి దైవాన్ని పొందిన వారు. ఈ రెండు విషయాలు ఒకవేళ మీ జీవితాల్లో అంతర్లీనం అయ్యాయనుకోండి విశ్వాసం, ఇస్లామ్‌లు కూడా మీ జీవితాల్లో లేవనుకోండి – ఇంకా మీరు విశ్వాసం, ఇస్లామ్‌ల వాస్తవికతలకు సుదూరంగా

ఉన్నారనే అర్థం. ఈ రెండు విషయాల మౌలిక ప్రాధాన్యతలను స్వయంగా ఖుర్‌ఆన్‌యే వక్కాణిస్తుంది. ఉదాహరణకు :

**“ఎవరయితే దైవగ్రంథాన్ని దృఢంగా పట్టుకుంటారో, ఇంకా నమాజును స్థాపిస్తారో అటువంటి సద్వర్తనుల ప్రతిఫలాన్ని మేము నిశ్చయంగా వ్యర్థం చెయ్యము.” – (ఆరాఫ్ : 170)**

కనుక ఖుర్‌ఆన్‌ను, నమాజ్‌ను తన జీవితంలో అంతర్లీనం చేసుకున్నవాడే నిజమైన సంస్కారి. ఇలాంటి వారి ప్రయత్నాలే దైవం దృష్టిలో ‘సంసరణ’ స్థాయిని కలిగి ఉంటాయి. ఇలాంటి సజ్జనుల ‘సదాచరణ’ను దైవం వికసింపజేస్తాడు. తీర్పుదినాన అలాంటివారే బహుమానాలతో సత్కరించబడతారు. మరోచోట ఈ విషయాలే ఆదేశాల రూపంలో పేర్కొనబడ్డాయి. ఉదాహరణకు,

**“దైవగ్రంథపు ఏ భాగమయితే మీ వద్దకు పంపబడిందో దానిని పారాయణం చేయండి, ఇంకా నమాజును స్థాపించండి”**

**– (అన్‌కబూత్ : 45)**

కాని ఖుర్‌ఆన్‌ను, నమాజ్‌ను పొందటం అంటే ఏదో పదాల కూర్పునో బాహ్య ఆకృతినో గ్రహించగలిగేటంతటి తేలికైన విషయం కాదు. నిజానికి అదొక గొప్ప యదార్థాన్ని పొందటం. అది మానవుని అస్థిత్వాన్ని ప్రభావితం చేసి అతడి పూర్తి జీవితంపై వ్యాపితం అవుతుంది. కాని, అసలు గ్రహించాల్సిన ముఖ్య విషయం మరొకటి ఉంది. మీ జీవితంలో తారసిల్లే ప్రతీ విషయానికి రెండు రూపాలుండవచ్చు. ఒక దానిని మీరు స్వతహాగా ఎన్నుకుంటారు. మరొకటి మీ జీవితానికి స్వాభావికావసరమయ్యింది కాకపోయినప్పటికీ మీ వ్యక్తిగత అవసరాలలో విలీనం అయిన కారణంగా ఎన్నుకుంటారు. ఒకటి: స్వాభావికం, రెండవది: కృత్రిమం. ఈ కృత్రిమ విధానమే మానవుడు తన మాటలతో తన విషయంలో చేసే ఆకర్షవంతమైన వాదన, అది అతడికే.

ప్రతికూలంగా సాక్ష్యం ఇవ్వవచ్చు (ముహమ్మద్ : 30) అతడి కంఠ బలం, కలం బలంతో చాలా ఉన్నతమైన పదాలు జాలువారవచ్చు. అయితే అతడి ఈ సమస్త ఆచరణా విధానం **యఖూలూన బి అఫ్వాహిహిం మాలైస ఫీఖులూబిహిం** (వారు తమ హృదయాలలో లేని మాటలను తమ నోటితో పలుకుతారు) (ఆలి ఇమ్రాన్ : 167) అనే సూక్తికి నిదర్శనం.

అతడి జీవితానికి సంబంధించిన అసలు కేంద్ర బిందువు, అతడి ఆర్థిక ప్రయోజనాలు, భార్యాపిల్లలు, ఇంకా అతడి ప్రాపంచిక సౌఖ్యాలు అయిఉ ంటాయి. కాని ఇతరులతో సంభాషించే సందర్భంలో మాత్రం పారమార్థికత ఉట్టిపడే విధంగా తనను దైవధర్మానికి అంకితం చేసుకున్నవానిగా, ధర్మోన్నతే తన ప్రధాన లక్ష్యంగా ప్రదర్శించుకుంటాడు. ఉదాహరణకు, ఒక వ్యక్తి ముస్లిం సమాజ దుస్థితిపై ఎంతో ఆర్ద్రంగా ప్రసంగాలు, ప్రకటనలు ఇంకా ప్రచురణలు చేస్తూ ఉంటాడు. కానీ తన జీవితంలో ముస్లిమ్‌ల కొరకు ఆందోళన పడుతూ ఒక్క రాత్రి అయినా గడిపి ఉండడు. అశ్రుపూరిత నయనాలతో – "ఓ దేవా! వీరికి జ్ఞానోపదేశం చెయ్యి – ఓ దైవమా! నేను వీరిని నీ మార్గం వైపునకు తోడుకొని రాగల శక్తిని నాకు ప్రసాదించు" అని అర్థించడు అంటే అతగానికి తన ఉమ్మత్ (సముదాయం) గురించిన ఆవేదన కంటే స్వయంగా తన స్వార్థం గురించిన బాధ ఎక్కువగా వేధిస్తుంది అనే విషయం సుస్పష్టం. అతని ఈ వైఖరికి కారణం ఏమిటంటే, అతడు ప్రెస్సు మరియు స్టేజ్‌ల ద్వారా తన ఉనికిని ప్రజా బాహుళ్యంలో ప్రకాశవంతం చేసుకోవడానికి ప్రయత్నించడం. ఒకడు తన పరిసరాల్లోగల ప్రజలతో సంభాషిస్తూ, పీడిత ప్రజలకు సానుభూతి తెలుపుతూ ఉద్వేగం ప్రదర్శిస్తాడు. కాని తన నిత్య జీవితాచరణలో పీడిత ప్రజల పట్ల సానుభూతి లేనట్లయితే అది సానుభూతికి బదులు ప్రదర్శనాబుద్ధికి నిదర్శనం అవుతుంది. లాంఛనప్రాయంగా ఒకడు నియమ నిబంధనల విషయమై చాలా భేషైన ప్రమాణాలు చూపుతూ ఉంటాడు. కాని తన నిజ

జీవితంలో క్రియాశూన్యంగా మసలుకుంటూ నియమాలను ఉల్లంఘిస్తే అలాంటి వాడు ఆంతర్యంలో లేని విషయాన్ని తన మాటల ద్వారా తనలో ఉందని ప్రపంచానికి నిరూపించటానికి పడుతున్న పాట్లు తప్ప మరేమీ కాదు. జనుల్లో మరికొందరు కూడా మీకు తారసపడతారు, ఇతరులను విమర్శించే టప్పుడు వారి నోరు చాలా చురుకుగా పని చేస్తుంది, కాని స్వయంగా వారి ఆచరణలను గమనిస్తే మీకు తెలుస్తుంది – ఇతరులలోగల లోపాలే వారిలో కూడా ఉన్నాయని. అంటే వారికి సామాజిక పరిస్థితులను చక్కదిద్దటం పట్ల ఆసక్తి ఉండదు. కేవలం ఇతరులను విమర్శించటమే తమ వ్యాపకంగా పెట్టుకుని దాన్నే నిర్వర్తిస్తూ ఉంటారు.

ఒకవేళ ఎవడైనా ధర్మప్రచారకుడు, ధార్మిక గ్రంథాల ప్రచురణ కర్త అయివుండి కూడా తాను లోకానికి చాటిచెప్పే విషయాలను స్వయంగా ఆచరించకపోతే తాను తయారు చేసిన తన ప్రపంచంలో – అతడి ఇంట్లో – ఆ విషయాలు ఖాళీ అయితే అది ధార్మిక ప్రచారం కాజాలదు, పైగా ధర్మం పేరుతో అతడు చేసే ఒక వ్యాపారం అన్నమాట. ఇలాంటి వాని ఈ విధానం ఒక వ్యాపారస్తుని పోలిఉంది. అతడు తన దుకాణంలో తాను స్వయంగా ఉపయోగించటానికి ఇష్టపడని సరకులను ఇతరులకు అమ్మజూపే వానితో సమానం. అదే విధంగా ఒక వ్యక్తి ఇస్లామ్ మరియు ముస్లిమ్‌ల సమస్యల విషయంలో ముస్లిమ్‌లతో సంప్రదింపులు చేస్తూ ఉంటాడు. కాని అతడికి నిద్రపోయే సమయం ఆసన్నమౌనప్పుడు నిద్ర తప్ప మరో ఏ విషయంపై అతడికి నిద్రపోయే సమయం అసన్నమైనప్పుడు నిద్ర తప్ప మరో ఏ విషయంపై అతడికి ధ్యాస ఉండదు.. ఒక వైపేమో అతడి ఈ రకమైన మాటల ధోరణి, మరో వైపేమో తన దైనందిన జీవితంలోని ప్రియాతి ప్రియమైన విషయాలలో దేన్నీ వదలుకోని పరిస్థితి. ఏ కాస్త తేడా వచ్చినా తట్టుకోలేడు. అతడి వాస్తవ ఆచరణా శక్తులేమో అతడి వ్యక్తిగత అవసరాలలో నిమగ్నమై ఉంటాయి. ధర్మానికి చెందిన భాగం కేవలం సమావేశాలు, సంభాషణల వరకే పరిమితమై

పోయాయి. అంటే ఈ వ్యవహారమంతా **(లా ఖైర ఫీ కసీరిమ్ మిన్ న్నజ్వాహుమ్)**తో సమానం అనుకోండి. ఇలాంటి ఆచరణా శూన్యమైన మాటలనే ఖుర్ఆన్ "మఖైకబీర్" (పరమ జుగుప్సాకరమైనవి)గా అభివర్ణించింది (సఫ్). ఇదేవిధంగా ఒకవేళ మీరు ఎవనినైనా పరిశీలించండి. అతడొక సైద్ధాంతిక ఉద్యమానికి సారధిగా, ఇంకా లక్ష్యశుద్ధితో కూడిన సందేశహరుడుగా కానవస్తాడు. కాని అతని ఈ లక్ష్యాలూ, దృక్పథాలు అతడి జీవితంలో ఎలాంటి మార్పూ తీసుకురాలేదు. అతడు కూడా సాధారణ జీవి మాదిరిగానే కేవలం సామాన్యమైన కోరికలు, అభిరుచులకు అలవాటు పడిపోయాడు. కనుక అతడి సమస్త అందమైన శ్రేష్ఠ వచనాలు అతడి నోటిపూతే అప్పితే అవి వాని హృదయాంతరాళాల్లో నుండి వచ్చినవి కావు. ఖుర్ఆన్, నమాజుల విషయం కూడా అలాంటిదే.

ఈ రెండు విషయాలు ఏ ఒక్కని జీవితంలోనైనా ప్రవేశించాయంటే కేవలం అతడు లాంఛనప్రాయంగానో లేక సాంప్రదాయసిద్ధమైన విషయంగానో వాటితో అతుక్కుపోలేదు. నేను దైవగ్రంథ పారాయణం ద్వారా అర్థం చేసుకున్న కొన్ని విషయాలను సంక్షిప్తంగా మీ ముందుంచుతున్నాను.

## ఖుర్ఆన్‌తో సంబంధం

చాలా సంవత్సరాల క్రితం నేను ట్రావెన్‌కూర్ ప్రాంతంలో రైలు ప్రయాణం చేస్తూ ఉండగా, నా ముందు సీట్లో కొందరు క్రైస్తవులు కూర్చొని పరస్పరం మాట్లాడుకొంటున్నారు. వారిలో ఒకాయన "ముస్లిమ్‌లలో ధార్మికత చాలా ఎక్కువగా ఉంటుంది. వాళ్ళలో ప్రతి పిల్లవాడూ అన్నిటికంటే ముందు విద్యాభ్యాసం దైవగ్రంథం అయిన ఖుర్ఆన్‌తో ప్రారంభిస్తాడు" అని అన్నాడు. నిజమే. ఈ మాట చాలా వరకూ యదార్థమే. ఎందుకంటే ఈ సదాచారం ముస్లిములలో ఒకప్పుడు ఉండేది. ముస్లిమ్‌లు ప్రతి రోజూ ఫజర్ నమాజ్

తరువాత అన్నిటికంటే ముందు దైవగ్రంథ పారాయణం చేసేవారు. కాని ప్రస్తుత కాలపు స్థూలదృష్టి ఈ అభిరుచిని దెబ్బతీసింది. ముఖ్యంగా విద్యావంతుల్లో ఇప్పుడు ఉదయం ఖుర్‌ఆన్ పారాయణానికి బదులు న్యూస్ పేపర్ పారాయణంలో గడుస్తుంది. అయినా ఇప్పటికీ మనలో ఈ సంప్రదాయాన్ని పాటించే స్త్రీ, పురుషుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఈ రకమైన గ్రంథ పారాయణం కూడా ఒక విధంగా ధార్మిక కార్యమే. దీనికి నేను వ్యతిరేకిని కాను. కానీ అల్లాహు త అలాకు కావలసింది కేవలం ఖురానీ పదాల పారాయణం కాదు. "నిజమైన పారాయణం" కావాలి. ఉదాహరణకు :

**"మేము ఎవరికయితే గ్రంథాన్నిచ్చామో వారు దాన్ని పఠించవలసిన విధంగా పఠిస్తారు. వారు దాన్ని హృదయపూర్వకంగా విశ్వసిస్తారు".**
**– (అల్ బఖర : 121)**

ఇలాంటి వాస్తవిక పారాయణం ఎవరికి ప్రాప్తిస్తుందో అతడే నిజమైన పారాయణికుడు. అతడే వాస్తవ విశ్వాసి. ఈ విషయమై ఆలోచిస్తున్నప్పుడు ఈ దిగువ పేర్కొన్న ఆయత్ మన దృష్టికి వస్తుంది.

**కొత్త సూరా ఏదైనా అవతరించినపుడల్లా వారిలోని కొందరు (హేళనగా ముస్లిమ్‌లను) ఇలా అడుగుతారు, "మీలో ఎవరి విశ్వాసం దీనివల్ల పెరిగిందో చెప్పండి?" విశ్వసించిన వారి విశ్వాసాన్ని వాస్తవంగానే (అవతరించిన ప్రతి సూరా) పెంచింది. వారు దానికి సంతోషపడుతున్నారు. – (తౌబా : 124)**

ఈ ఆయత్ ద్వారా ఖుర్‌ఆన్‌పై విశ్వాసం గలవారని ఎలా గుర్తింపబడ్తారంటే వారు ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయగా దాని ద్వారా వారి విశ్వాసం ద్విగుణీకృతమవుతుంది. వారి శ్రేష్ఠమైన మనోభావాలను ఆ గ్రంథం తమతో చెబుతూ ఉన్నట్లుగా అనుభూతి చెందుతారు. ఇదే మరో చోట 'సత్య స్వీకృతి'గా అభివర్ణింపబడింది. ఉదాహరణకు :

**“దైవ సందేశహరునిపై అవతరించిన దానిని వీరు విన్నప్పుడు సత్యాన్ని గ్రహించిన కారణంగా వీరి కన్నులు అశ్రుపూరితాలవటం నీవు గమనిస్తావు”.**
**– (అల్ మాయిద : 83)**

విశ్వాసాభివృద్ధి, సత్యాగ్రహ్యం – ఇవి రెండూ ఒకే యదార్థానికి సంకేతాలు. వాస్తవానికి విశ్వాసులైతే ఖుర్ఆన్ పట్ల అంకితభావం కలిగి ఉంటారు. వారు ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తూ ఉన్నప్పుడు ఈ గ్రంథం నిలువెల్లా సత్యబద్ధమని గ్రహిస్తారు. ఏ సత్యాన్ని సైన్సు గ్రహించలేకపోయిందో ఏ సత్యం కొరకు వేదాంతం వేలవేల సంవత్సరాల తరబడి అన్వేషించినా దాని దరిదాపులకు కూడా రాలేకపోయిందో ఆ సత్యాన్ని విశ్వాసులు దైవ గ్రంథంలో కనుగొంటారు. ఖుర్ఆన్ రూపంలో వారు సత్యాన్ని దర్శించ గలుగుతారు. ఖుర్ఆన్‌లోగల విషయాలు తన పాఠకులతో, వారి మనస్సులు ప్రతి సందర్భంలోనూ పూర్తిగా వాటికి అనుగుణం అయిన ఆచరణతో రూపాంతరం చెందాలని వాంఛిస్తుంటాయి. భూమి, ఆకాశాల నిదర్శనాలను చూసి వాటిని సృష్టించిన వాడెవడని సర్వ సృష్టికర్త ప్రశ్నించినప్పుడు అప్రయత్నంగా వారి నోటి నుండి **“బల్ అన్త యారబ్బీ”** (ఇంకెవరు? నీవేకదా ప్రభూ!) అనే పదం వెలువడుతుంది. దేవుని ఆదేశాలు వివరించబడినప్పుడు, మానవుడిని అతడి స్థాయికి తగినట్లుగా అతడి ప్రవర్తనా నియమావళిని గూర్చి ప్రశ్నించబడినప్పుడు వారు **“రబ్బనా ఆమన్నా ఫక్తుబ్‌నా మ అష్షాహిదీన్”** (ప్రభూ! మేము విశ్వసించాము. సాక్ష్యమిచ్చేవారిలో మా పేరును చేర్చుకో) అని ఎలుగెత్తి చాటుతారు. ఖుర్ఆన్ పారాయణం చేస్తూ ఉన్నప్పుడు హృదయాంతరాళం నుండి ఇది అల్లాహ్ గ్రంథం అన్న భావం పెల్లుబబుకాలి. ఏ పారాయణం ద్వారానయితే ఇలాంటి హృదయ స్పందన లభించదో అది అంధుల, బధిరుల పారాయణం మాత్రమే (ఫుర్ఖాన్). మోమిన్ దివ్యగ్రంథాన్ని తమ సర్వసృష్టికర్త స్వరాన్ని వింటున్నట్లుగానూ, దైవంతో అతడు మాట్లాడు

తున్నట్లుగానూ, ఖుర్ఆన్ స్వయంగా అతడిపై అవతరిస్తున్నట్లుగానూ అనుభూతినొందుతూ పారాయణం చేస్తాడు. ఈ విధంగా అతడికి ఖుర్ఆన్ అన్నిటికంటే అమితమైన ప్రేమపాత్రమైపోతుంది. దీని ద్వారా అతడి మనోభావనలకు ఉపశమనం లభిస్తుంది. దాని ద్వారా అతను తన హృదయ సామ్రాజ్యాన్ని వసింపజేస్తాడు. దాని ద్వారా అతడికొక నూతన తేజస్సు ప్రాప్తిస్తుంది. అది అతడి సమస్త భౌతిక, ఆధ్యాత్మిక అవసరాలను తీరుస్తుంది.

ఖుర్ఆన్‌ను పొందటం అంటే, అది కేవలం ఒక శాస్త్రీయ ఆవిష్కరణకు సంబంధించిన సమాచార సేకరణ లాంటి విషయం కాదు. దాసుడు తన దైవాన్ని పొందటం లాంటిది. అంతేకాదు, ఆయన సన్నిధికి చేరిపోవటంలాంటిది. చరిత్రలో దానికి సంబంధించిన ఉదాహరణలు కలవు. కొంతమందిలో గల విద్యాభిలాష వారిని గ్రంథాల మోహితులుగా మార్చివేసింది. ఒకానొక వేదాంతి, ఒకానొక తత్వవేత్త విరచిత గ్రంథాలు ప్రజలు వాటికి అంకితమయిపోయేటంతటి సమ్మోహితుల్ని చేసివేశాయి. కానీ దేవుని గ్రంథం విషయానికొస్తే అది ఈ రకమైన ఘటనలకు పూర్తిగా భిన్నమైనది. ఇది సర్వ సృష్టికర్త, ప్రభువు అయిన వాని గ్రంథం. మనం ఆయనకు చెందిన అత్యల్ప దాసులం మాత్రమే. దైవమూ మరియు దాసునికి మధ్య ఉండాల్సిన ఈ స్వాభావికానుబంధం కారణంగా ఖుర్ఆన్‌తో మన సంబంధం ఎలాంటిదై ఉండాలంటే కేవలం జ్ఞాన సముపార్జన నిమిత్తమైందిగా ఉండరాదు. మనం ఖుర్ఆన్ చదువుతూ ఉన్నప్పుడు, మనపై సర్వసృష్టికి నాయకుడైన ఆ యజమాని ఆదేశాన్ని విన్నప్పుడు ఆయనకు విధేయులైన బానిసల హృదయాలలో ఎలాంటి ప్రకంపనతో కూడిన దడ బయల్దేరుతుందో అదే విధమైన ప్రకంపనతో దానిని పారాయణం చేస్తూ ఉన్నప్పుడు మన హృదయాలు ద్రవించిపోవాలి. మన స్వరం గద్గద స్వరం అవ్వాలి. మన పూర్తి అస్తిత్వం అత్యంత విధేయతతో, అణకువతో దాని ముందు వంగిపోవాలి. ఉదాహరణకు :

**“అల్లాహ్ ఎంతో శ్రేష్ఠమైన వచనాన్ని అవతరింపజేశాడు. ఇది ఒకే పోలిక కలిగి ఉన్న భాగాలు కల గ్రంథం. ఇందులో విషయాలు మాటి మాటికీ పునరుక్తం చేయబడినాయి. దానిని విన్నప్పుడు, తమ ప్రభువునకు భయపడే వారి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. తరువాత వారి శరీరాలు, వారి హృదయాలూ మెత్తబడి అల్లాహ్ ధ్యానం వైపునకు మొగ్గుతాయి”.**

**– (జుమర్ : 23)**

ఖుర్‌ఆన్ దైవానికి భయపడే వారి హృదయాలలో వణుకు పుట్టించే గ్రంథం అని మనం గ్రహించాం. దాని వాక్యాలు విని, వారి శరీరపు రోమాలు గగుర్పొడుస్తాయి. అది వారిని అల్లాహ్ వైపునకు మంత్రముగ్ధులను చేస్తుంది. అది వారిని అల్లాహ్ నామస్మరణలో లీనం చేస్తుంది. వారు దాని వాక్యాలు విన్నప్పుడు వారి హృదయాలు ద్రవించి నయన మార్గాల ద్వారా అశ్రువుల రూపంలో ప్రవహిస్తాయి. ఖుర్‌ఆన్‌ను విన్నప్పుడుగాని లేక పారాయణం చేస్తూ ఉన్నప్పుడుగాని హృదయాంతరాళాల్లో దైవభీతితో కూడిన ధ్యానం, ఏకాగ్రత అప్రయత్నంగా జనించాలి. అలా జనించకపోతే హృదయాలు కఠినమయ్యే వ్యాధి మనిషికి సోకిందని అనుకోవాలి. (హదీద్–16).

బాగా గుర్తుంచుకోండి – ఎవరికయితే ఈ గ్రంథం ‘విడిచిపెట్టేసిన గ్రంథం’ (కితాబె మహ్‌జూర్)గా మారిపోయిందో, మరెవరయితే ఈ గ్రంథాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారో వాళ్ళు ఎలాగూ ఈ గ్రంథం పట్ల అపరిచితులే. ఎందుకంటే వాళ్ళ జీవితాలతో ఈ గ్రంథ రాజానికి సంబంధం తెగిపోయింది. కాబట్టి ఇలాంటి వాళ్ళంతా ఖుర్‌ఆన్ భాగ్యానికి ఎలాగూ దూరమైపోయారు.

కాని ఎవరయితే ఈ గ్రంథంలోని పదజాలాన్ని తన అవసరాల కోసం సేకరిస్తాడో, మరెవరయితే ఈ గ్రంథాన్ని కేవలం రెఫరెన్స్ బుక్‌గా వాడు కుంటాడో, ఎవరయితే కేవలం ఉపన్యాసాల కోసం, వ్యాసరచనల కోసం ఈ గ్రంథ పుటలను తిరగవేస్తాడో అతను కూడా ఖుర్‌ఆన్ ప్రసాదించే అనుగ్రహ

భాగ్యాలనికి దూరమైపోయినట్లే. ఒక వ్యక్తి ఖుర్ఆన్ మూలంగా సంభాషించి వేలాది మందిచే హర్షధ్వానాలు అందుకోవచ్చు! కాని అదే సమయంలో ఆ వ్యక్తి ఖుర్ఆన్ సౌభాగ్యానికి నోచుకోని దౌర్భాగ్యుడై ఉండవచ్చు! అలాగే ఒక వ్యక్తి తన వాక్చాతుర్యంతో, కలం శక్తితో ఖుర్ఆన్ మహిమలను విడమరిచి చెబుతూ ఉంటాడు. కాని అదే సమయంలో ఆ వ్యక్తి నిజ జీవితంలో ఖుర్ఆన్ శుభాలు మచ్చుకైనా ఉండకపోవచ్చు. ఇది కూడా దైవగ్రంథ భాగ్యాల లేమి గానే పరిగణించబడుతుంది. ఇతరులకు దైవగ్రంథం గురించి ఉపదేశించి, తమ్ము తాము 'మరుపు'కు, అలసత్వానికి లోను చేసుకోవలమంటే ఇదే. ఇది ఖుర్ఆన్‌తో సంబంధం కాదు కదా, ఖుర్ఆన్‌తో తెగతెంపులకు నిదర్శనంగా భావించబడుతుంది (బఖర – 44).

ఒకవేళ ఎవరయినా నిఘంటువు సాయంతో ఖుర్ఆన్ భావార్థాలు తెలుసుకోగలిగినంత మాత్రాన అతను ఆ ఉద్గ్రంథంలోని సారాన్ని తన జీవితానికి అన్వయించుకున్నాడని అర్థం ఎంతమాత్రం కాదు.

నిజానికి ఖుర్ఆన్‌ను ఆకళింపు చేసుకున్న వ్యక్తి తన గుండె చప్పుళ్ళలో దాని పలుకులను వింటాడు. ఖుర్ఆన్ ప్రస్తావించిన యదార్థాలను తన నేత్రంతో చూస్తాడు. అతను తన ఆంతర్యంలో దాగివున్న దివ్యగ్రంథాన్ని చదివినట్లే ఈ గ్రంథాన్నీ చదువుతాడు. ఇందలి పరిభాషను కేవలం 'పాదసూచికల' సాయంతో చదివినవాడు ఖుర్ఆన్‌లోని సత్యాన్ని ఇప్పటికీ పొందలేదనే అనాలి.

**"అసలు ఇవి జ్ఞానం ప్రసాదించబడిన వారి హృదయాలకు స్పష్టమైన సూచనలు". – (అన్ కబూత్ : 49)**

ఖుర్ఆన్‌కు సంబంధించి ఏయే సద్గుణాలయితే మానవుని విషయంలో అభివర్ణింపబడ్డాయో అవన్నీ చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ఈ సద్గుణాలిచ్చే సందేశమేమిటంటే అవన్నీ మన క్రియాత్మక జీవితంలో ఇమిడిఉండాలి. అప్పుడే మనం దేవుని గ్రంథాన్ని పొందిన వారమవుతాము. ఎవని నిర్జీవ

హృదయానికి ఖుర్‌ఆన్ ద్వారా జీవితం లభించిందో; ఎవని హృదయానికి పట్టిన తుప్పు ఖుర్‌ఆన్ ద్వారా తొలగిపోయిందో; ఎవని జీవితానికి అది వెలుగై పోయిందో; దాని వెలుగులో అతడు పయనిస్తున్నాడో అలాంటి వానినే ఖుర్‌ఆన్‌ను పొందినవాడని అంటాం. అలాంటి వారి పరిస్థితి ఆ గ్రంథాన్ని పారాయణం చేస్తూ ఉన్నప్పుడు ఎలా ఉంటుందంటే, వారి హృదయ కుహరాల నుండి ప్రకంపన మొదలవుతుంది. తమ కన్నీటితో వారు దానికి స్వాగతం పలుకుతారు. వారి అస్తిత్వం గ్రంథం పంపినాయన ముందు వాలిపోతుంది. ఈ నిదర్శనాలే మనిషికి పారాయణపు హక్కు లభించిందో? లేదో? తెలుపుతాయి. నిజానికి అతడు దైవగ్రంథాన్ని పొందాడో లేక ఇంకా అతడు ఆ విషయానికి దూరంగా ఉన్నాడో! అనే విషయాన్ని రూఢీ చేస్తాయి.

**"కరుణామయుని వాక్యాలు వారికి వినిపించినపుడు వారు విలపిస్తూ సజ్దాలో పడిపోయేవారు". – (మర్యమ్ : 58)**

ఇక్కడ ఒక విషయాన్ని బాగా అవగాహన చేసుకోవటానికి ప్రయత్నించాలి. ఈ ప్రపంచం ఒక పరీక్షా క్షేత్రం. ఇక్కడ ఒక వస్తువుతో జ్ఞానోదయాన్నీ పొందవచ్చు లేక అదే వస్తువుతో అదే సమయంలో పరీక్షకూ లోనుకావచ్చు. సరిగ్గా ఇదే విధానం దైవగ్రంథపు విషయంలో కూడా వర్తిస్తుంది. ఉదాహరణకు :

**"ఈ విధంగా అల్లాహ్ (ఖుర్‌ఆన్ వాక్యాల ద్వారా) తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు. తాను కోరిన వారికి మార్గం నిర్దేశిస్తాడు".**
**– (ముద్దస్సిర్ : 31)**

నిస్సందేహంగా ఖుర్‌ఆన్ మార్గదర్శక గ్రంథం. కాని మనిషి రూపం ఎంత తేటతెల్లంగా ఉంటుందో అంతే స్పష్టంగా అతడు అద్దంలో తేటతెల్లంగా కనిపిస్తాడు. కనుక ఖుర్‌ఆన్ ద్వారా ఏది పొందాలని అతడు ఆశిస్తాడో అదే అతనికి లభిస్తుంది.

ఖుర్ఆన్ ద్వారా మానవుడు మార్గభ్రష్టుడు అయ్యే ఒక విధానం ఏదంటే అతడు దానిని విశ్వసించకూడదనే సాకుల మార్గాన్ని వెదకటం. కానీ, ఎవరయితే ఖుర్ఆన్‌ను విశ్వసిస్తున్నారో వారు కూడా ఈ ప్రమాదం నుండి సురక్షితంగా లేరు. అలాంటి వాటిలో ఒకటి **ప్రక్షిప్తం.** దైవగ్రంథపు వాక్యాలను గాని లేక వాటి అర్థాన్నిగాని తారుమారు చేయటం అంటే అన్నీ తెలిసీ ఉద్దేశపూర్వకంగా తమ తప్పును సరైనదని రూఢీ చేయటానికి దైవ వచనాల భావాన్ని మార్చటం, కొత్త అర్థాలు తీయటం (బఖర - 75). రెండవది : **'విభజన ధోరణి'** (అల్ హిజ్ర్-90). దీని భావం ఏమిటంటే, దైవ వచనాలను ముక్కచెక్కలుగా చేసి వేయటం. దైవోపదేశాలను సంపూర్ణంగా కాకుండా పాక్షికంగా శిరసావహించటం, తమ మనోవాంఛలకనుగుణంగా కొన్ని భాగాలను స్వీకరించి, మరికొన్నింటిని వదిలిపెట్టడం. మూడవది : **ముజాహాత్** (తౌబా :30). ముజాహాత్‌కు అర్థం అరబీ భాషలో మషాకిలత షైయ్యి బిషయ్యి అని అనబడుతుంది (లిసానుల్ అరబి). అనగా ఏదైనా ఒక విషయానికి మరో విషయంతో పోలికను కల్పించడం. దాని అంతరార్థం ఏమిటంటే అసత్యవాదుల (మిథ్యావాదుల) ఆలోచనలకు ప్రభావితులై లేక ప్రాపంచిక ప్రయోజనాలకు లోబడి వారి మాటలను (అభిప్రాయాలను) అంగీకరించి ఆ విషయాన్ని దైవాదేశానికి సమానమయ్యిందిగా అన్వయించుకోవటం. మొదటిది (ప్రక్షిప్తం) దురుద్దేశంతో కూడుకున్నది. సంపూర్ణంగా దాని మూలం కూడా దురుద్దేశంతో కూడుకున్నదే. దాని చెడు ఎటువంటిదో మనకందరికీ అవగతమే. కానీ రెండు లేక మూడవ వాటి విషయానికొస్తే మొదటి దానికి భిన్నమైనవి. ఈ ఉపద్రవం అప్పుడప్పుడు బాగా సదుద్దేశం కలవారిలో కూడా వారికి తెలియకుండానే ప్రవేశించి, గుట్టుచప్పుడు కాకుండా తన పని తాను చేసుకుపోతుంది. వారిని ఎక్కడెక్కడికో తీసుకుపోతుంది.

ఇలా ఎందుకు సంభవిస్తుందంటే, చాలా సందర్భాలలో మానవుడు

పరిస్థితుల ప్రభావానికి లోనై అధ్యయనం చేస్తాడు. ప్రస్తుత సమాజంలో ఏ విషయాలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందో స్వాభావికంగా అతడు కూడా వాటి ప్రభావానికే లోనవుతాడు. అదేవిధంగా ప్రస్తుత ప్రపంచపు అనేక సమస్యలు అమాయక రూపంలో ప్రవేశించి అతడి మస్తిష్కాన్ని మాటిమాటికీ తొలిచివేస్తూ ఉంటాయి. ఈ విషయాలన్నీ కలగలిసి ఒక్కోసారి అతనికి తెలిసో, తెలియకుండానో అతనిలో ఒక సరికొత్త ఆలోచనకు అంకురార్పణ చేస్తాయి. అసలు విషయం ఏమిటంటే, మానవుడు తరచుగా విషయం ఎలా ఉందో అలానే దానిని గ్రహించడు. అత్యధిక సందర్భాలలో మనిషి విషయాన్ని తన మనస్సు చెప్పినట్టుగా గ్రహించాలని వాంఛిస్తాడు. ఇలా ఎప్పుడైతే ఒకడు ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ఖుర్ఆన్ అధ్యయనాన్ని ప్రారంభిస్తాడో అప్పుడతడు అనాలోచితంగానే 'విభజన'కు సంబంధించిన ఒక సంకట విధానానికి గురి అయిపోతాడు. ఖుర్ఆన్‌కు సంబంధించి కొన్ని విషయాలు ముందే అతడి మెదడులో తిష్ఠ వేసుకుని ఉంటాయి. అతను వాటిని మాత్రమే స్వీకరిస్తూ మిగిలిన పదాలను వదిలేస్తూ పోతాడు. ఈ విధంగా అతడు పూర్తి ఖుర్ఆన్‌ను అధ్యయనం చేసి దానిని పూర్తిగా గ్రహించానని అనుకుంటాడు. నిజానికి అతడు ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోనేలేదు. అలాంటి వాడు దైవగ్రంథపు ఒక పెద్ద భాగాన్ని వదిలి, దాని కొన్ని భాగాలను మాత్రం తన మనస్సుకు నచ్చిన విధంగా స్వీకరిస్తాడు. అతడి మనస్సులో ముందే తిష్ఠవేసుకొని ఉన్న విషయాలనే అతడు పొందుతాడు. ఈ విషయానికి అనుగుణంగా ఖుర్ఆన్‌లో మరికొన్ని వాక్యాలు కూడా అనుకోని విధంగా జత కలుస్తాయి. ఇలాంటి మనిషి ఉదాహరణ సరిగ్గా విద్యావంతుడై ఖాళీగా ఉన్న ఒక యువకుని పోలి ఉంది. నిరుద్యోగం కారణంగా వ్యాకులతకు గురై వార్తా పత్రికలలో కేవలం ఉద్యోగ ప్రకటనల కాలమ్‌ను మాత్రమే చదువుతాడు. ఈ యువకునికి తన అధ్యయనం ద్వారా ఉద్యోగ ధరఖాస్తుకు సంబంధించిన కొన్ని చిరునామాలయితే దొరకవచ్చు. కాని అతనికి లోకం

పోకడ గురించి బొత్తిగా తెలీదు. వార్తాపత్రికల్ని చదవటం వల్ల కలిగే మేలు అతనికేమీ ప్రాప్తించదు.

ఇదే విధంగా ముజాహాత్ (అనుకరణ)కు సంబంధించిన చెడుగు కూడా మనిషిలోనికి చడీచప్పుడు చేయకుండా ప్రవేశిస్తుంది. అందులో పరిసరాలకు సంబంధించిన స్వయం ప్రభావానికి తోడుగా ప్రత్యేకంగా ప్రచారావసరాల ప్రమేయం కూడా ఉంటుంది. ఏ విషయం ప్రజల వరకూ చేరవేయాలో అది ప్రజల అభిమతానికి అతి చేరువలో ఉంటే వారు దానిని అవలీలగా స్వీకరిస్తారనే ఆలోచన. ఇంకా మరో విషయం ఏమిటంటే, విషయాన్ని ఎలాంటి పదాల పారిభాషికాలతో ప్రదర్శిస్తే, దీనిని సమకాలీన మేధావి వర్గం, దాని ప్రత్యేకతలను గుర్తించి తప్పనిసరిగా స్వీకరిస్తే వారితో దీటైన స్థానాన్ని ఆక్రమించగలమనే ఆలోచన. ఈ ఆలోచన స్వయంగా పొరపాటు కాకపోయి నప్పటికీ, కొన్ని సందర్భాలలో అది మానవ మస్తిష్కంలో దైవోపదేశాల కంటే ఎక్కువగా సమకాలీన సిద్ధాంతాలతో సమన్వయం చెందేదై ఉండవచ్చు. దైవోపదేశాలతో కొద్దిపాటి పోలిక ఉన్నప్పటికీ వాస్తవానికి అది ఇస్లామీయ పారిభాషికాలలో ఇస్లామేతర ఆలోచనలకు ప్రాతినిధ్యం వహించేదై ఉండవచ్చు.

ఒకవేళ అనుచితమని మీరనుకోకపోతే నేనొక విషయాన్ని మీకు వివరించదలిచాను. తసవ్వుఫ్ (దైవజ్ఞానం) కొంతమంది పరిశోధకుల కథనం ప్రకారం, ఇది గ్రీకు భాష, థియొసోఫియ (Thesofia)[1] నుండి అరబీ భాషలో తసవ్వుఫ్‌గా రూపాంతరం చెందింది. ఇది కూడా ఇలాంటి సందర్భానికి

1) Thesofia ఇది గ్రీకు భాషకు చెందిన రెండు పదాల కలయిక.
Theos అనగా దైవం. Sofia అనగా వివేకం, తత్వజ్ఞానం. ఆంగ్లంలో స్వల్ప మార్పిడి తరువాత ఇది Theosophy గా రూపాంతరం చెంది వాడుకలోనికి వచ్చింది.
Theosophy అనే పదం ఇప్పుడు ప్రతి వ్యక్తీ మధ్యవర్తిత్వం (దైవదౌత్యం) లేకుండా అంత: కరణాశక్తితో దైవజ్ఞానాన్ని పొందగలడనే విశ్వాసం లేక విధానం కొరకై పారిభాషిక పదరూపంలో వాడుకలోకి వచ్చింది.

సంబంధించిన ఒక సంఘటనే. ఇది హి(జ్రీ రెండవ శకం ద్వితీయార్ధంలో సంభవించిందే. కేవలం బయటి సామాజిక వాతావరణ ప్రభావాల కారణాన ఇది ఇస్లామ్‌లోనికి జొరబడింది. మన పూర్వీకులు అరేబియా నుండి ఇస్లామ్ సందేశాన్ని తీసుకుని బాహ్య ప్రపంచంలోనికి అడుగిడినప్పుడు ఓ చిత్ర విచిత్రమయిన ప్రపంచాన్ని చూశారు. అక్కడి ప్రజల మనోమస్తిష్కాలను కొన్ని ప్రత్యేకమయిన నమ్మకాలు అల్లుకుని ఉన్నాయి. కొంగ్రొత్త ఆచారాలను వారు అవలంబిస్తూ కనిపించారు. ఆ జనులు వాటిని విడనాడి మత ధర్మాన్ని అవ లంబించడం దుర్లభం అనిపించింది. అంతేకాదు, ఈ ఆచార సంప్రదాయాల ప్రాతిపాదికపై దృఢమైన ఓ ఫిలాసఫీ కూడా అక్కడ రూపొంది వున్నది. దాని ప్రభావం నుంచి ఆయా ప్రజలు బయటపడటం దుర్లభమనిపించింది. అందుకే ఆనాటి పుణ్యపురుషులు, సందేశ ప్రదాతలు పారదర్శకంగా వ్యవహరించారు. కాస్త ఉదారంగానే ప్రవర్తించారు. ఆనాడు ప్రజలు ఏ రంగులో రంగరించబడి ఉన్నారో అదే రంగులో దైవధర్మాన్ని పరిచయం చేశారు. దరిమిలా–దైవదౌత్యం అందిన వంద సంవత్సరాల తర్వాత తసవ్వుఫ్ (సూఫీ) పోకడ మన చరిత్రలో చాపక్రింద నీరులా ప్రవేశించింది.

ఇప్పుడు ప్రాచీన ఆధ్యాత్మిక తరహాలో ఆలోచించే కాలానికి కాలం చెల్లిపోయింది. ప్రస్తుతం మానవుడు ఎలాంటి ప్రపంచంలో ఊపిరి పీల్చుకుం టున్నాడంటే, దానికి నలువైపులా ఆర్థిక, రాజకీయ ఉద్యమాలు ఊపందుకొని ఉన్నాయి. నేటి సామాన్య మానవుడు ప్రస్తుత సామాజిక వ్యవస్థ స్వరూపాన్ని మార్చి, ఏదైనా సరికొత్త పునాదిపై ప్రపంచ వ్యవస్థను నడపాలని ఆలోచిస్తు న్నాడు. ఒకప్పుడు మన పూర్వీకులకు ఎదురైనట్లుగానే ఇది కూడా అదే రకమైన మరో కొత్త ఉపద్రవం. అది ఆధ్యాత్మిక నిర్మాణానికి సంబంధించిన ఉపద్రవం అయితే, ఇది భౌతిక నిర్మాణానికి సంబంధించిన ఉపద్రవం. ఒకవేళ మనం ఈ ఉపద్రవాన్ని పసిగట్టలేకపోతే, మన మనోమస్తిష్కాలను దానినుండి

రక్షించుకోలేకపోతే మనం కూడా ఆ సూఫీ మహనీయులు చేసిన తప్పునే తిరిగి చేసినవారమవుతాం. తిరిగి మనం ఖుర్ఆన్‌కు సరికొత్తగా భాష్యం చెప్పి, ప్రాచీన ఆధ్యాత్మిక వేదాంతం (తసవ్వుఫ్) మాదిరిగా ఇస్లాంను ఆధునిక రాజకీయ ఆత్మజ్ఞానంగా తయారు చేసేస్తాం. ఆ తరువాత రాజకీయ ఉద్యమాల విధి వ్రాతలో ఉన్న సమస్త పరిణామాలను చవిచూడవలసి వస్తుంది.

## నమాజ్

ఇక నమాజ్ విషయానికొద్దాం. ధర్మానికి మూల స్తంభం నమాజ్, నమాజ్ లేకుండా ఎవరి విశ్వాసమైనా నమ్మదగింది కాదు. నమాజ్ మానవుని మోక్ష సాధనం (హదీసు). కాని ఈ ప్రయోజనం కేవలం ఏకాగ్రదీక్షతో చేయు నమాజ్ వల్లనే కలుగుతుంది.

**"నిశ్చయంగా సాఫల్యం పొందే విశ్వాసులు తమ నమాజులలో వినమ్రత పాటిస్తారు". - (మోమినూన్ : 1,2)**

ఇక్కడ నేను కొన్ని విషయాల ప్రస్తావన తెస్తాను. దాని ద్వారా నమాజ్‌లో వినమ్రత అంటే ఏమిటో, దాని నిదర్శనాలేమిటో మీరు గ్రహించగలరు.

మొదటి మాటకు అర్థం ఏమిటంటే, మనిషి నమాజ్‌ను కాపాడి దానిని సంరక్షించే స్థాయికి ఎదిగిపోవాలి. ఉదాహరణకు

**'మీరు మీ నమాజులను సంరక్షించుకోండి". - (బఖర : 238)**

ఇక్కడ సంరక్షించుకోవడమంటే అర్థం, మనిషి తన నిత్యజీవితాన్ని నమాజుకు అంతరాయం కలిగించే ప్రతి విషయం నుండి కాపాడుకోవాలి. దానివల్ల అతడు తన నమాజును సవ్యంగా సలుపలేడు. అందులో సమయపాలన ముఖ్యంగా తన దృష్టిలో ఉంచుకోవాలి (ముహాఫిజతె సలాత్). నమాజు సంరక్షణలో ఎంతో కీలకమైనది వేళకు నమాజ్ చేయటం. నమాజ్

విశ్వాసుల కొరకు **'కితాబె మౌఖూత్'**గా అని అభివర్ణించబడింది. నమాజ్ వాస్తవానికి – నిర్ణీత సమయాలలో రుకూ చేయు వారితో జమాఅత్‌తో (సామూహికంగా) సలపాలి. కనుక మనిషి నమాజ్‌కు అంతరాయం కలిగించే ప్రతి అలవాటును మానుకోవాలి. ప్రతి కార్యనిమగ్నతకు తన జీవితాన్ని దూరంగా ఉంచుకోవాలి. అంటే అతడు సమయానికి జమాఅత్‌ను లేక తక్బీర్ తహరీమాను అందుకోలేని ప్రతి పనికి దూరంగా ఉండటానికి కృషి చేయాలి.

సరైన సమయానికి నమాజుకు హాజరు కావటం కేవలం మిలటరీ శిక్షణలాంటి క్రమశిక్షణ కాదు. ఇది నిజానికి దాసుని తరఫు నుండి యజమాని పిలుపునకు వెంటనే స్పందించి పరుగిడే పవిత్ర కార్యానికి ఒక బహిరంగా సాక్ష్యం. దీని అంతరార్థం ఏమిటంటే, దేవుని గృహం నుండి 'రండి నమాజ్ వైపునకు' అనే పిలుపు వైపునకు దాసుడు పరుగులిడతాడు. ఇది అత్యంత తపనతో కూడిన సంసిద్ధత, అత్యంత అంకితభావంతో కూడిన సన్నిహిత సంబంధపు సాక్ష్యం. సమయం సమీపించగానే నమాజ్ కొరకు పరుగులిడ డమనే చర్య మనిషి తన జీవిత చర్యలన్నిటికంటే నమాజుకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాడనే బహిరంగ ప్రకటనలాంటిది. కాని ఎవరైతే అలా చేయరో, అలాంటి వారు అల్లాహ్ మాత్రమే కాక ఇతర విషయాలు కూడా తమ ఆరాధనలో చేరి ఉన్నాయని తమ చర్య ద్వారా ప్రకటిస్తున్నారని అర్థం. వారు ఇలా ప్రవర్తిస్తున్నారంటే దాని అర్థం వారికి దీనికి సంబంధించిన జ్ఞానమయినా లేకపోయి ఉండాలి. లేదా వారు ఇతర ప్రాపంచిక వ్యవహారాలకు తమ జీవితంలో దైవానికి ఇవ్వవలసిన స్థానాన్ని కల్పించి అయినా వుండాలి.

మస్జిద్‌లో వరుస తీరి నిలబడటం అంటే నిజానికి దేవుని దర్బారులో నిలబడే సమయం, ఇటువంటి ముఖ్యమైన సమయంలో అల్లాహ్ గృహంలో కనిపించకపోవడంగాని లేక ఆలస్యంగా హాజరు కావలం గానీ చేస్తే అతడు అల్లాహ్ పిలుపుకు బదులు తమ మనోవాంఛల పిలుపునకు ప్రాధాన్యమిస్తు

న్నాడన్నమాట. ఎప్పుడైతే దైవదాసులు దేవుని ముందు నిలబడి ఉంటారో సరిగ్గా అదే సమయంలో ఎవరైనా ఒకడు తనను తాను ఇతర ప్రాపంచిక కార్యక్రమాలలో నిమగ్నం చేసుకుంటే అతడు దైవనామ స్మరణ విషయంలో ఏమరుపాటులో పడిపోయాడన్నమాట. ఒక మస్జిద్ ఇమామ్‌గారి హృదయ వేదన వినండి. ఆయన గారు ఉన్న మస్జిద్‌కు నమాజీలు ఎప్పుడూ సాధారణంగా ఆలస్యంగా వస్తూ వుండేవారు. ఒకరోజు నమాజ్ ప్రారంభంలో యధాప్రకారంగా వెనుక కొద్దిమంది మాత్రమే నమాజీలు నమాజుకు నిలబడ్డారు. ఎప్పుడైతే ఈ దృశ్యం ఇమామ్‌గారి కంటబడిందో వారి నోటి నుండి అప్రయత్నంగా నన్ను అల్లాహ్‌తఆలా దైవభీతిపరులకు ఇమాంగా (నాయకునిగా) చేస్తే ఎంత బాగుండును. ఇలాంటి వారికి ఇమామత్ చేయడం వల్ల నేను వ్యాధిగ్రస్తుడనైపోయాను. వీరి పరిస్థితి ఎలావుందంటే నమాజ్ ప్రారంభం అయిపోయినప్పుడో, లేక దాని ఒక భాగం అయిపోయినప్పుడో ఆదరాబాదరాగా వచ్చి కుడి ఎడమల వైపు నిలబడిపోతారు, దైవానికీ, ఆయన ప్రవక్తకూ కావలసిన ఆరాధనేనా ఇది? బద్ధకంగా దేవుని దాస్యం కొరకు లేవటం జికిరె ఖలీల్ అనబడుతుంది. అలసత్వానికి గురైన నమాజ్ అనబడు తుంది. దీని గురించి ఖుర్ఆన్‌లో చాలా కఠినంగా హెచ్చరించబడింది.

ముఖ్యంగా ఉదయపు నమాజ్ 'సలాతె మష్హూద్' అనబడుతుంది (బనీ ఇస్రాయీల్ : 78) (సలాతె మష్హూద్ అంటే సాక్ష్యంగా ఉంచే నమాజ్. హాజరు తీసుకోబడిన నమాజ్, మరి దాసుడు సమయానికి హాజరు కాకపోతే లేదా గైర్హాజరు అయినట్లయితే అతను దైవ రక్షణ ఉడుపులు తన దేహం నుండి తొలగించుకొని తనను తాను ప్రమాదంలో పడేసుకున్నట్లే. ఇక షైతాన్‌కు ప్రతికూలంగా అతడి వద్ద ఏ రకమైన రక్షణ కవచమూ లేనట్లే. హదీసులో ఇలా వుంది. –

"ఎవడయితే ఉదయపు నమాజ్ ఆచరిస్తాడో అతడు అల్లాహ్ స్వాధీనం

లోనికి వచ్చినట్లే. కనక అల్లాహ్ మీతో తన స్వాధీనపు విషయంలో ఏ వస్తువును గూర్చి కూడా ప్రశ్నించే పరిస్థితి రాకూడదు. ఎందుకంటే అల్లాహ్ ఎవరినైనా తన స్వాధీనపు విషయమై అడగటం సంభవిస్తే ఆయన పట్టుకుంటాడు. ఇంకా అతడిని ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేస్తాడు." (ముస్లిమ్)

హదీసు పరిభాషలో ఫజర్ నమాజ్ దిన ప్రారంభ నమాజ్, అది మిగిలిన నమాజుల ఉపక్రమణి. ప్రతిరోజూ ఎప్పుడైతే ఉషోదయపు ధవళ కాంతి సూర్యుని రాకను తెలుపుతుందో, అప్పుడు రెండు రకాల వ్యాపకాలు మానవుని కొరకు తెరిచి ఉంచబడతాయి. ఒకటి; ప్రాపంచిక వ్యవహారాల వ్యాపకం. రెండు; పారలౌకిక వ్యవహారాల నిమిత్తమైన సమయం. సరిగ్గా అదే సమయంలో ముఅజ్జిన్ ఒక ఎత్తయిన స్థలంలో నిలబడి ఇలా పిలుస్తాడు; **"రండి నమాజ్ వైపునకు, రండి సాఫల్యం వైపునకు."**

ఈ పిలుపు మానవునికి అతడు తన దినచర్యలు ప్రారంభించేముందు దేవుని గృహంలోనికి రమ్మని సందేశం ఇస్తుంది. అతడు ఫజర్ నమాజ్ ఆచరించి తన నిర్ణయాన్ని ఇలా తెలుపుతాడు – "రాబోయే క్షణాలను నేను పరలోక సాఫల్యం కొరకు వినియోగిస్తాను. రాబోయే దినాన్ని అల్లాహ్ దాస్యంలో వెచ్చిస్తాను." సరిగ్గా అదే సమయంలో పిలిచేవాడు మరొకడు పిలుస్తాడు. వాడు మానవుని బద్ధశత్రువు – షైతాన. వాడు ఒక్కొక్క మానవుని ఆంతర్యంలో, "నువ్వు నీ సమయాన్ని ప్రపంచం కొరకు వెచ్చించు" అనే మాటను నూరిపోస్తాడు. (అబూదావూద్)

మొదటి పిలుపు గోడలను తాకి వెనుదిరిగిపోతుంది. వేలాదిగా గల జనాభాలో కేవలం కొంతమంది మాత్రమే నమాజ్ కొరకు మస్జిద్‌కు బయల్దే రతారు. వారు కూడా ఎవరయ్యా అంటే వయస్సు మళ్ళిన ముసలాళ్ళు, లేక మరో పనికి దేనికీ పనికిరాని వారు. కానీ రెండవ పిలుపు విని ప్రతి ఒక్కరూ దానివైపు ఏకాగ్రచిత్తులై పోతారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల వైపు,

వ్యాపారస్తులు తమ పెద్ద పెద్ద తాళపు గుత్తులు పట్టుకొని తమ తమ వ్యాపారపు అంగళ్ళ వైపునకు, ఉద్యోగాలు చేసేవారు తమ తమ కార్యాలయాల వైపుకు వెళ్ళటానికి సన్నాహాలు చేసుకుంటూ ఉంటారు. సమాజంలో ఇంకా చాలా మంది ఉన్నారు. ఆ మహానుభావులకు కేవలం విరామమే మనోహరం కనుక తమ విలువైన సమయాన్ని మృదుమధురమైన స్వప్నజగత్తులో విహరించటానికి వెచ్చిస్తారు. ఇంకా కొందరు పక్కలపై పడుకోవటమే శ్రేష్ఠమైన విషయంగా భావిస్తారు.

ఎంతటి పరధ్యానానికి లోనై ఉన్నాడు మానవుడు! అనుగ్రహ భాగ్యానికి నోచుకోవలసిన మధుర క్షణాల్లో కూడా అభాగ్యానికి లోనవుతున్నాడు+ ఒక ద్వారం ప్రతి మానవుని కొరకూ తెరవబడ్తుంది. కానీ దౌర్భాగ్యుడు ప్రతి రోజూ దానిని తన కొరకై మూసేస్తున్నాడు.

వినమ్రత గల నమాజ్ (సలాతె ఖుషూ)కు రెండవ చిహ్నం ఏమిటంటే నమాజ్‌లో మనిషి అణకువని, ఆశక్తతని కలిగివుండటం. అది అతడి పూర్తి జీవితంలో కూడా అదే విధమైన అణకువకు కారణభూతమవుతుంది. అతడి రుకూ, సజ్దాలు వాస్తవానికి అతడి పూర్తి జీవితాన్ని అల్లాహ్ ముందు అర్పణం చేసినట్లు, అతడు సంపూర్ణంగా దైవాశాలకు బద్ధుడైనట్లు క్రియాత్మక నిరూపణ. దానికి నిదర్శనగా ఖుర్ఆన్‌లో ఇలా తెలుపబడింది:

**"నిశ్చయంగా నమాజ్ అశ్లీల కార్యాల నుండి, చెడుల నుండి ఆపుతుంది."**
**- (అన్‌కబూత్-45)**

ఒక ప్రవక్త ప్రజలను దైవారాధనా దాసులుగా తీర్చిదిద్దటానికి సందేశ మిచ్చినపుడు ఆయన జాతి ప్రజలు ఎవరైతే తమ జీవితపు కళ్ళేన్ని తమ మనస్సుకు స్వాధీనం చేసి ఉంచారో, ఇంకా మరో ఏ జీవిత విధానాన్నీ స్వీకచించటానికి సిద్ధంగా లేరో వారీ విధంగా అన్నారు:

**"ఓ షుఐబ్! మా తాతముత్తాతలు పూజించిన దేవుళ్ళందరినీ మేము వదలిపెట్టాలనీ, లేదా మా ధనాన్ని మా ఇష్టానుసారంగా ఖర్చు చేసుకొనే అధికారం మాకు ఉండకూడదనీ నీకు నీ నమాజ్ నేర్పుతుందా?"**

**(హూద్ : 87)**

దీని ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే, నమాజ్ కేవలం లాంఛన ప్రాయంగా చేసే పూజలాంటిది కాదు. అందుకు భిన్నంగా మానవుని అస్తిత్వం అతని పూర్తి సంపదా, సరంజామా దేవుని ముందు సమర్పించుకునే సత్క్రియకు ప్రతిరూపమే నమాజ్. దీని అంతరార్థం ఏమిటంటే, దాసుడు దైవసమక్షంలో వంగి మనఃపూర్వకంగా ఇలా అంటున్నాడు, "ఓ నా ప్రభువా! నువ్వు నన్ను ఆదేశించు, నేను నీ ఆదేశాన్ని శిరసావహిస్తాను." దేవునితో ఈ ఒప్పందం చేసుకున్న మీదట కూడా ఒక వ్యక్తి మస్జిద్‌లో చేసే నమాజు ప్రభావం అతని క్రియాత్మక జీవితంపై పడలేదంటే అతడింకా "సలాతె ఖుషూ" (వినమ్రత గల నమాజ్)కు దూరంగా ఉన్నాడనే అర్థం. ఖుర్‌ఆన్ వివరణ ప్రకారం ఏ నమాజ్ లోనైతే "మనోవాంఛల అనుసరణ" పొడసూపుతుందో అది నిర్జీవమైన నమాజ్ అవుతుంది. (మర్యమ్ : 59)

కొంతమంది తాము చేసే నమాజ్‌లు చాలా బాగా లేకపోయినప్పటికీ ఏదో ఒక విధంగా నమాజ్ ఆచరిస్తున్నాం కదా; ఏమైనప్పటికీ ఫర్జ్ (విధి)ని ఆచరించటానికి ఇది సరిపోతుంది కదా అనే భ్రమతో కాలక్షేపం చేసేవారు కొందరున్నారు. నిజానికి ఇది షైతాన్ పన్నిన కుట్ర. గుర్తుంచుకోండి. అల్లాహు తఆలాకు కావలసింది స్వల్పనామస్మరణ (జిక్రె ఖలీల్) కాదు, అధిక నామ స్మరణ (జిక్రె కసీర్). జిక్రె ఖలీల్ కాపట్యానికి ఆనవాలుగా తెలుపబడింది. (అన్‌నిసా : 142)

అణకువ గల నమాజ్‌కు మూడవ మరియు చివరి నిదర్శనం ఏమిటంటే దాసుడు ఎప్పుడయితే నమాజ్‌లో నిమగ్నుడవుతాడో అప్పుడతడు సంపూర్ణంగా

దైవానికి సమీపంలో ఉన్నట్లుగా అనుభూతి చెందుతాడు. ఉదాహరణకు :

**"సజ్దా చెయ్యి, (నీ ప్రభువు) సాన్నిధ్యాన్ని పొందు." – (అల్ అలఖ్ : 19)**

ఇంతకీ సాన్నిధ్య సజ్దా అంటే ఏమిటీ? బహుశా దానిని మాటలతో చెప్పటం కష్టం. మనిషి భౌతిక నేత్రాలతో దర్శించలేని సత్యాన్ని మనో నేత్రంతో సంపూర్ణ నమ్మకంతో దర్శిస్తున్న అనుభూతి పొందుతూ ఉన్నట్లు గ్రహిస్తాడు. సుదూరంలో ఉన్న వస్తువు సైతం అతనికి అత్యంత సమీపంలో కనిపిస్తుంది. తన ఎదుట ఎవరూ లేకపోయినప్పటికీ ఫలవంతమైన చర్చలో లీనమైపోతాడు. భీతిగొలిపే ఒకానొక వస్తువు పట్ల కూడా తన ఆంతర్యంలో ప్రేమానురాగాల అనుభూతికి లోనవుతాడు. ఒకరి మధ్యవర్తిత్వం ద్వారా కూడా ఊహించ లేకపోయే వస్తువు వద్దకు ఎవరి ప్రమేయం కూడా లేకుండానే నేరుగా చేరుకున్నాడు. అతీ దైవసామీప్యం అంటే!

సజ్దా (సాష్టాంగా ప్రణామం) ఏవిధంగానయితే నమాజ్‌లో అణకువకు పరాకాష్ఠగా ఉందో, అదేవిధంగా అది దైవసామీప్యానికి కూడా పరాకాష్ఠ స్థితిగా ఉంది. మనం ప్రపంచంలో ఉంటూ ఆయన దర్శన సాన్నిహిత్యాల భాగ్యం కొరకు నమాజ్ రూపంలో దైవం మన కొరకు తెరచి ఉంచిన ఏకైక మార్గం ఇది. నమాజ్ ద్వారా ఎప్పుడయితే దాసుడు తనంతటాను ఏకాగ్రచిత్తుడై పోతాడొ అప్పుడు మానసికంగా దేవునితో సంబంధం ఏర్పడుతుంది. ఎప్పుడైతే అతడు దైవనామస్మరణకు చెందిన స్థితిని తనపై ఆవహింపజేసుకుంటాడో అప్పుడతడు సంపూర్ణ ఆత్మ నివేదితుడైపోతాడు. కాసేపటి కొరకు అతడు తనకు తాను దైవంలో లీనమైపోతాడు.

## ముగింపు

ఇదీ ఖుర్ఆన్‌ని పారాయణం చేయాల్సిన తీరు! ఇదీ ఆరాధనలో

అణకువ అంటే!! దీని గురించే నేను మీకు క్లుప్తంగా వివరించటానికి ప్రయత్నించాను. ఇది ఏమంత కొత్త విషయం కాదు. ఖుర్ఆన్ పారాయణం చేసే ప్రతి వ్యక్తికి ఈ విషయాలు బాగా తెలుసు. అయినప్పటికీ ఈ రోజు మీ ముందుకు ఈ విషయాల ప్రస్తావన తేవటానికి కారణమేమిటంటే, వాటిని మళ్ళీ మీకు గుర్తు చేసి, మీరు మీ జీవితాల్లో మమేకం చేసుకుంటారనే వాగ్దానాన్ని మీ నుండి తీసుకుందామని. మీలో ప్రతి ఒక్కరూ మరొకరెవరితోనో కాక మీకు మీరే స్వయంగా, స్వచ్ఛందంగా తెలుసుకున్న దానిని జ్ఞాన పరిధిలోనుంచుకుంటానని వాగ్దానం చేయాలి. వాస్తవంగా మీరిలా వాగ్దానం చేసుకునేటట్లయితే, ఈ యావత్ సృష్టి మిమ్మల్ని సలాములతో స్వాగత వచనాలు తెలిపే శబ్దాలతో మారుమ్రోగిపోతుంది. ఇంకా మీ చెవులు కూడా వాటి శబ్దాన్ని వింటాయి. మీ కొరకు స్వర్గ ద్వారాలు తెరవబడి వాటి సుగంధ పరిమళ ప్రభావాన్ని కూడా మీ హృదయాలు ఆస్వాదిస్తాయి. ఒకవేళ మీరీ వాగ్దానానికి సిద్ధంగా లేకపోతే ఈ వెలుగులోనున్నవన్నీ, ఈ చీకట్లలో దాగి ఉన్నవన్నీ మీకు వ్యతిరేకంగా దైవం వద్ద సాక్షులుగా నిలబడతాయి. ఈ విషయాలు ముందు నుంచీ మీకు తెలుసని మీరు మీపై వాదనను స్వయంగా పూర్తి చేసుకున్నారు. అయినప్పటికీ మిమ్మల్ని మీరు మార్చుకోకపోతే మీ వద్ద ఏ ఆశ్రయముందో, దేన్ని చూసుకుని మీరు సర్వ సృష్టికర్త సమక్షంలో ఇంతటి దుస్సాహసానికి పాల్పడుతున్నారో, అది నాకు మాత్రం తెలియదు.

# అతడే విశ్వాసి

(జమాఅతె ఇస్లామీ అఖిల భారత సదస్సు సందర్భంగా
12-11-1960లో ఢిల్లీలో చేయబడిన ఒక ప్రసంగం)

ఈ రోజున మనమందరం సమావేశం అయిన ఈ ఇజ్తిమా - ఇదొక యుగానికి వీడ్కోలు, మరొక యుగానికి నాంది లాంటిది. జమాఅతె ఇస్లామీ పిలుపుపై దేశం నలుమూలల నుండి వచ్చి మీరు ఇక్కడ సమావేశం అయి ఉన్నారు. గడచిన 15 సంవత్సరాల నుండి మనం ఈ దేశంలో ఏ కార్యక్రమూలు నిర్వహించగలిగామో సమీక్షించుకుని ఇక్కడ ఏ కార్యక్రమాలైతే తుది రూపం రూపుదిద్దుకుంటాయో అవి మన తరఫున చేయగలిగే భావి ప్రణాళికల ప్రకటనలవుతాయి. ఇది భూత భవిష్యకాలాల మధ్య ఒక విరామం లాంటిది. ఇప్పుడు మనం మన దేశ రాజధాని నగరంలో గడుపుతున్నాం. ప్రస్తుతం నేను ఏ విషయాలైతే మీ ముందు ఉంచదలిచానో అది మన చారిత్రాత్మక దినపు రెండవ భాగానికి సంబంధించిన ఒక అంశం. దైవం నాకూ, మీకూ సహాయపడుగాక. హజ్రత్ మఅజ్ (రజిఅన్) తాను దైవ సందేశహరుల (సఅసం)తో జరిపిన సంభాషణా వివరాలను ఇలా తెలుపుతున్నారు :

కారుణ్యమూర్తి (సఅసం) వారు నాతో ఇలా అన్నారు : “ధర్మానికి మొదలు ఏదో, దాని మ్రాను ఏదో, దాని అన్నిటికంటే ఉన్నత శిఖరం ఏదో నేను నీకు తెలపనా?” దానికి సమాధానంగా నేను, ‘తప్పక తెలుపండి ఓ దైవవక్తా!’ అన్నాను.

అప్పుడు ఆ మహానాయకులు (సఅసం) "ధర్మపు మొదలు ఇస్లాం, దాని మ్రాను నమాజ్, దాని ఉన్నత శిఖరం జిహాద్" అని తెలియజేశారు. (అహ్మద్, తిర్మిజీ, ఇబ్నెమాజా)

ఈ హదీసు ప్రకారం ధర్మానికి మూడు అంతస్తులున్నాయి. ఇస్లాం – నమాజ్ – జిహాద్. ఈ మూడు పదాలు నిజానికి మూడు విభిన్న ఆచరణల శీర్షికలు. విశ్వసించిన తరువాత అవి మనిషి నిజ జీవితంలో ప్రస్ఫుటమవ్వాలి. ఇస్లాం దాని మొదటి ఆచరణ, ఇంకా దాని మూలం అయి ఉంటుంది. నమాజ్ ఎలాంటి ఆచరణ అంటే అది ఆ భవనాన్ని పైకి లేవనెత్తుతుంది. దాని ఆఖరి అంతస్తు జీహాద్ (ధర్మపోరాటం).

అన్నిటికంటే ముందు ఇస్లాంను తీసుకోండి. ఇస్లాం అంటే అర్థం సమర్పించుకోవటం, లొంగిపోవటం. దాసుడు ఎప్పుడైతే తన దైవాన్ని పొందుతాడో, ఇంకా ఎప్పుడైతే తనకు తాను పూర్తిగా ఆయనకు స్వాధీనం అయిపోతాడో ఆ చర్యనే ఇస్లాం అని అంటారు. ఇస్లాం, దాని వాస్తవికతల రూపేణా ఒక రకమైన "ఫనాఫిల్లాహ్" అంటే అల్లాహ్ కొరకు పూర్తిగా అర్పించు కోవటం, అందులో దాసుడు తనను తాను మైమరచి శారీరకంగా తన ప్రత్యేకమైన ఉనికిని నిలుపుకుంటూ మానసికంగా, దేవుని అస్తిత్వంలో లీనమై పోతాడు. ఈ చర్య మానవుని పూర్తి ఉనికిని దైవ ధ్యానంలో లీనం చేసుకోవటం.

ఈ యావత్ సృష్టినీ సృష్టించి నడుపుతూ ఉన్నవాడు ఒకడున్నాడని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆ విషయంపై సంపూర్ణ సంతృప్తి కలిగి ఉండటమే ఇస్లామ్. నరనరాల్లో ఆయన స్పర్శతో శరీరం పులకించిపోయేలా మన భావాలు భావనల్లో ఆయన లీనం అయిపోవాలి. మనకు మనం ఈ విధంగా ఆయనకు అంకితం అయినప్పుడు, ఏ విషయంలో కూడా ఆయనకు వ్యతిరేకంగా ప్రవర్తించటానికి కనీసం ఆలోచన కూడా రానప్పుడు మన మనస్సు, ఆయన్నే

ధ్యానించేదవుతుంది. ఇంకా మన మనసులో కేవలం ఆయన ధ్యాసే ఉండాలి. అందరి కంటే ఆయనకే ఎక్కువగా భయపడుతూ ఉండాలి. అందరికంటే ఆయన్నే ఎక్కువగా ప్రేమిస్తూ ఉండాలి. ఎవరి జీవిత పరిస్థితి ఇలా ఉంటుందో అతడే నిజానికి ఇస్లామ్‌ను స్వీకరించిన వాడవుతాడు. దాసుడు తన చితనను, తన భావాలను, అభిరుచులను, తన ఉనికిని ఇంకా తన సర్వసామాగ్రిని దేవునికి అర్పితం చేసేస్తాడు. ఇదీ ఇస్లాం స్వీకారానికి పరాకాష్ఠ! తన దగ్గర ఏమీ మిగుల్చుకోడు. ఈ కారణంగానే ఖుర్‌ఆన్‌లో హ్రజత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) వారి 'త్యాగమయ' ప్రస్తావన వచ్చిన చోట అక్కడ కూడా ఇదే పదం ఉపయోగించబడింది. హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాం వారు తమ ఏకైక కుమారుణ్ణి జిబహ్ చేస్తున్నట్లు కలగన్నారు. "దైవం నా నుంచి నా కుమారుణ్ణీ కోరుతున్నాడు" అని అనుకున్నారు. కనుక వెంటనే తన కుమారుణ్ణి వెంటబెట్టుకుని పోయి, అతడిని పరుండబెట్టి ఆయన మెడపై కత్తి పెట్టేశారు. ఈ గాథకు సంబంధించిన ప్రస్తావన ఖుర్‌ఆన్‌లో ఈ వాక్యాల ద్వారా వెలువడింది.

**చివరకు వారు ఉభయులూ ముస్లిమ్‌లయ్యారు (దైవాజ్ఞను శిరసా వహించారు). తరువాత ఇబ్రాహీం తన కుమారుణ్ణి నుదుటిపై బోర్లా పరుండబెట్టాడు. – (సాఫ్ఫాత్ : 103)**

హ్రజత్ ఇబ్రాహీం (అలైహి) వారి ఈ చర్య ఇస్లామ్‌ఉయిక కావలసిన అసలైన రూపం. సమర్పణా భావానికి, లొంగుబాటుకు పరాకాష్ఠ అంటే ఇదే. దైవం తరఫు నుండి ఎలాంటి ఆజ్ఞ అవతరించినా దాసుడు వెనువెంటనే దానిని ఆచరణలో పెట్టడానికి సంసిద్ధుడైపోవాలి. చివరికి కన్న కుమారుణ్ణి బలి ఇవ్వమని అతడికి ఆజ్ఞ లభించినాసరే అతడు నిస్సంకోచంగా తన ప్రియతముణ్ణి భూమిపై పరుండబెట్టి అతడి మెడపై కత్తిపెట్టడానికి వెనుకాడకూడదు.

ఇదే 'ఇస్లాం'. ఇది దైవ విధేయ జీవిత భావానికి నాంది. ఎప్పుడైతే మనిషి ఈ విధంగా ముస్లిమ్ మరియు విధేయుడవుతాడో అప్పుడు ధర్మానికి చెందిన మొదలును పట్టుకుంటాడు. ఇలా సంపూర్ణ అంకితభావం రానంత వరకూ ఎవరి జీవితం కూడా యదార్ధ దైవ విధేయతా జీవితం కానేరదు. ఈ సమర్పణలో ఎంత లోటు ఉంటుందో అంతే లోటు మానవుని జీవితంలో ఉండిపోతుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి తన మనస్సును దైవానికి అంకితం చేసేశాడనుకోండి. కాని అతడి ఇంద్రియాలపై దేవుని ప్రాబల్యత లభించలేదనుకోండి. అలాంటి వాడు కేవలం ఇస్లామ్ కొరకు వాదించేవాడుగా మిగిలిపోతాడు. అలాంటి వాడు ఇస్లామ్ కొరకు చర్చలు జరుపుతాడు. ఇతరుల్ని విమర్శించే విషయంలో అతడి నోరు చాలా చురుకుగా పని చెయ్యవచ్చు. కానీ అతడి జీవితం దైవ విధేయత విషయంలో మాత్రం ఖాళీగా ఉంటుంది. ఎవరైనా ఇస్లామ్ వైపు ఈ మార్గం గుండా వస్తే, ప్రపంచమూ మరియు పరలోకమూ రెండు చోట్లా ప్రయోజనం పొందాలనుకుంటే అలాంటి వాడు దైవ విధేయతా విధానాన్ని తన ప్రాపంచిక ప్రయోజనానికి నష్టం సంభవించకుండా ఉండేంత వరకే అవలంభిస్తాడు. తన ప్రాపంచిక ప్రయోజనానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నప్పుడు అతడు దైవ విధేయత విధానాన్ని వదులుకుని ప్రాపంచిక వ్యామోహపు ప్రతిమను పూజించటం మొదలెడతాడు. ఎవడైతే స్థూల దృష్టితో తాత్కాలిక ఆకర్షణ, ఆవేశాలకు ప్రభావితుడై ఇస్లామ్ వైపునకు వస్తాడో అలాంటివాడు కొన్ని రోజుల పాటు చాలా చురుకుదనం ప్రదర్శిస్తాడు. ఆ తరువాత చతికిలబడిపోతాడు. లేదా అతడెక్కడి నుండి వచ్చాడో అక్కడికే తిరుగుముఖం పడ్తాడు. మరెవడైనా ఇస్లామ్ వైపు తన అహాన్ని కూడా వెంటపెట్టుకొని వస్తే అలాంటి వాడు దైవధర్మంలో గల విషయాలు చాలా సంతోషంగా స్వీకరిస్తాడు కాని ఏ విషయాతైలే తన మనోభావాలతో పొసగవో వాటిని అతడు తిరస్కరిస్తాడు.

ఒక వ్యక్తి ఇస్లామ్ గురించి అంతంతమాత్రంగా అధ్యయనం చేసి కేవలం దానిలోని కొన్ని విషయాలకు మాత్రమే ప్రభావితుడై ఇస్లామ్ వైపునకు వస్తే అలాంటి వాడు తనకు నచ్చిన విషయాలలోనయితే సహాబాను కూడా మించిపోయాడు అన్నట్లుగా వేడి వేడి ప్రసంగాలు చేస్తాడు. కాని మిగిలిన విషయాలలో అతడికి ఏమంత ఎక్కువ ఆసక్తి ఉండదు. అదే విధంగా ఎవరైనా ఇస్లామ్‌ను తన జాతీయ భావాల ఉపశమనం కొరకు స్వీకరిస్తే అటువంటి వాడు తన జాతి అభినివేశం; ఇంకా ఉద్యమ నడవడికలో చాలా చురుకైన వాడుగా కనబడతాడు. అయితే అసలైన ఇస్లామీయ స్ఫూర్తి గాని లేక అసలైన ఇస్లామీ గుణగణాల ఛాయల చిరునామా కూడా అతనిలో ఉండదు. అంతేకాదు ఎవరైతే సంపూర్ణ సమర్పణా భావం లేకుండా సత్యధర్మంలోనికి ప్రవేశిస్తాడో వారి బలహీనతలు ఎంత వరకు దిగజారుతాయంటే,, ఒక వ్యక్తిని ఉదయం 7 గంటలకు ఒకానొక ధార్మిక కార్యం కొరకు రమ్మని ఆహ్వానిస్తే అతడు 'ఇంత వేకువన రాలేను, ఎందుకంటే అది నేను టీ పుచ్చుకునే సమయం' అని అంటాడు. ఒక వ్యక్తిని ఎవరైనా ధార్మిక సమావేశానికి రాత్రి 11 గంటల సమయాన్ని కేటాయించి రమ్మని ఆహ్వానిస్తే అతడు రాత్రి 11 గంటల సమయంలో నిద్రపోవాలనీ, కనుక తాను ఈ కార్యక్రమంలో పాల్గొనలేను అని సమాధానం ఇస్తాడు. ఒక వ్యక్తితో "అల్లాహుతఆలా నీకు ఏ సామర్థ్యాలను ప్రసాదించాడో వాటిని ధర్మ మార్గంలో వ్యయపర్చుమని" అన్నప్పుడు అతడు, 'నేను ప్రపంచం కొరకు పనిచేయగలను, ఎందుకంటే ప్రపంచపు మార్గంలో నా సామర్థ్యాలకు ఎక్కువ ప్రతిఫలం లభిస్తుంది" అని అంటాడు. ఒక వ్యక్తి ఇస్లామ్ పక్షంలో వాదించేవాడే అయినప్పటికీ ఎల్లప్పుడూ తిండీ బట్టల చింతలోనే ఉంటాడు. పొద్దస్తమానం అతను డబ్బు గురించే మాట్లాడుతూ ఉంటాడు. మోమిన్‌ల ఇంట ఎల్లప్పుడూ దైవమూ మరియు పరలోకాల ప్రస్తావన ఉండాలని అతడితో ఎవరైనా అంటే దానికి అతడు చిరాకుపడుతూ, "ఆఁ ఇది మోమిన్ ఇల్లు కాదులే, ఇది కాఫిర్ల ఇల్లు" అని ఎదురు సమాధానం

చెబుతాడు. ఇలాంటి వాడు తన్నుతాను సత్యధర్మ ధ్వనిజవాహకునిగా ప్రచారం చేసుకుంటాడు. కానీ అతడి నిత్య జీవిత విధానాన్ని పరిశీలిస్త ఇస్లామ్ కంటే ఎక్కువగా అతడి ధ్యాస తన వ్యక్తిగత విషయాలపై ఉందని గ్రహించగలం. అతడు తన ధార్మిక బాధ్యతలను నెరవేర్చటం కంటే అధికంగా తన సమయాన్ని ప్రైవేట్ వ్యాపకాల కోసం వెచ్చిస్తాడు. అతను తన జీవనోపాధి కోసం, ఆలుబిడ్డల కోర్కెల్ని తీర్చటం కోసం అహోరాత్రులు శ్రమిస్తాడు. కాని ఇస్లామ్‌కు సంబంధించిన ఏదైనా కార్యం చెయ్యాలంటే చిన్న చిన్న పనులకు సయితం సాకులు చెబుతాడు. ఇలాంటి బలహీనతలు ఎక్కడయితే పొడసూపుతాయో దానికి ఒకే ఒక్క కారణం ఉంటుంది. అదేమిటంటే వ్యక్తుల్లో ఇంకా పూర్తిగా ఆత్మసమర్పణా భావం రాలేదు. అతడు తన సంపూర్ణ అస్తిత్వంతో దైవధర్మం వైపు ఇంకా రాలేదు.

ఈ సందర్భంగా ఒక అపోహను కూడా దూరం చెయ్యటం ఉచితమని భావిస్తున్నాను. కొన్ని హదీసులలో కొన్ని ప్రత్యేకమైన విషయాలను "ఇస్లామ్"గా పేర్కొనటం జరిగింది. ఉదాహరణకు జిబ్రీల్ హదీస్‌లో : విశ్వకారుణ్యమూర్తి (సఅసం) వారిని ఇలా అడగటం జరిగింది : "ఓ ప్రవక్తా! ఇస్లామ్ అంటే ఏమిటో తెలుపండి?" ఆయన (సఅసం) సమాధానమిచ్చారు – "ఇస్లాం అంటే మీరు లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్ అని సాక్ష్యమివ్వండి నమాజును స్థాపించండి. జకాత్ ఇవ్వండి, రమజాన్ ఉపవాసాలు పాటించండి. స్థోమత ఉంటే దైవగృహ దర్శనం (మక్కా యాత్ర) చెయ్యండి." ఇలాంటి ఉల్లేఖనాలు ఇంకా అనేకం ఉన్నాయి. వీటిని చూచి ప్రత్యక్షంగా ఒక వ్యక్తికి బహుశా ఈ కొన్ని ఆచారాలే "ఇస్లామ్" కాబోలు అని సందేహం కలుగుతుంది. ఇలాంటి కొన్ని హదీసులను పూర్తి ధర్మశాస్త్రం (షరీఅత్) నుండి వేరు చేసి చూచేవాడే ఇలాంటి అపోహలకు గురి అవుతాడు. ఈ కొన్ని విషయాలే సంపూర్ణ ఇస్లామ్ కాదన్న సంగతి ఖుర్ఆన్, హదీసుల

బోధనలను తన సమక్షంలో ఉంచుకుని చూస్తే అర్ధమవుతుంది. ఇవి కేవలం ఇస్లామ్‌కు సంబంధించిన కొన్ని విషయ సూచికలు మాత్రమే. కలిమయె తౌహీద్ (లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్)ను ఒప్పుకోవటమంటే మనిషి తనలో వచ్చే ఒక సైద్ధాంతిక పరివర్తనను అంగీకరించటమే. ఇక నమాజ్ అంటారా! దీని ద్వారా మనిషి తన సంపూర్ణ అస్తిత్వాన్ని దేవుని సమక్షంలో సమర్పించుకుంటున్నానని చాటుతాడు.

మానవుడు తన సమస్త సిరిసంపదలను, వస్తుసామాగ్రిని దైవానికి అంకితం చేస్తున్నానన్న ప్రకటనే జకాత్. దాసుడు తన దైవం కొరకు ఎలాంటి కష్టాలనయినా భరించటానికి సిద్ధపడి ఉంటానని చేసే ప్రతిజ్ఞే ఉపవాసం. మానవుడు ప్రపంచమూ దాని సమస్త వస్తు సంపదను వదలి దైవం వరకూ చేరిపోవాలని తపన పడుతున్నాడు అనే ఆరాట స్థితికి నిదర్శనమే హజ్. మరో విధంగా చెప్పాలంటే ఏకత్వపు కలిమా, నమాజ్, ఉపవాసం, హజ్, జకాత్‌లే సంపూర్ణ ఇస్లాం కాదు. దానికి భిన్నంగా ఇస్లామ్ ద్వారా జనించే మనోమయ భావాల కొన్ని సూచనలు మాత్రమే. ఇవి సంపూర్ణ సమర్పణా భావానికి పాక్షిక, సాపేక్షిక రూపాలు మాత్రమే. అంతేకాని వాటి పేర్లే అసలు సమర్పణ కాదు.

హదీసులో ప్రస్తావనకు వచ్చిన ఈవిషయాలు షరీఅత్‌కు సంబంధిం చిన కొన్ని ప్రత్యేకమైన విషయాలు మాత్రమే. అవి మనపై విధిగా (దైవ దేశాలుగా) చెయ్యబడినాయి. విధుల విషయంలో గ్రహించాల్సిన విషయం ఏమిటంటే అవి మార్గపు హద్దులు కావు. మిగిలిన సమయంలో మనం ఏం చేయాలో తెలిపే మార్గ నిర్దేశనాలు మాత్రమే. వాటి పని బాధ్యతల హద్దులను నిర్ణయించటం కాదు కేవలం సూచనలివ్వటం తప్ప.

ఒక ఉదాహరణ ద్వారా ఈ విషయం అర్థం అయిపోతుంది. నవంబరు 1959లో భారతదేశంపై చైనీయుల దురాక్రమణ ప్రమాదం పొంచివున్నప్పుడు

అహ్మదాబాద్‌కు చెందిన 25 వేల మంది యువక విద్యార్థులు దేశ రక్షణ కొరకు పోరాడుతామని, తమ ప్రాణాలను అర్పించి అయినాసరే చైనీయుల దాడిని ప్రతిఘటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ నిర్ణయం తరువాత వారిలోని ప్రతి ఒక్కడూ ఒక్కొక్క పైసా చొప్పున మొత్తం 25 వేల పైసలను జమచేసి వాటిని భారత దేశ ప్రధాన మంత్రికి అందజేశారు. ఆ డబ్బులు ఇస్తూ ప్రధానమంత్రితో "ఇది మా తరఫున మేము చేసుకునే ఆత్మ సమర్పణకు చిహ్నం" అన్నారు. ఇది ఆ సమయానికి తగిన ఒక ఉదాహరణ. దీని ద్వారా మనం తన జీవితపు కొంత భాగాన్ని దైవానికి సమర్పిస్తూ, తన పూర్తి జీవితాన్నే దైవానికి సమర్పించటానికి సిద్ధంగా ఉన్నానని సూచనప్రాయంగా వాగ్దానం చేస్తాడు.

ఇప్పుడు ఈ ప్రస్తావనకు సంబంధించిన రెండవ విషయం అయిన నమాజ్‌నే తీసుకుందాం. ఏ వ్యక్తి అయినా పూర్తిగా దైవానికి అంకితం అయిపోయి, ఆయన వైపునకే పురోగమిస్తూ ఉంటే దైవికంగా ఈ చర్య ఫలితం ఎలా ఉంటుందంటే అతడి పూర్తి జీవితమే వేడుకోలు (దుఆ)తోనూ, దైవనామస్మరణ (జికర్)తోనూ నిండిపోతుంది. ఇలాంటి దుఆ మరియు జిక్ర్‌ల నిర్ణీత కర్మ పేరే నమాజ్. ఈ విషయమే ఖుర్‌ఆన్‌లో **"యద్‌ఊన రబ్బహుం ఖౌఫవ్‌ఁవ్వతమ్‌అ"** (వారు తమ ప్రభువును భయంతోనూ, ఆశతోనూ వేడుకుంటారు) (అస్సజ్దా : 16) అని తెలుపబడింది. అంటే వారు తమ ప్రభువుకు భయపడుతూ, ఆయన కారుణ్యాలను అర్థిస్తూ ఆయన్ను వేడుకుంటూ ఉంటారు. ఏ సందర్భాలను చేసినపుడు ప్రజలకు ఐహిక విషయాలు గుర్తుకు వస్తాయో అవే సందర్భాలను ఎదుర్కొన్న మోమిన్‌కు దైవం గుర్తుకు వచ్చి ఆయన నామస్మరణలో లీనమైపోతాడు. ఒకవేళ అతడికి ఎవరి అంత్యక్రియలలోనయినా పాల్గొని సమాధి వద్ద (ఖబరస్తాన్)కు వెళ్లవలసి వచ్చినపుడు,

అతడు ఈ అవకాశాన్ని ఊళ్ళో ప్రజలను కలుసుకోవటానికి వినియోగించడు. తవ్వుతూ ఉన్న సమాధి అతడికి ఆ సమయంలో ఒక తెరువబడుతూ ఉన్న ద్వారం అయిపోతుంది. దాని నుండి అతడు పరలోకపు సత్యాలను వీక్షించటం ప్రారంభిస్తాడు.

ఒకవేళ అతనికి దేదీప్యమానమైన, సర్వాంగ సుందరంగా నిర్మించ బడిన ఒక భవనం ఉన్నప్పటికీ దాని అందాలు అలంకారాలను చూస్తూ తనను తాను మైమరచిపోడు. దానికి భిన్నంగా అప్రయత్నంగా "ఓ దైవమా! నాకు ఇలాంటి వైభవాలు వద్దు. నేనైతే నీ కారుణ్యాన్ని, నీ క్షమాభిక్షను ఆశిస్తున్నాను. దానినే నాకు ప్రసాదించు ప్రభూ!' అని దైవాన్ని వేడుకుంటాడు. ఎప్పుడైనా అతడు ఏదైనా ప్రాచీన చారిత్రక శిథిలాల ఎదుట నిలబడితే కేవలం వాటిని అతడు పురావస్తు చిహ్నంగా పరిగణించడు. "ఈ జనావాసాల్లో నివసించే ప్రజలు తమ నివాసాలను వదలి ఏ ప్రపంచానికేగారో అక్కడికి ఒకరోజు నేనూ పయనించాలి" అని గుణపాఠం నేర్చుకుంటాడు. ఒకవేళ అతడు ఏదైనా అత్యాధునిక యంత్ర పరికరాలతో చేయబడిన ఒక కర్మాగారం లోనికి ప్రవేశిస్తే "పూర్వం కఠినమైన మానవ పరిశ్రమతో జరిగే అదే పనిని ఇప్పుడు అత్యంత వేగంగా పనిచేసే యంత్రాలు పూర్తి చేస్తున్నాయి, మానవుడు దాని ముందు నిలబడి కేవలం అజమాయిషీ కార్యం మాత్రమే చేస్తున్నాడు" అని తలపోసి దానిని అతడు "పారిశ్రామిక విప్లవం"కు సంబంధించిన ఒక అద్భుతంగా మాత్రమే పరిగణించడు. దానికి భిన్నంగా అతడు కర్మాగార రూపంలో కనిపిస్తున్న దైవప్రసాదిత అద్భుతాన్ని తిలకిస్తున్నట్లుగా అనుభూతి పొందుతూ "ప్రభువా! నువ్వు మానవుడికి అవసరమైనవన్నీ ప్రసాదించావు" అని ఎలుగెత్తి దైవాన్ని స్తుతిస్తాడు. "ఓ ప్రభువా! నీవు మానవునకు, అతడు వచ్చి ఒక మీట నొక్కితే చాలు, అతడు కోరిందే తడవుగా సర్వసామాగ్రితో కూడిన ఈ సృష్టి యావత్తూ అతడి ఆదేశానికై నిరీక్షణలోనున్న సిబ్బంది మాదిరిగా ఉన్న భాండాగారాన్ని ప్రసాదించావు" అని ఒప్పుకుంటాడు.

ఇదే విధంగా అతడు ఎన్ని పనులు చేస్తాడో అవన్నీ కూడా దైవాన్ని తన వైపునకు ఆకర్షితుణ్ణి చేసుకొనే ఒక ప్రయత్నమే అవుతుంది. వాస్తవమేమిటంటే మోమిన్ చేసే ప్రతి కార్యం తన ప్రభువుకు చేసుకునే ఒక విన్నపం లాంటిది. అతడు ఎవరి తప్పులనైనా కప్పివేస్తున్నాడంటే దైవం కూడా తీర్పు దినాన తన తప్పుల్ని కూడా కప్పివేయాలని ఆశిస్తున్నాడని అతడు ఎవరి పైనైనా ఔదార్యంతో హక్కుల విషయంలో తనకంటే ఎదుటి వానికి ప్రాధాన్యతనిస్తున్నాడంటే వాస్తవానికి తన ప్రభువైన దైవం కూడా తన విషయంలో దాతృత్వం కలిగి ఉండాలని ఆశిస్తున్నాడు. తుదకు అతడు తన పిల్లవానిని ఒడిలోనికి తీసుకున్నప్పుడు కూడా అతడి కళ్ళ వెంట అశ్రువులు స్రవిస్తాయి. అతడు ఇలా అర్థిస్తాడు : "ప్రభువా! ఈ పిల్లవాడు ఎంత బలహీనుడో వీడికంటే ఎక్కువగా నేను నీ సమక్షంలో నిస్సహాయుణ్ణి, బలహీనుణ్ణి, నువ్వు నాకు సహాయబడు." అతడు ఇంకా ఇలా వేడుకుంటాడు : "ఓ నా దైవమా! ఏ విధంగానయితే ఒక చిన్నపిల్లవాడు తప్పటడుగులు వేస్తూ జారి పడబోతున్నప్పుడు వాత్సల్యుడైన తండ్రి పిల్లవానిని తటాలున అందుకొని గుండెలకు హత్తుకుంటాడో అదే విధంగా నేను నీ వైపు రావాలని ఆశిస్తున్నాను. కానీ నేను నా బలహీనమైన అడుగులతో నీ దాకా రాలేకపోతున్నాను. ప్రభువా! నువ్వు చేయి చాచి నన్ను ఆదుకో."

నమాజ్ నిజానికి ఇదే దైవదాస్య జీవితానికి ప్రతీక. దైవదాసుని (మోమిన్) పూర్తి జీవితం నమాజే అయి ఉంటుంది. కొన్ని ప్రత్యేక సమయాల్లో అతడు నమాజ్ ఆచరిస్తున్నప్పుడు నమాజ్ దైవదాస్యానికి ప్రతిరూపం, నమాజ్ దాసుడు తన ప్రభువు సామీప్యాన్ని పొందటానికి చేసే కృషి. నమాజ్ దైవదర్బారులో హాజరు అయ్యే సమయం అన్నవిధంగా తలంపును కలిగి వుంటాడు.

విశ్వాసి అంతర్యంలో ఉవ్విళ్ళూరే తపనకు, ఆరాటానికి, ఆర్ద్రతకు క్రియాత్మక రూపమే నమాజ్! నమాజ్ ఒక విధమైన నివేదన!! తద్వారా అతను తన దీనావస్థతను నివేదించుకుని విశ్వసామ్రాట్టు కారుణ్యాన్ని అర్థిస్తాడు. ఆయన మన్నింపును కోరుతాడు.

మరో విధంగా చెప్పాలంటే ఒక వ్యక్తి ఎడబాసి పోయిన తన ప్రియతమ మిత్రుని కొరకు నిరీక్షణలో అసహనంతో ఊహా లోకంలో అతడి వరకూ చేరటానిఇ చేసే ప్రయత్నం లాంటిది (నమాజ్). నమాజ్ చేస్తున్నప్పుడు దైవం దాసుని వైపు మరలుతాడు. దాసుడు దైవాన్ని సమీపిస్తాడు. నమాజ్‌లో లీనమై నప్పుడు ఇతర స్థితుల కంటే అధికంగా దాసుడు నమాజ్‌లో దైవానికి చేరువై పోతాడు. నమాజు సందర్భంలో దాసునకు ఒక ప్రత్యేకమైన సాన్నిధ్య అనుభూతి కలుగుతూ ఉంటుంది. కానీ ఇలా నమాజ్ పూర్తి చేసి సలామ్ చెప్పగానే అతడి స్థితి మారిపోతుంది. అతడికి ఏదో ఒక ఎయిర్ కండీషన్ భవనం నుండి ఒక్కసారిగా బయట పడిన అనుభూతి కలుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, నమాజ్ అంటే దైవం తన దాసుణ్ణి కలుసుకునే స్థితి. స్వర్గ వాసులకు దైవదర్శన భాగ్యం కలిగించినపుడు వారికి ఉన్నతమైన స్వర్గపు విరామ ఆరామాల ధ్యాసే ఉండదు. ఇది అన్ని వరప్రసాదాల కంటే మించిన వరప్రసాదం అని, దైవదర్శన భాగ్యమని వారికి అనిపిస్తుంది. దాసుడు నమాజ్‌లో లీనమైనప్పుడు ఇతర స్థితుల కంటే అధికంగా నమాజ్ స్థితిలో దైవానికి చేరువలో ఉంటాడు. ఇదే విధమైన ప్రభావంతో కూడిన ఆ ఒక్క సజ్దా ఎలాంటిదంటే ఆ సజ్దా నుండి తలపైకి ఎత్తడానికి కూడా మనస్సు అంగీకరించదు. ఇలాంటి సజ్దా ప్రపంచపు ఈ సమస్త ప్రసాదితాల కంటే మించిన మాధుర్యం కలిగిన సజ్దా. ఇలాంటి సజ్దాలు కలిగి వున్న నమాజు మాత్రమే వాస్తవంలో అసలైన నమాజు.

ఎవరికైతే ఇలాంటి సజ్దాలతో కూడిన నమాజు సౌభాగ్యం కలగలేదో అలాంటి వారికి ఇంకా నమాజుతో పరిచయం లేనట్లే. ఇలాంటి వారితో నేను కూడా దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి భాషలో ఇలా అంటాను – ఇర్జీ ఫసల్లీ ఫ ఇన్నక లమ్‌తుసల్లీ (వెళ్లు. మళ్ళీ నమాజ్ చెయ్యి ఎందుకంటే నువ్వింకా నమాజ్ చేయనేలేదు). హదీసులో నమాజ్‌ను ధర్మానికి మూలస్తంభంగా పేర్కొనటం జరిగింది. ఇది నమాజుకు సంబంధించిన శిక్షణా విభాగపు సూచన అన్నమాట. నమాజ్ మోమిన్‌కు తర్ఫీదు నిస్తుంది. ఒకవైపు మోమిన్‌కు ధర్మ ధ్వజవాహకునిగా శిక్షణనిచ్చి ప్రపంచ వేదికపై నిలబెట్టుతుంది. నమాజుకు సంబంధించిన ఈ రెండు ప్రయోజనాలు ముజ్జమ్మిల్ సూరా ప్రారంభ వాక్యాలలో వివరించబడ్డాయి.

**"ఓ దుప్పటి కప్పుకుని పడుకునేవాడా! రాత్రివేళ నమాజులో నిలబడుతూ ఉండు, కాని కొంచెంసేపు మాత్రమే; రాత్రిలో సగభాగం లేదా దానిని కొంచెం తగ్గించుకో లేదా దానిని కొంచెం పొడిగించుకో. ఖుర్ఆన్‌ను నెమ్మదిగా ఆగి ఆగి పఠించు. మేము నీపై ఒక గంభీరమైన వాణిని అవతరింపజేయబోతున్నాము. వాస్తవానికి రాత్రివేళ లేవటం మనస్సును అదుపులో ఉంచేందుకు ఎంతో ఉపయుక్తమైనది; ఖుర్ఆన్‌ను శ్రద్ధగా పఠించేందుకు ఎంతో అనువైనది; ఎందుకంటే, పగటి వేళ నీకు చాలా పనులుంటాయి. నీ ప్రభువు నామాన్ని స్మరిస్తూ ఉండు; అన్నిఇనీ వదిలి పూర్తిగా ఆయనకే అంకితమైపో."**

**– (అల్ ముజ్జమ్మిల్ : 1-8)**

ఈ వాక్యాలలో నమాజ్‌కు సంబంధించిన ఒక కోణాన్ని మనసుపై నియంత్రణగా అభివర్ణించటం జరిగింది. దీని ద్వారా మనిషి నోటిమాట సూటిగా, నిర్దిష్టంగా వెలువడుతుంది. మరి దాని రెండవ భాగాన్ని "జిక్ర్

ఇస్మెరబ్" అని చెప్పటం జరిగింది. అంటే ప్రభువు నామస్మరణ అన్నమాట. దీని ద్వారా "తబత్తుల్ ఇలల్లాహి" (దైవం వైపునకు ఏకాగ్రత) ప్రయోజనం సిద్ధిస్తుంది.

అల్లాహు తఆలా విశ్వాసులపై సత్యధర్మం సందేశపు ఏ బాధ్యతనైతే వేశాడో అది చాలా బరువైన బాధ్యత. అది పైన తెలుపబడిన పదంలో "ఖౌలె సఖీల్" అని అభివర్ణించబడింది. అంటే ఈ "ఖౌలె సఖీల్" (గంభీరవాణి) బరువు నెత్తడానికి మనిషి కఠోరమైన అభ్యాసాలు చెయ్యటం చాలా అవసరం. ఈ ప్రక్రియ ద్వారా అతనిలో ఆ బరువైన కార్యాన్ని సులువుగా వహించగలిగే శక్తి ప్రసాదితమవుతుంది. ఈ ఉపాసనా విధానం ఏమిటంటే, సుదీర్ఘదైవగ్రంథ పారాయణపు నమాజ్. దీనిని పాటించగలిగే శ్రేష్ఠమైన సమయం ఏకాంతపు రాత్రి. రాత్రివేళ నిలబడి నమాజు సలపటం చాలా శ్రమతో కూడుకున్న ఆచరణ. దానినే ఇక్కడ "వతాఇషదీద్" (మనసుపై నియంత్రణ) అని అనబడింది. ఈ నియంత్రణ ద్వారా మోమిన్ తన మనస్సును కట్టడి చేసు కుంటాడు. ఇటువంటి స్థితిలో ఖుర్ఆన్ పారాయణం చేసి తన మస్తిష్కాన్ని నిర్మలం, హృదయాన్ని పవిత్రపరచుకుంటాడు. ఈ విధమైన శిక్షణ పొంది ఉన్నత నైతిక విలువలు కలిగిన మానవునిగా తయారవుతాడు. సూటిగా మాట్లాడతాడు. విషయాన్ని స్పష్టంగా, నిర్ద్వంద్వంగా చెబుతాడు. ఆ విధంగా ధర్మ ప్రచార విధిని సక్రమంగా నిర్వర్తించగలుగుతాడు. రాత్రివేళ దైవ సాన్నిధ్యంలో నిలబడటం మనిషిని పగటి వేళ దైవదాసుల ముందు ధైర్యంగా నిలబడగలిగే స్థాయిని కలిగిస్తుంది. ఇంకా, దైవగ్రంథ పారాయణం ద్వారా అతడు దైవానికి ప్రాతినిధ్యం వహిస్తూ బోధించగలిగే సామర్థ్యాన్ని పెంపొం దించుకుంటాడు.

నమాజ్‌కు చెందిన రెండవ పార్శ్వం "జికరె ఇస్మె రబ్" (దైవనామ స్మరణ, దైవధ్యానం). అది "తబత్తుల్ ఇలల్లాహ్"కు అంటే దైవంపై మనసును

లగ్నం చేసి, ఏకాగ్రచిత్తుడవటానికి దోహదపడుతుంది. తద్వారా దైవధ్యాన ముద్రలో మనిషి ఎలా లీనమైపోతాడంటే మానసికంగా అతడు ప్రపంచాన్ని వదిలి దైవానికి (అంకితం) అయిపోయినట్లుగా ఉంటాడు. ఈ నమాజ్ కేవలం 'స్మరణ' రూపంలోనూ అవుతుంది. దానినే ఖుర్‌ఆన్ "జిక్రె కసీర్" అని చెప్పింది. ఇంకా ఇది నిలబడటం, కూర్చోవం, వంగోవటం, సాష్టాంగపడటం లాంటి రూపాల్లో వ్యక్తమవుతుంది. ఇవి నమాజ్‌కు చెందిన ప్రత్యేక భంగిమలు. మనిషి పగటివేళప్పుడు తన వ్యాపకాల సందర్భంలో కూడా దైవనామ స్మరణ చేస్తాడు, అయితే నిర్ణీత వేళలు ఆసన్నమైనప్పుడు అతడు దైవాదేశాన్ని పాటించటానికి మస్జిద్‌కు బయల్దేరిపోతాడు. కనుక దీని ద్వారా అతడు తన మనస్సును ఈ భౌతిక ప్రపంచాన్నుండి తప్పించి ఆత్మావలోకనం వైపునకు తీసుకెళ్లే శిక్షణ గడుపుతున్నాడన్న మాట. అతడు ఈ భౌతిక ప్రపంచంలో ఉంటూ కూడా దాని ఆకర్షణలకు ఎలా అతీతంగా ఉంటాడంటే అతడు దైవ సన్యాసి అయిపోయాడా అనిపిస్తుంది. ఈ విధంగా దైవ నామస్మరణ, నమాజ్ మానవుణ్ణి ప్రాపంచిక వ్యామోహాల నుండి పవిత్రంగా ఉంచుతూ, అతడు ప్రపంచంకంటే పరలోకానికి ప్రాధాన్యతనిచ్చే అర్హుడైన వ్యక్తిగా తీర్చిదిద్దుతాయి. ఇంకా క్షణభంగురమైన ప్రపంచాన్ని వదలి శాశ్వతమైన ప్రపంచంపై మనస్సు కలిగిన వానిగా మనిషిని మలుచుతుంది.

అల్లాహ్ మార్గంలో మనస్సును అదుపు చేయనిదే (అణచనిదే) సత్య ధర్మ సందేశానికి ప్రాణప్రదమైర తపన జనించదు. అది లేకుండా ఎవరికి కూడా మనస్సును తనవైపు ఆకర్షించే వివేకమూ చక్కని హిత బోధతో కూడిన భాష కూడా లభించదు. దానితోపాటు సందేశ దాత జీవితం అతని సిద్ధాంతాలకు ప్రతిరూపంలా ఉండాలి. అతడి నోటి నుండి వెలువడే పదాలు కేవలం పదాలు మాత్రమే కాకూడదు, అతడి జీవితం కూడా ఆ పదాల్లో ప్రస్ఫుటం కావాలి. సత్యసందేశ కార్యం కొరకు పెద్ద పెద్ద డిగ్రీలు అక్కరలేదు.

కానీ అతడి జీవితమే తన సందేశానికి ఆదర్శమై ఉండాలి. అతడు నోటితో చెప్పక ముందే అతడి ఆచరణే ప్రజలకు ఒక బోధినిలా ఉండాలి. ప్రజలు తన ప్రభువును మరచిపోయి వ్యవహరిస్తున్నారే అన్న దుఃఖంతో అతను మానసికంగా కుమిలిపోతూ ఉండాలి. ప్రజలను నరక మార్గం నుండి తప్పించి స్వర్గ మార్గదర్శనం చేయించాలనే చింతన అతడిని పిచ్చివాణ్ణి చేసేదిగా ఉండాలి. మనిషిలో ఈ సుగుణాలు జనించాలంటే ఒకే ఒక్క సాధనం ఉంది. అదే నమాజ్. అది కూడా ఎలాంటి నమాజ్ అంటే దాసుడు అందులో లీనమైపోయి తనను తాను దైవానికి చేరువైపోతాడు. ఇలాంటి నమాజ్ సందేశదాతకు అన్నిటికంటే విలువైన మూలధనం. ఒకవేళ ఎవరయినా నమాజ్‌ను ఆశ్రయించకుండానే సత్యసందేశ ప్రదాతనవుతానని అనుకుంటే, ఇది కేవలం ఒక భ్రమే. ఎంత తొందరగా ఈ భ్రమ నుంచి బయటపడితే అంత మంచిది.

నమాజ్‌కు ఉన్న ఈ ప్రాధాన్యత కారణంగానే హజ్రత్ ఉమర్ (రజిఅన్) వారు తమ పరిపాలనా కాలంలో సమస్త అధికారుల పేర ఒక ఆదేశం జారీ చేశారు. అందులో ఇలా ఉంది :

"మీ వ్యవహారాలలో అన్నిటి కంటే ముఖ్యమైన వస్తువు నా దృష్టిలో నమాజ్ అయి ఉన్నది. ఎవరైతే నమాజ్‌ను పరిరక్షిస్తాడో, ఇంకా దానిపై స్థిరత్వాన్ని కలిగి ఉంటాడో అతడు తన ధర్మాన్ని కాపాడతాడు, ఇంకా ఎవరైతే నమాజును వృథా చేస్తాడో అతడు మిగిలిన విషయాలను మరింత అధికంగా వ్యర్థం చేసినవాడవుతాడు."

## జిహాద్

ఇక మూడవ విషయం జిహాద్. జిహాద్ అంటే మానవుడు తాను అవలంబించే జీవనశైలి వైపునకు ఇతరులను కూడా తీసుకురావటానికి కృషి చెయ్యటం, సత్యసందేశం (దావత్), సాధన (జిహాద్) రెండూ కూడా ఒకే అర్థంతో కూడుకున్న రెండు పదాలు. కేవలం అందులో తేడా ఏమిటంటే,

ఒక పదంలో తరహా వెల్లడి అవుతుంది. ఇక రెండవ దానిలో స్థితి వ్యక్తం అవుతుంది. లేక ఆ రెండు పదాల బేధాన్ని మనం ఇలా కూడా చెప్పుకోవచ్చు. సందేశం (దావత్) దాని ఆరంభం అయితే, సాధన (జిహాద్) దాని ముగింపు అవుతుంది. విశ్వసించటం అనే విషయం మరోవిధంగా చెప్పాలంటే, ఒక యదార్థాన్ని ఆవిష్కరించటం లాంటిది. ఈ వాస్తవాన్ని వెల్లడించి ఇతరులను మేలుకొలపాలన్నప్పుడు దానినే జిహాద్ అని అంటారు.

ఈ జిహాద్ అనేది మొదట నోటి ప్రకటనతో ప్రారంభం అవుతుంది. కానీ అది దాని చివరి దశకు చేరినపుడు సందేశదాతకు అప్పుడప్పుడు కరవాలాల నీడలలోనూ, ఉరికంబంపై నిలబడి కూడా సత్యధర్మాన్ని ఎలుగెత్తి చాటాల్సివస్తుంది. ఎవరైతే ఈ దశలన్నింటినీ అధిగమించి తన శక్తిసామర్థ్యా లను సత్యధర్మాన్ని చాటడంలో వ్యయపరుస్తాడో అతడే అల్లాహ్ మార్గంలో పోరాడేవాడు (ముజాహిద్ ఫీ సబీలిల్లాహ్).

ఈ ధర్మపోరాటం పైకి ఇతరులకు వ్యతిరేకంగా పోరాటంలా కాన వస్తుంది. కాని నిజానికి స్వయంగా తనకుతాను పోరాటం సాగించటం లాంటిది. ఎవడైతే తన స్వయంతో పోరాటం సాగించటానికి శక్తి కలిగి వుంటాడో అలాంటి వాడే ఇతరులను ప్రతిఘటించగలడు. తన్ను తాను ఓడించుకోగలిగేవాడే ఇతరులను జయించగలుగుతాడు. సందేశదాత (దాయీ); ముజాహిద్ (ధర్మ యోధుని)గా రాణించగోరేవాడు ప్రప్రథమంగా ఇతరుల జీవితాల్లో ఏ విషయమైతే స్థాపించాలనుకుంటున్నాడో దానిని స్వయంగా తన జీవితంలో స్థాపించి ఉండాలి. అతడు ఏ విషయాలైతే ప్రపంచం ముందు సమర్పించాలని వాంఛిస్తున్నాడో వాటిని అందరికంటే ముదు అతడు స్వయంగా విశ్వసించాలి. దేనినయితే అతడు ఇతరులలో జనింపజేయాలని కోరుకుంటున్నాడో అతడు స్వయంగా ఆ విషయంలో ఆరాట మనస్కుడై ఉండాలి. ఏ విషయమైతే అతడు తన మాటల ద్వారా ఇతరులకు చూపాలను

కంటున్నాడో ఆ వాస్తవాన్ని ముందు అతడు స్వయంగా చూచి ఉండాలి. సందేశ దాత ముందు ఒక వైపు శ్రోతలు ఉంటారు. రెండవ వైపు ప్రపంచం ఉంటుంది. దాని స్థితిగతులను అతడు వారికి తెలియపర్చాల్సి ఉంటుంది. ఎందుకంటే అతడు అత్యంత ఉన్నతమైన స్థానంలో నిలబడి ఉంటాడు. ఈ విధంగా అతడు తనకు ముందున్న ప్రపంచాన్ని వెనుక ఉన్న ప్రపంచాన్ని రెంటినీ చూగడలగాలి. తను చెప్పేదానిపై దృఢమైన నమ్మకం, ఇంకా దైవంపై అంతులేని విశ్వాసం ఈ రెండు విషయాలే దైవధర్మ ఉన్నతి కొరకు పాటుపడేవారి సిసలైన మూలధనం. మీరు వాస్తవ రూపంలో, సందేశదాతగా ఎపుడు ఎదగగలరంటే మీరు ఒకరి తప్పుడు వైఖరిని తూలనాడుతూ ఉన్నప్పుడు బాధాతప్త హృదయంతో మీ నేత్రాల నుండి అశ్రువులు స్రవించాలి. మీ సందేశ ప్రతులు మార్కెట్టు నుండి కొని తెచ్చిన సిరాతో రాసినవి కాకూడదు, దానికి బదులు అవి మీ రక్తంతో లిఖించబడినవై ఉండాలి. అందులో మిమ్మల్ని మీరే పిండుకొ(నిందించు)ని ఉండాలి.ఒకవేళ మీరు వేదికపై ప్రసంగించటానికి నిలబడితే కలత చెందిన మనసుతో మీరు మీ ప్రభువును ఇలా వేడుకోవాలి : "ప్రభువా! ఏదైతే నువ్వు తుది దినాన వారి ముందు బహిరంగ పరచనున్నావో దానిని నేను ప్రపంచంలో వారి ముందు బహిరంగపరచదలిచాను. నువ్వు ఆ సద్బుద్ధిని నాకు ప్రసాదించు." ఎవరైతే ఇలా ఉన్నత స్థానం నుండి చెప్పగలుగుతాడో అతడే నిజమైన సందేశ దాత కాగలుగుతాడు. మరి ఎవరి లోనయితే ఈ గుండెధైర్యం ఉండదో అతడింకా సందేశ దాత కాగలిగే స్థాయికి ఎదగలేదని తెలుసుకోవాలి. అతడు ఇతరులను సంస్కరించటానికి పూనుకొనే ముందు స్వయంగా తనను తాను సంస్కరించుకోవటానికి కృషి సల్పాలి.

ప్రజలను దైవం వైపు పిలవటం, ప్రపంచంలో ధర్మ సంస్థాపన చెయ్యటం, షైతాన్ మరియు తాగూత్ శక్తులతో పోరాటం సలపటం – ఇవి (జిహాద్ ఫీ సబీలిల్లాహ్) అల్లాహ్ మార్గంలో పోరాట క్షేత్రాలు. కానీ ఇది

మాత్రమే అల్లాహ్ మార్గంలో పోరాటపు లక్ష్యం మరియు ఆవశ్యకతలూ కావు. జిహాద్ నిజానికి విశ్వాసిని (మోమిన్) కష్టాలలోఇరికించి పరీక్షించటం, ఇంకా దీని ద్వారా అతని దినదిన ప్రవర్ధమానం కొరకు అవధులు లేని అంతస్తులను పురోగమించగలిగే అవకాశాన్ని కల్పించటం. ఏ విధంగానైతే మానవుని ఐహిక జీవితాన్ని కొనసాగించటానికి ఇంకా ఆ జీవితాన్ని దిన దిన ప్రవర్ధమానం చేయటానికి భూమ్యాకాశాల అసంఖ్యాక వస్తు సంపద ఎలా అవసరం అయి ఉన్నదో అదే విధంగా మానవుని ఆధ్యాత్మిక వికాసానికి ఒక విశాలమైన ప్రపంచమే కాదు, ఈ సృష్టి యావత్తు అవసరమై ఉన్నది. ఇస్లామీయ వ్యవస్థాపన అనేది సువిశాల క్షేత్రంలో పరచబడిన ఒక భాగం మాత్రమే. అది సామాజిక జీవితంతో పాటు విశ్వాసపాత్రమైన వ్యక్తిత్వాన్ని వ్యక్తపరుస్తుంది. కాబట్టి ధర్మపోరాటపు (జిహాద్) అందిమ ఘట్టం మీరు ప్రపంచంలో సత్యధర్మ వ్యవస్థను స్థాపించినంత మాత్రాన సరిపోదు. ధర్మపోరాటపు అంతిమ ఘట్టం మీరు మీ శక్తియుక్తులను కడదాకా ధారపోయటం. తీర్పుదినాన దైవసమక్షంలో ప్రవక్తల, అమరగతుల సరసల నిలబెట్టబడేవారిలో ఇలాంటి వారు కూడా ఉంటారు. వారు సర్వస్వాన్ని ధారబోసిన తరువాత కూడా తమ సమకాలీన సమాజాన్ని మార్చటంలో సఫలీకృతులు కాలేకపోయారు. ఇంకా ఇలాంటి వారు కూడా ఉంటారు – వారి సందేశాన్ని అత్యధిక శాతంలో గల మానవ సమాజం స్వీకరించటం చేత అది ఆ సమాజపు ధర్మంగా మారిపోయింది. ఈ ఉభయ కోవలకు చెందిన వారు కూడా దైవం దృష్టిలో విజేతలే. వారి మధ్య ఏ రకమైన వివక్షా చూపబడదు. అంతేకాదు వారందరూ కూడా గౌరవాభిమానాలకు అర్హులైపోతారు. ఎందుకంటే చేసిన కృషికి ఫలితపు సంబంధం ఇతరులతో ఉంటుంది కాని కృషి చేసినవారితో కాదు. దాసుడు తన పనిని పూర్తి చేసుకున్నప్పుడు అతడు తన శ్రమ ఫలితానికి అర్హుడైపోతాడు. ఇతరులు అతడి శ్రమను అంగీకరించినా, అంగీకరించకపోయినా ఫలవాలేదు.

ఈ సాధనలకు సంబంధించిన ప్రోగ్రాం ఏమిటి? దానిని తెలుసుకోవడానికి మీరు దూరంగా పోనవసరం లేదు. అసలు విషయమేమిటంటే, ఏ సత్యమైతే మీకు దర్శనమిచ్చిందో మీ పరిసరాల్లో చాలామందికి ఆ సత్యం తెలీదు. చాలు, ఇదే మీ ప్రోగ్రాంను నిర్ణయిస్తుంది. ఇస్లామీయ చైతన్యాన్ని పొందిన తరువాత మనకు ఈ జీవితం పరీక్షతో కూడుకున్న జీవితమని తెలిసినప్పుడు, ఇంకా ప్రతి మనుష్యుడు స్వర్గం లేక నరకం వైపుకు పరుగెత్తుతున్నాడు అనే విషయం కూడా మనకు తెలిసినప్పుడు, దానితోపాటు మనం ఏం చేయాలనే విషయం కూడా తెలిసిపోతుంది. ప్రస్తుతం మనం చేయాల్సిన పని ఏమిటంటే మనం మన స్వయానికి, మన జాతి జనులకు కూడా రాబోయే దినం గురించి కొరకు జాగృతం చెయ్యాలి. దేవుని శిక్ష నుండి దూరంగా పారిపోవడానికి మన వంతు సమస్త ప్రయత్నాలు చేయాలి. అదే మన జిహాద్ (కర్తవ్యం). ప్రతి దినం అన్నిటికంటే పెద్ద వార్త ఈ దేశంలో వెలువడేది ఏమిటంటే ఇక్కడ నివసించే మానవుల్లో నుండి రమారమి ఒకటిన్నర లక్షల మంది మరణిస్తూ ఉన్నారు. మృత్యుదూతలు రేపటి కొరకు ఏ ఒకటిన్నర లక్షల మంది జాబితా తయారు చేస్తున్నారో అందులో మన దేశంలో ఎవరెవరి పేరు ఉందో ఎవరికీ తెలియదు. మనలో ప్రతి వ్యక్తికి మరణం తథ్యం. కానీ మనలో ఎవరికి కూడా తన మరనం ఎప్పుడొస్తుందో తెలియదు. మనం ఎవరి మధ్యనైతే జీవితం గడుపుతున్నామో వారిలో ఎవడు రేపు మృత్యువాతన పడతాడో కూడా మనకు ఏమీ తెలియదు. ఇంకా ఎవడు రేపటి తరువాత మన సందేశాన్ని వినటానికి జీవించి ఉంటాడో అది కూడా తెలియదు.

రాబోయే కాలం మనలో ప్రతి వ్యక్తి వైపునకు పరుగెడుతూ వస్తోంది. ప్రతి సజీవుడైన మానవుడు రేపు అతడికి చావు వస్తుందనే ప్రమాదంలో మునిగివున్నాడు. దాని తరువాత అతడు వినటానికి అవకాశం కాని లేక మనకు వినిపించే అవకాశం కానీ వుండదు. పరిస్థితుల ఈ స్వరూపమే

స్వయంగా మీరు ఏం చేయాలో తెలుపుతుంది. ప్రస్తుతం మీరు చేయాల్సిన పని ఏమిటంటే మీరు ఈ దేశపు ప్రతి వ్యక్తి వద్దకూ వెళ్ళాలి. అతడికి జీవితపు అసలైన సమస్య విషయమై సావధానపర్చాలి. ఈ దేశపు జనాభా ఒకవేళ 100 కోట్లు ఉంటే దాని అర్థం ఏమిటంటే మీరు 100 కోట్ల పనులు చెయ్యాలి. ఎందుచేతనంటే నేటి ప్రతి మానవుడూ సత్యానికి సుదూరంగా ఏమరుపాటులో ఉన్నాడు. ప్రతి మనిషీ వాస్తవ జ్ఞానార్థుడై ఉన్నాడు. మరణానికి ముందు మనిషికి చాలా పనులు కనిపిస్తాయి. కాని చావు తరువాత మనిషి ఎదుట ఒకే ఒక పని సాక్షాత్కరిస్తుంది. అదేమిటంటే, 'దైవశిక్ష నుండి ఏవిధంగా రక్షింపబడాలి' అని. పరిస్థితి ఇలా ఉన్నప్పుడు దీనికి మించిన మానవత్వపు సేవ మరేముంటుంది. వానికి ఈ అతి ముఖ్యమైన వాస్తవాన్ని తెలిపి మేలుకొల్పడం తప్ప? ఇంకా స్వయంగా విశ్వాసులకు దీనికిమించిన శుభకరమైన విషయమేముంటుంది. వాడ తమ శ్రేష్ఠమైన శక్తిసామర్థ్యాలను ఈ ఒక్క కార్యంలో వెచ్చించడం తప్ప? మనిషి వద్ద చాలా ఎక్కువ సమయమున్నప్పుడు చాలా పనులు ఎన్నుకుంటాడు. కాని ఎప్పుడైతే అతడికి చాలా తక్కువ ఘడియలు మిగిలి ఉంటాయో అప్పుడతడు అత్యంత అవసరం అయిన కార్యాన్నే చేపడతాడు. నిర్ణయాత్మక ఘడియల్లో ఎవరు కూడా అనవసర మైన లేక విలువలేని కార్యాల్లో నిమగ్నమయ్యే తెలివిమాలిన పని చెయ్యరు.

దైవం వైపునకు సందేశమివ్వడం, రాబోయే సంక్లిష్ట దినం గురించి మేల్కొలపడం అనే ఈ కార్యం అన్నింటికంటే గొప్ప విప్లవాత్మకమైన కార్యం. వాస్తవమేమిటంటే దీనికి మించిన మో పెద్ద ఆచరణాత్మకమైన ప్రోగ్రాంను గురించి ఊహించనైనాలేము. ప్రపంచంలో చేపట్టబడుతున్న ఇతర ప్రోగ్రాంలు, వాటి పదజాలాలు, వాటి నినాదాలరీత్యా చూడటానికి చాలా గొప్పవిగా గోచరిస్తాయి. కానీ వాస్తవమేమిటంటే అవన్నీ కూడా అత్యంత అల్పమైనవి, పరిమితమైనవి. వాటి పరిధి మానవ జీవితపు ప్రయాణంలో కొంత దూరమే

తోడుగా వచ్చి అంతం అయిపోతుంది. దానికి భిన్నంగా ఈ దృక్పథం మానవునిలో చివరి వరకు కొనసాగుతూపోతుంది. ఇది పెద్ద సంక్షోభానికి ప్రతికూలంగా గొప్ప ఘనమైన ధర్మపోరాటం (జిహాద్). ఇది సందేశదాతను సంపూర్ణంగా నిమగ్నుణ్ణి చేస్తుంది. ఈ పని ప్రారంభంలో కేవలం ఒక పని మాత్రమే కాని కార్యరంగం లోనికి అడుగిడిన తరువాత అది శాఖోపశాఖలుగా విస్తరిస్తూ వేనవేల పనులుగా మారిపోతుంది.

ఎవరయినా ఒక నిరంకుశ, నియంతృత్వ వ్యవస్థపై పోరాటం మొదలెడితే ఆ రాజవంశీయుల్ని తుదముట్టించడంతోనో, పదవీచ్యుతుల్ని చేయటంతోనో, లేక అధికార బదిలీతోనో వారి పోరాటం ముగుస్తుంది. కాని దైవధర్మ ఉన్నతి కోసం సాగించే పోరాటం అలాంటిది కాదు. ఇది ధరిత్రిపై సంచరించే మానవులందరి హృదయాలను జయించగోరుతుంది, అప్పటి వరకూ కొనసాగుతుంది. సమాజ సంస్కరణ చేసే ముజాహిదీన్లు కొన్ని సంస్థలు మరికొన్ని ఆసుపత్రులు తెరిచిన తరువాత తృప్తిపడిపోతారు. తమ బాధ్యత తీరిపోయిందని అనుకుంటారు. కాని ఈ (ఇస్లామీయ దృక్పథం) దృక్పథం మనోమస్తిష్కాలను మార్చి కొత్తరకం మానవుణ్ణి ఉనికిలోకి తేవాలని వాంఛిస్తుంది. దీనికి మించిన కష్టతరమైన కార్యం మరొకటి ఈ భూమండలం పై లేదు. ఆర్థిక ప్రణాళికలు మూన్నాళ్ళ ప్రాపంచిక జీవితం కొరకు కొన్ని లక్ష్యాలు మానవుని ముందు పెట్టవచ్చు. కానీ ఈ దృక్పథం అంతంలేని జీవితం కొరకు అసంఖ్యాకమైన ఫలితాలను పొందటానికి మనిషిని కార్యశీలిగా ఉంచుతుంది. ప్రతి రెండవ కార్యానికి ఒక ప్రత్యేక రంగం ఉంది. కానీ ఈ కార్యరంగం ఎక్కడ ఉండదో అక్కడ దాని కార్యకర్తలు నిస్సహాయులుగా కనిపిస్తారు. ఉదాహరణకు కమ్యూనిజాన్నే తీసుకోండి. ఎక్కడైతే కార్మికులు, పెట్టుబడిదారుల మధ్య సంఘర్షణలుండవో అక్కడ అది నిస్సహాయమైనదై పోతుంది. విదేశీ దొరలు వెళ్ళిపోవటంతోనే స్వాతంత్ర్యోత్యమం ఆగిపోతుంది.

కానీ ఇస్లామీయ జిహాద్ (ధర్మపోరాటం) ఒక విశాలమైన ఇంకా సర్వతోముఖమైన ధర్మపోరాటం. ఇది ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రతిచోట దాని కొరకు కార్యక్షేత్రం కూడా వుంది.

ఇదే సందేశ కృషి, దైవమార్గంలో చివరివరకూ ఉద్యమించడానికి చేసే కృషి పేరే జిహాద్. అది హదీసులో ధర్మానికి అత్యంత ఉన్నత శిఖరం అని తెలుపబడింది. జిహాద్ అంటే దాని వాస్తవస్థితి రూపేణా ఏమిటంటే, దాసుని కొరకు ఎలాంటి రంగాన్ని సమకూర్చాలంటే అక్కడ అతడు తన సమస్త ప్రయత్నాలు దైవమార్గంలో అర్పించగలగాలి. దాసుడు తన కృషిని చివరి శ్వాస వరకు వెచ్చించటమే జిహాద్ ఊపిరి. తద్వారా దైవం తన కారుణ్యాలను అంతిమ హద్దుల వరకు దాసునిపై కురిపించాలి. జిహాద్ కష్టాలు, కడగండ్ల రంగంలో తాను దైవవిధేయుణ్ణని రుజువు చేస్తుంది. మానవుడు తన బలహీనతలకు సమాధానంగా అడ్డంకుల జాబితాను ప్రదర్శిస్తాడు. కానీ వాస్తవమేమిటంటే ఈ అడ్డంకులే విలువైన అవకాశాలు కూడా. వాటికి ప్రతికూలంగా పోరాడి మీరు మీ ప్రభువును సంతోషపర్చగలుగుతారు. మీరు ఏ వ్యక్తిగత సమస్యల కారణంగా ఇస్లామ్ వైపు పురోగమించటానికి వెనుకంజ వేస్తున్నారో అవి నిజంగా మీ ప్రగతికి సోపానాలు. మీరు వాటిని చూసి ఆగిపోవటానికి కాదు, మీరు వాటిని దాటి ముందుకేగిపోవటానికే. దైవం దృష్టిలో ఆయన ప్రియమైన దాసుడెవడంటే తన కోరికలను ఆయన కొరకు సమాధి చేసేవాడు. తన విశ్రాంతిని ఆయన కొరకు త్యాగం చేసేవాడు. తన కష్టాలను లక్ష్యపెట్టక ఆయన వైపునకు పురోగమించేవాడే దేవుని దృష్టిలో ప్రియతముడు. ప్రపంచంలో ఏ మానవుడి విజయమైనా ప్రపంచాన్ని సంపాదించటంలో లేదు, దానికి బదులుగా దైవమార్గంలో తన సమస్తాన్ని త్యాగం చేయడంలోనే అతని సాఫల్యం ఇమిడివుంది. విశ్వకారుణ్యమూర్తి (స) వారితో ఎవరో ఒకాయన అడిగారు: "అన్నిటికంటే ఉత్తమమైన జిహాద్ ఏది" అని. ఆయన (స) ఇలా సెలవిచ్చారు:

ఒక వ్యక్తి తన శ్రేష్ఠమైన స్వారీని (గుర్రాన్ని) తీసుకొని బయల్దేరాడు. యుద్ధ రంగంలో అతడి గుర్రం హతమైపోయింది. ఇంకా అతడు కూడా స్వయంగా అమరుడైపోయాడు." అంటే అందరికంటే అదృష్టవంతుడు ఎవరంటే, పూర్తిగా అర్పితం అయిపోయి తన ప్రభువు వద్దకు చేరినవాడు. ఎందుకంటే, దైవం తన కారుణ్యాలను అతడిపై కుమ్మరించేస్తాడు.

గౌరవనీయులైన మిత్రులారా!

ఈ సమావేశంలో పాలుపంచుకుంటున్న మీరు దేవునితో చేసిన ప్రమాణాన్ని పునశ్చరణ చేసుకుంటున్నారు. జమాఅత్‌లో చేరిన మొదటి రోజున మీరు ఇచ్చిన మాటకు కట్టుబడి, దానిపై నిలకడగా ఉన్నామని క్రియాత్మకంగా నిరూపిస్తున్నారు. ఇంకా దీనిపై దైవం, ఆయన దూతలు సాక్షులుగా ఉంటారు. ఒకవేళ గడిచిన కాలంలో మీరు మీ వాగ్దానాన్ని పాటించిన వారుగా రుజువైయ్యుంటే, ఒకవేళ మీ పగలు, మీ రాత్రి మీ వాగ్దానంలో పూర్తిగా కృతార్థులయ్యారని సాక్ష్యమిచ్చేటట్లయితే నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఎందుకంటే పునఃప్రమాణానికి అవకాశం లభించడం మీ విషయంలో మీ ప్రభువు తరఫు నుండి శుభ సందేశం. ఇది మీ ప్రయత్న స్వీకృతికి నిదర్శనం. ఒకవేళ మీరు మీ ప్రమాణంలో లోటు చేసినవరైతే ఇలాంటి పరిస్థితిలో, మీరు ఇక్కడికి రావటానికి అనుగ్రహం (అవకాశం) కలిగించటానికి గల కారణం ఏమిటంటే, మీరు చేసిన వాగ్దానపు ప్రాముఖ్యతను గ్రహించాలని మరో అవకాశం ఇవ్వబడింది. ఇంకా ఏవైతే ఇంతకు పూర్వం చేయలేకపోయారో వాటిని ఇకపై చెయ్యగలగటానికి ఇక్కడ సంకల్పించుకొని బయల్దేరాలి.

మీకు తెలుసు కదా! మనం ఏం చేయాలన్నా మన ప్రస్తుత జీవితంలోనే చెయ్యగలమని. అయినా ఈ జీవిత వ్యవధి బహు స్వల్పం. ఎంతో మందిని మనం చూస్తున్నాం. ఒకరోజు రానున్నది మనం వారిని చూడటానికి వారు

ఈ ప్రపంచంలో ఉండరు. మనం మన ఆయుష్షును పూర్తి చేసుకొని మన ప్రభువు వద్దకు వెళ్లి ఉంటాం. మన ప్రస్తుత జీవితం మన మొదటి, అంతిమ క్షణాలు ఈ మధ్యకాలంలోనే మన భవిష్య నిర్మాణం కొరకు ఏమైనా చేసుకోవాలంటే చేసుకోవాలి. ఇంతకుముందు ఇలాంటి ఏ అవకాశం లభించలేదు. ఇకపై కూడా మనిషికి ఇలాంటి అవకాశం లభించదు. మనం ఎలాంటి పరీక్షలో కొనసాగుతున్నామంటే దాని ఫలితం తప్పనిసరిగా రాబోయే ఒకానొక ఫలితాన్ని ఎదుర్కొనబోతున్నాం. దాని తరువాత మరొక తయారీ ఏదీ చేసుకునే అవకాశం మనకు లభించదు. జీవితానికి సంబంధించిన ప్రతి క్షణం దేనినైతే మీరు వ్యయపరుస్తున్నారో బాగా గ్రహించండి. చివరి దశలో అందిమ రూపంలో వ్యయపరుస్తున్నారు. ఎందుకంటే అది తిరిగి వచ్చేది కాదు.

దైవధర్మం మన నుండి మన జీవితాన్ని కోరుతుంది. అది కోరేదేమిటంటే, మనం మన పూర్తి అస్తిత్వాన్ని దానికి అంకితం చేయాలి. మన పగలు, మన రాత్రి పూర్తిగా దానికొరకు అంకితం అయిపోవాలి. మన శక్తికి సంబంధించిన చివరి బొట్టు దాని మార్గంలో వ్యయపర్చాలి. ఎవరైతే త్యాగశీలంతో ముందుకు వస్తారో, మరెవరిలోనయితే సర్వస్వాన్ని అర్పించి ధర్మసేవ చేయాలన్న వజ్ర సంకల్పం ఉందో వారే నిజానికి ధర్మసేవకులు కాగలుగుతారు. ఈ సంకల్ప నిరతి లేనివారు తమ స్వయానికి మాత్రమే సేవ చేసుకోగలరు. దైవధర్మానికి ఇలాంటి వారి అవసరం లేదు.

# ఈ నిర్లిప్తత ఏల?

(జమాఅతె ఇస్లామీ ఉత్తరప్రదేశ్ తూర్పు మండల సమావేశం, జౌన్‌పూర్‌లో 12-11-1961లో చేసిన ఒక ప్రసంగం)

నేటి సమావేధంలో ప్రసంగించాలన్న ఆదేశం నాకు లభించినప్పుడు, నేను మీతో ఏ విషయాన్ని గురించి చర్చించాలి? అని ఆలోచించటం ప్రారంభించాను. ఎందుకంటే ఇది హితబోధ లేక ఖుర్‌ఆన్ పరిభాషలో సత్యంపై, సహనంపై స్థిరంగా ఉండమని బోధించుకునే ఒక సమావేశం కనుక దీనికి సంబంధించిన చాలా విషయాలు నా మస్తిష్కంలో మెదిలాయి. నేను ఇంకా ఆలోచిస్తూనే ఉన్నాను. అకస్మాత్తుగా ఒక ప్రశ్న నా ఆలోచనా పరంపరను భంగపరిచింది.

నువ్వు ఏ విషయాలు చెప్పాలని అనుకుంటున్నావు? అవి వినేవారికేమైనా కొత్త విషయాలా? వారి చెవులు ఈ మాటల్ని మాటిమాటికీ వినలేదా? ఏ మాటలైతే ఇంతకుపూర్వం ఎలాంటి ప్రభావాన్నీ చూపలేకపోయాయో తిరిగి అవే మాటలు మరొకసారి చెప్పినంత మాత్రాన విప్లవం వచ్చేస్తుందా? ఈ ప్రశ్న వచ్చిందే తడవుగా నా సమస్త ఆలోచనలు ఎలా చెదిరిపోయాయంటే అకస్మాత్తుగా గాలివాటు పుల్లాపుడకలు పోగులను ఎగురేసుకుపోయినట్లు అనిపించింది.

ఇక నేను అవాక్కయిపోయాను. 'అసలు ఈ నిర్లిప్తతకు, స్తబ్దతకు కారణం ఏమిటి?" ఈ ప్రశ్న నా ముందు ప్రదక్షిణ చేయడం మొదలైంది. అంతే. ఇక నా దగ్గర మీకు చెప్పటానికి ఏమీ మిగిలి లేదనిపించింది. ఇక నా పరిస్థితి తన ప్రసంగాన్ని పూర్తిచేసిన ఒక వ్యక్తిలా వుంది. అతను తన

శక్తినంతా ఖర్చు అయిపోయినాక చివరిసారిగా సభికులనుద్దేశించి 'విప్లవం వర్ధిల్లాలి' అని నినదించండి అన్నాడు. కానీ ఎదుట కూర్చున్న వేలాదిమందిలో ఏ ఒక్కడూ నోరుమెదపట్లేదు. అతడు మాటిమాటికీ చెబుతున్నాడు 'నినదించండి' అని. కానీ ప్రతి ఒక్కడూ నోటిలో నాలుక లేనివాని మాదిరిగా గుడ్లప్పగించి చూస్తున్నాడే కాని ఉలుకూలేదు పలుకూ లేదు, సరిగ్గా అదే సమయంలో దూరం నుండి ఒక సందడి వినిపించడం మొదలైంది. నాకు ఇమామ్ తిర్మిజీ నుండి మోదలుకొని కాఫ్ బిన్ అయాజ్‌ల వరకూ మానవుల ఒక సంఘం ఒకరినొకరు పిలుచుకుంటున్నారు. "చివరి ప్రవక్త సందేశాన్ని ఆ దేవుని దాసుని వరకూ చేరవేయండి. ఎందుచేతనంటే ఈ సందేశం ద్వారానే అతడి సమస్యకు సమాధానం లభిస్తుంది."

ఒక ఉల్లేఖనం ప్రకారం మహనీయ ముహమ్మద్ (స) ఇలా అన్నారు : "ప్రతి అనుచర సమాజం (ఉమ్మత్) పరీక్షించబడింది. నా అనుచర సమాజం సిరిసంపదల ద్వారా పరీక్షించబడుతుంది." (తిర్మిజీ)

మూలంలో గల పదం 'మాల్' (ధనం) నిజానికి ప్రపంచపు ప్రత్యామ్నాయం. ప్రాపంచిక సమస్త వస్తు సంపదా ధనం ద్వారానే లభిస్తుంది. అందుకే శీఘ్రంగా పొందాలనుకునే మానవుడు దాని వంక చూస్తాడు. ధనం ప్రాపంచిక సామాగ్రికి విలువ లాంటిది.

ఖుర్‌ఆన్‌లో బోధించిన ప్రకారంగా ఈ ప్రపంచమే మానవాళి మార్గ భ్రష్టత్వానికి కారణం అయ్యింది. కానీ తరువాతి కాలాల్లో ఈ వ్యామోహపు ఉపద్రవం ఇంకా తీవ్రస్థాయిలో ప్రపంచ వేదికపై దర్శనమివ్వనుంది. కనుకనే విశ్వకారుణ్యమూర్తి (స) వారు దానిని ప్రత్యేకంగా ముస్లిం సమాజం పాలిట ఒక కఠిన పరీక్షగా పేర్కొన్నారు. ఆదిలో మానవుడు ఏ రుచులు, ఏ భోగాలను గురించి ఊహించనైనా లేకపోయేవాడో అవి ఇప్పుడు శాస్త్ర పరిశోధన ఫలితంగా మానవునికి లభిస్తున్నాయి. అంతేకాదు, పూర్వం ప్రపంచ రంగులూ

హంగులూ వాటి మనసును ఆకర్షించే సరంజామా కేవలం మహారాజుల దర్బార్లలో దర్శనమిచ్చేవి. కాని అవి ఇప్పుడు అందమైన అద్దాల బీరువాలలో, అలంకరించబడిన బజార్లలో దర్శనమిస్తున్నాయి. అవి ఇప్పుడు గుమ్మాలపై, గోడలపై రంగురంగుల, అందమైన వాల్‌పోస్టర్ల రూపంలో దర్శనమిస్తున్నాయి. ఒయ్యారం ఒలకబోస్తున్న భంగిమల్లో అవి బహిరంగంగా దారినపోయే వారిని తమవైపు ఆకర్షిస్తున్నాయి. ప్రపంచం ఇంతకుముందెన్నడూ ఇంత ఆకర్ష వంతంగా లేదనటానికి ఇదొక నిదర్శనం. కనుకనే ప్రపంచం ఇంతకు ముందెన్నడూ మానవుని కొరకు ఇంత పెద్ద ఉపద్రవంగా పరిగణించబడలేదు.

ఇక్కడ నేను ఈ మధ్యకాలంలో వార్తల్లోకెక్కిన ఒక సంఘటనను వివరిస్తాను. కొత్త ఢిల్లీలో భారత అంతర్జాతీయ పారిశ్రామిక వస్తు ప్రదర్శన మహోత్సవంలో అమెరికా తరఫు నుండి ఒక వాయు వాహనం ప్రదర్శించబడింది. దాని ప్రత్యేకత ఏమిటంటే అది భూమిపై కూడా ప్రయాణం చెయ్యగలదు. గంటకు 60 మైళ్ళ వేగంతో గాలిలో కూడా ఎగురగలదు. ఈ అపురూపమైన మోటారు కారును ఒక యువ సన్యాసి చూసిన తరువాత అతడి మదిలో ఓ సందేహం కలిగింది. "నేను సన్యాసి జీవితాన్ని వదిలి భౌతికంగా అభివృద్ధి అవుతున్న ప్రపంచంలో నా మానసిక కోరికలకు ఉపశమనాన్ని వెదకనా!?" కాషాయ దుస్తులలో, చెదిరిన పొడవైన జుత్తుతో కూడిన ఈ భారతీయ యువ సన్యాసి 20 నిమిషాల వరకు ఆ అమెరికన్ మోటారు కారును తదేకంగా తిలకిస్తూ వుండిపోయాడు. దానికి ఎగ్జిబిషన్ అధికారులు భవిష్యత్తులోని కారు అని నామకరణం చేశారు. దాని విషయంలో ఆ సాధువును వివరణ కోరగా ఆయన లోతుగా స్పందిస్తూ "అది నన్ను రెండు లోకాల్లో ఏ లోకాన్ని ఎక్కువ శ్రేష్ఠమైనదిగా భావించాలా! అన్న ఆలోచనలో పడేసింది" అన్నాడు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, నవంబరు 12, 1961)

ఈ భౌతిక సరంజామా ఈనాడు ఏ విధంగా ప్రతి మనిషిని బాహ్యా

రంగులూ, హంగులూ, ఆకర్షణల ద్వారా ప్రభావితుణ్ణి చేసి జీవితపు అసలైన వాస్తవికతను విస్మరింపజేసే ప్రమాదంలో ముంచేసిందో ఈ సంఘటన తెలుపుతుంది. ముహమ్మద్ (స) వారి (ఉమ్మత్) అనుచర సమాజంలోని ప్రజలలో ఎప్పుడైనా ఏదైనా బలహీనత పొడసూపితే దానికి కారణాలను అన్నిటికంటే ముందు ప్రాపంచిక పరీక్షలలో వెదకాలని ఈ హదీసు ఉదహరిస్తుంది. ఈ ఉమ్మత్ పరీక్ష ప్రాపంచిక వ్యామోహమే అయినప్పుడు ఉమ్మత్ చెడులు కూడా దాని ద్వారా సంక్రమించినవే అయివుంటాయి. ఎప్పుడైతే నేను ఈ విధంగా ఆలోచించటం మొదలెట్టానో చివరకు నా ఆలోచన కూడా సరైనదే అని నా మనస్సు తృప్తిపడింది. ప్రాపంచిక వ్యామోహమే అన్నిటికంటే పెద్దరోగం. సత్యధర్మ సందేశమే. మానవుని కొరకు సరైన జీవన విధానమన్న విషయాన్ని అవి ఒప్పుకోనివ్వదు. ఎవడైతే మనిషి ప్రపంచమూ దాని వస్తుసంపద నుండి అతీతంగా ఆలోచిస్తాడో అప్పుడే ఇస్లామ్‌కు సంబంధించిన ఉత్కృష్టమైన వాస్తవాలను పొందగలడు. ఎవడైనా ఇలా ఎదగలేకపోతే సరిగ్గా అలాంటివాడి తలపై సత్యధర్మ శంఖారావం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. కానీ దానిని అతడు అప్పుడు స్వాధీనం చేసుకొనే శక్తిని కోల్పోతాడు. అతడి వద్ద అతడు వినగలిగే చెవులు ఉండవు. అతడు ఆలోచించగలిగే మనస్సు కూడా ఉండదు. మీ సౌభాగ్యం, మీ అభివృద్ధికి సంబంధించిన సమస్త అవకాశాల మీదృష్టి ప్రపంచం పై లగ్నమై ఉన్నంతకాలం మూసివేయబడి ఉంటాయి. మీరు మోమిన్ కావాలన్నా, మీరు సందేశ ప్రదాత కావాలన్నా, మీరు అల్లాహ్ మార్గంలో పోరాటం సలిపేవారుగా రాణించాలన్నా, అన్నిటికంటే ముందు మీరు ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉండే నిగ్రహశక్తి మీలో జనించిందా లేదా అని చూసుకోవాలి. ప్రాపంచిక వ్యామోహం అంటే ఏమిటో తెలుసా? కనిపించే వాటినల్లా జుర్రుకోవాలన్న వ్యామోహం. తద్భిన్నంగా మనిషి 'ఐహిక అనాసక్తత' (జుహ్ద్)ను పుణికిపుచ్చుకోవాలి. ఐహిక లాలస మనిషిని పదార్థ పూజారిగా మార్చివేస్తుంది.

అప్పుడతను ప్రతి విషయాన్ని స్థూల దృష్టితోనే చూస్తాడుగాని విషయాన్ని పరికించి చూడలేదు. అయితే ఐహిక అనాసక్తత (జుహ్ద్)ను అలవరుచుకున్న వ్యక్తి విషయాన్ని నిశితంగా చూస్తాడు. అందలి వాస్తవాన్ని తరచిచూస్తాడు.

## విశ్వకారుణ్యమూర్తి (స) వారి ఉద్బోధ

"ఏ దాసుడైతే ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉంటాడో అల్లాహు తఆలా అతని హృదయంలో 'వివేకాన్ని' (దివ్యజ్ఞానాన్ని) పొందుపరుస్తాడు.

ఇంకా అతడి నోట వివేకవంతమైన వచనాలను జారీచేస్తాడు. ప్రాపంచిక దోషం, దాని వ్యాధి, దాని వైద్యం కూడా తెలుపుతాడు. ఇంకా అతడిని శాంతినిలయం (స్వర్గం) వరకు సురక్షితంగా తీసుకెళతాడు." (బైహఖీ)

పరిత్యాగానికి ప్రతిగా లభించే ప్రతిఫలమే ఈ 'వివేకం'. ఇది దైవం తరఫున లభించే అన్నింటికంటే ఉత్కృష్టమైన ప్రసాదం. దీనినే ఖుర్‌ఆన్‌లో 'ఖైరె కసీర్' అని అభివర్ణించటం జరిగింది. అంటే అన్నింటికన్నా మహాభాగ్యం ఖుర్‌ఆన్ బోధన ద్వారా కూడా ఈ విషయమే అవగాహన అవుతుంది. ఈ వివేకపు నిధి (ఖజానా) ప్రాపంచిక నిధులపైనుంచి దృష్టిని మరల్చుకున్నవానికే లభిస్తుంది. ఎవడైతే ప్రాపంచిక వ్యామోహాల నుండి తన హృదయాన్ని ఖాళీ చేసుకున్నాడో వానికే ఈ నిధి లభిస్తుంది. సూరె బఖరలో అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టమన్న ఆదేశం జారీ చేస్తూ అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అల్లాహ్ తాను కోరిన వారికి దివ్యజ్ఞానం ప్రసాదిస్తాడు. మరి ఎవరికైతే దివ్యజ్ఞానం ప్రసాదించబడిందో వానికి అన్నింటికంటే మహాభాగ్యం ప్రసాదించబడింది." (అల్‌బఖర : 268)

నేను ఈనాటి సమావేశంలో ఇదే ప్రాపంచిక వ్యామోహాల పరిత్యాగానికి చెందిన కొన్ని విషయాలు తెలుపాలనుకుంటున్నాను. ఎందుచేతనంటే నా అధ్యయనమూ అనుభవాల ద్వారా గ్రహించిన విషయం ఏమిటంటే,

ఎవనిలోనైతే ప్రాపంచిక వ్యామోహాల పరిత్యాగ ప్రభావం ప్రవేశించదో, అలాంటి వాడు ధార్మికంగా ఉన్నత వాస్తవాలను ఆఘ్రాణించలేదు. అంతేకాదు, అతడిలో ప్రగాఢమైన ఆచరణాశక్తి కూడా జనించదు. ఎవని పరలోకవాంఛ అతడిని ప్రపంచాన్ని త్యజించేవానిగా చేయలేదో అలాంటి వానికీ, ఖుర్‌ఆన్‌కు మధ్య ఒక తెర అడ్డంగా నిలిచిపోతుంది. అలాంటి వాడు వింటాడు కానీ వినలేదు. వింటాడు కానీ అర్థం చేసుకోలేడు (బనీ ఇస్రాయీల్ : 45,46). ఐహిక అనాసక్తత (ప్రాపంచిక పరిత్యాగం) అంటే ప్రాపంచిక విషయాలపై వ్యామోహం లేకపోవడం. ఇంకా దాని భావం ఏమిటంటే, ప్రపంచం పట్ల అమిత శ్రద్ధాసక్తుల సంబంధాలను త్యజించి, దానితో కేవలం అవసరంమేరకే సంబంధముంచడం. హదీసులో చెప్పబడిన మాటే ఇది. (మోసపుచ్చే చోటుకు దూరంగా ఉండటం) దీని అర్థం, మీరు ప్రాపంచిక వ్యవహారాల నుండి దూరంగా తొలగి ఉండమని కాదు, ఐహిక అనాసక్తత అంటే మానసికంగా సంబంధం కలిగి ఉండకపోవడం, అంతేకాని వ్యవహారాత్మక సంబంధం లేకపోవడం కాదు. దీనినే సుఫ్యాన్ సూరీ (రహ్మ)వారు ఇలా విశ్లేషించారు. ఐహిక అనాసక్తత (జుహ్ద్) పాడైపోయిన దుస్తులూ, సాధారణ ఆహారం కాదు. ఇదొక స్పందన. అది మనస్సులో జనిస్తుంది. బాహ్య రూపాలు అంతర్లీనమై ఉన్న ఆ స్పందనకు సహజసిద్ధమైన అభివ్యక్తి. అంతేకాని వేరొక వాలకం పేరు ఐహిక అనాసక్తత కాదు." ఇలా కూడా అన్వయించుకొనవచ్చు. ఒక వ్యక్తి పూరిపాకలో ఉంటున్నాడు. కానీ అతడి ఆలోచనలు పూర్తిగా ప్రాపంచిక వ్యామోహంతో కూడుకున్నవి కావచ్చు. మరో వ్యక్తి న్యూయార్కులోని 100 అంతస్తుల భవనంలో జీవితం గడుపుతూ ఉంటాడు. అయినప్పటికీ ప్రాపంచిక వ్యామోహం అతడిలో లేశమైనా ఉండకపోవచ్చు.

ఐహిక అనాసక్తత అనే పదం ఏదో కృత్రిమ యోచనకు పెట్టిన పేరు కాదు. కానీ మానవుని విశ్వాసపు స్థితిని వెల్లడి చేసే ఒక స్వాభావిక వ్యక్తీకరణ

ఎప్పుడైతే ఒక వ్యక్తి ఉన్నతమైన వాస్తవాలను గ్రహిస్తాడో అప్పుడు నిమ్నమైన వాస్తవాలు అతడి దృష్టిలో స్వయంగా అల్పమైనవిగా మారిపోతాయి. పారమార్థికమైన విలువల ప్రాధాన్యతల ముందు ప్రాపంచిక విలువలు అప్రధానం అయిపోతాయి. ఎప్పుడైతే మీ మనస్సు దేవుని మాటలు వినటంలో ఏకాగ్రత కలిగివుంటుందో అప్పుడే మీరు ప్రాపంచిక వ్యామోహపు విషయాలు మరిచిపోతూ ఉంటారు. పరలోకపు చింతన మీపై ఆవహించినప్పుడు ప్రాపంచిక దుఃఖం మీకు స్ఫురించదు. రాబోయే శాశ్వత సుఖదుఃఖాల సమస్య మిమ్మల్ని ఎంతగా వేధిస్తుందంటే తాత్కాలిక సుఖదుఃఖాలకు ఏమాత్రం ప్రాధాన్యం ఉండదు. రేపటి జీవితం మిమ్మల్ని ఎలా ఆకర్షితుల్ని చేస్తుదంటే నేటి జీవితపు విషయాలను బొత్తిగా విస్మరిస్తారు. ఉన్నత వాస్తవాల వైపు దృష్టిసారించిన కారణంగా, మీరు ప్రపంచంలోనే లేనట్లు అజ్ఞాత జీవితం గడుపుతున్నట్లు ఉంటారు. మీరు ప్రపంచంలో ఏదైనా సౌఖ్యాన్ని చూసినప్పుడు, పరలోకంలో నా గతి ఏమవుతుందో అనే చింతనలో దుఃఖసాగరంలో మునిగి పోతారు. మీకేదైనా కష్టం బాధిస్తున్నప్పుడు మీ నోటి ద్వారా "ప్రభువా! ప్రాపంచిక సామాన్య కష్టమే ఇలా వుంటే పరలోకపు స్థితి ఎలా ఉంటుందో కదా!' అని వాపోతుంటారు. ప్రాపంచిక సుఖభోగాలు మిమ్మల్ని సంతృప్తిపరచ కూడదు. ప్రాపంచిక బాధలు మీ దృష్టిలో అత్యల్పం అయిపోవాలి. ఎప్పుడైతే మీ పరిస్థితి ఇలా మారిపోతుందో దాని పేరే ఐహిక అనాసక్తత (జుహ్ద్). ఒకసారి విశ్వకారుణ్యమూర్తి ముహమ్మద్(స), హజ్రత్ అబ్దుల్లా ఇబ్నె ఉమర్(ర) వారిని అదిమి పట్టుకొని ఏ హితోపదేశం చేశారో దాని ఒక వాక్యం ఇక్కడ పొందుపరచటం జరిగింది : "నిన్ను నీవు సమాధివారలలో ఒకనిగా లెక్కించుకో." (బుఖారీ)

అంటే సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ మనలను ప్రపంచంలోనికి పంపినది మనం ఇక్కడి ప్రసాదితాలలో మునిగిపోవటానికికాదు. ఇంకా ఇక్కడే

ఉండిపోయి మన మనోవాంఛలను తీర్చుకోవటానికి కూడా కాదు! అందుకు భిన్నంగా మనలో ఎవడు తన కోరికలను, కాంక్షలను సమాధి చేస్తాడో చూడ దలిచాడాయన.

పైన తెలుపబడిన వివరణ ద్వారా స్వయంగా ఈ మాట రుజువై పోయింది. ఐహిక అనాసక్తత అంటే కేవలం ప్రాపంచిక వ్యాపకాల నుండి రక్షింపబడటం మాత్రమే కాదు. నిజానికి అదొక నిష్ఠతో కూడిన పద్ధతి. దీని ప్రకారం మానవుడు అనేక ధర్మసమ్మతమైన విషయాలను కూడా త్యజించ వలసిన స్థితి అది. నిశ్చయంగా అల్లాహుతఅలా ఏ విషయాలైతే నిషేధించాడో అవి మాత్రమే నిషిద్ధాలు. మరి ఏ విషయాలనైతే అనుమతించాడో అవే ఆమోదయోగ్యమైన విషయాలు. ఈ విషయాల్లో ఏ మానవుడూ అందులో వెంట్రుకవాసి కూడా మార్పులూ చేర్పులూ చేసే హక్కు కలిగి లేడు. అయితే ధర్మశాస్త్ర నిబంధనల హద్దులు మన క్రమ వికాసంలో అంతిమ హద్దులు కావు. ఒక విషయాలను శిరసావహిస్తే సరిపోతుంది. కానీ విశ్వాసపు ఉత్కృష్ఠ దశలను అధిగమించటానికి శాసనాలు కాదు, త్యాగం కావాలి. ఒకవేళ మీరు అల్లాహ్ మార్గాన్ని అధిరోహించే అర్హత పొందాలనుకుంటే మీ నిద్ర, మీ విశ్రాంతి, మీ రుచులూ అన్నింటినీ త్యాగం చేయాల్సి ఉంటుంది. అభిరుచులు, అలవాట్లను శాశ్వతంగా వదులుకోవాలి. నిజానికి ఇవన్నీ మీ కొరకు అభిలషణీయాలే. ఇంకా అందులో ఏ వస్తువూ ధర్మశాస్త్రం ద్వారా నిషేధించబడలేదు. ఇది నిజం, ఇతర మార్గాల మాదిరిగానే ఇస్లామ్ మార్గంలో కూడా శాస్త్ర ఆదేశాలను మించి పనిచేసే వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. సువిశాలమైన ఈ ప్రపంచంలో తన కొరకు ధర్మసమ్మతమై ఉన్న వస్తువుల పైనే అతడు దృష్టిని నిలిపి ఉంచాడు. అహోరాత్రులు ఒకే ఆలోచన అతన్ని వెంటాడుతూ ఉంటుంది – ఒకానొక పెద్ద పరీక్షను నేను ఎదుర్కోవలసి ఉంది. ఆ పరీక్ష కోసం సర్వ సన్నాహాలతో హాజరు కావలసి

వుంది. సాధారణ తయారీ సరిపోదు అని సతమతమవుతూ ఉంటాడు. ఇలాంటి వ్యక్తి ప్రపంచంలో తన కోసం ధర్మసమ్మతం (హలాల్) చేయబడివున్న ఎన్నో వస్తువులను అనుభవించలేడు. ఈ సందర్భంగా ప్రవక్త (స) ఉపదేశం ఇలా వుంది : ఏ వ్యక్తి అయినా అభ్యంతరకర విసయాలతోపాటు అభ్యంతరం లేని విషయాలను కూడా వదిలి పెట్టనంతవరకూ దైవభీతి పరాయణుల శ్రేణిలో చేరలేడు (తిర్మిజి, ఇబ్నెమాజా). ఈ 'వదిలిపెట్టడం' అనేది రెండు పరిస్థితులకు వర్తిస్తుంఇ. 1)స్వతహాగా అనుమానాస్పద వస్తువును వదిలివేయటం. 2) స్వతఃసిద్ధంగా ఆ వస్తువు అనుమానాస్పదం కాకపోయినా, దాన్ని గ్రహించిన మనిషి దుష్పరిణామాన్ని చవిచూడవలసి వుంటుందన్న భయంతో వదిలిపెట్టడం.

మొదటి వస్తువు నిషిద్ధం (హరామ్) అని రూఢీ కాకపోయినా అది హలాల్ (ధర్మసమ్మతం) అయి వుంటుందన్న విషయంలో కూడా పూర్తిగా సంతృప్తి కలిగి ఉండడు. కనుక మనిషి జాగ్రత్తపడటం మంచిదనే ఉద్దేశ్యంతో దానిని త్యజిస్తాడు. రెండవ సందర్భపు విషయంలో సంబంధిత వస్తువు అసలు పూర్తిగా ధర్మసమ్మతమైనదే కాని చెడు ఫలితాన్నిస్తుంది అనే అనుమానంతో దాన్ని వదిలేయడం. ఉదాహరణకు: ప్రాపంచిక సుఖభోగాలు, అయితే అవి స్వయంగా అభిలషణీయమైనవే కాని దూరదృష్టి గల ఒక మోమిన్, కేవలం అందులోపడితే తన మనస్సు లావెక్కిపోతుందనే భయంతో దాని నుండి తనను రక్షించుకుంటాడు. దానిలో పడి తానూ తన కుటుంబీకులూ కుహానా ప్రతిష్ఠలలో మునిఇపోయి ప్రాపంచిక సుసంపన్న జీవితమే 'సాఫల్య జీవిత'మనే వక్రభావానికి లోనై పరలోకంలో విజయంపొందే చింతనకు మానసికంగా దూరమైపోతామేమోనన్న భయం కొద్దీ జాగ్రత్తపడతాడు.

ప్రాపంచిక వ్యామోహాలను త్యజిస్తే ఎలాంటి మానవుడు తయారు కాగలుగుతాడు. అతడు ఉన్నత శిఖరాలను ఎలా అధిరోహించగలుగుతాడు

అనే విషయానికి సంబంధించిన కోణాలు అనేకమున్నాయి. ఇప్పటికి నేను ఇక్కడ కొన్ని ముఖ్యమైన విషయాలు మాత్రమే ప్రస్తావిస్తాను.

1. ప్రాపంచిక వ్యామోహాలను త్యజించటం ద్వారా లభించే విషయాలేమిటంటే, వాటిలో మొదటిది మానసిక ఏకాగ్రత, ప్రపంచంతో మీ సంబంధం ఎంత ఎక్కువగా ఉంటుందో అంతే ఎక్కువగా మీ ఆలోచనలు చెదిరిపోతాయి. ఈ సంబంధం తగ్గుతూ పోయేకొలది మీ ఆలోచనలను సమీకరించటంలో మీరు సఫలీకృతులు కాగలుగుతారు. 'యదార్థం' అనేది ఒక అత్యంత సూక్ష్మమైన విషయం. కనుక దానిని స్వాధీనం చేసుకునేందుకు అసాధారణమైన మానసిక ఏకాగ్రత అవసరం. ఏ మానవుడైతే తన ఆలోచనలను విబిన్న విషయాలలో విస్తరింపజేస్తాడో అలాంటి వాడు ఎంతమాత్రం ఉన్నత వాస్తవాల జ్ఞానం కలిగివుండలేడు. సైన్సు చరిత్రలో గొప్ప పేరు 'న్యూటన్'కు ఉంది. అతడు తన తరువాత ఏ ఘనతనైతే మిగిల్చి ఉంచాడో దాని అసలైన రహస్యం అతడి మానసిక ఏకాగ్రతే. అతడు తన బాల్యంలో Woolgatherer అని పిలువబడేవాడు. అంటే దేన్నో పోగొట్టుకున్నవాడు అని అర్థం. ప్రజలు అతడిలో ఉన్న ఈ మానసిక ఏకాగ్రతను న్యూటన్ మానసిక బలహీనత అనుకొనేవారు. కానీ, ఈ ఏకాగ్రత వల్లనే అతను ఆ స్థితికి లోనై ఉండేవాడని ప్రపంచానికి తరువాత తెలిసింది. అతడి ఈ విశేష గుణం కారణంగానే చాలా తొందరగా సమస్యల లోతుల్లోకి వెళ్ళిపోయేవాడు. ఇతరులు నెలల తరబడి పరిష్కరించలేని అత్యంత సంక్లిష్ట సమస్యలను ఇతడు గంటలలోనే సునాయాసంగా పరిష్కరించేవాడు. ఒకవేళ మీరు అతని గది లోనికి వెళ్ళి చూస్తే మీ ముందు పుస్తకాలు కాగితాలతో క్రమశిక్షణ లేని అస్తవ్యస్త ప్రపంచం ఒకటి ఎదురవుతుంది. అక్కడ ఎలాంటి సదుపాయంలేని, ఏ ప్రణాళికా, ఏ పథకమూ లేకుండా ఒక విగ్రహాన్ని తెచ్చి ఆ చెత్త కాగితాల పోగులో విసిరివేసినట్లు ఒక వ్యక్తి కూర్చునో లేక నిలబడో

మీకు దర్శనమిస్తాడు. ప్రఖ్యాత శాస్త్రవేత్త Edmund Hally పేరు మీద ఒక తోకచుక్క (Hally Comet) ఉంది కూడా. Hally అతను తోక చుక్కనైతే కనిపెట్టేశాడు కాని దాని కక్ష్యను లెక్కపెట్టే విషయంలో విశ్వప్రయత్నం చేసినా విఫలం అయిపోయాడు. ఈ విషయలో సహాయం కొరకు అతడు న్యూటన్ దగ్గరకు వెళ్ళాడు. అక్కడ చిందరవందరగా ఉన్న జుత్తు గల ఈ ఆసామి (న్యూటన్0 దీనిని ముందే పరిష్కరించేశాడని విని Hallyకు చాలా ఆశ్చర్యం వేసింది. అతను దాని లెక్క చూడాలనుకున్నాడు కాని ఇది న్యూటన్ గది కదా! ఎంత ప్రయత్నం చేసినా చింతరవందరగా ఉన్న కాగితాల గుట్టలో సదరు కాగితం లభించలేదు. న్యూటన్ వెంటనే ఒక తెల్లకాగితం తీసుకున్నాడు. అత్యంత సంక్లిష్టమైన గణిత శాస్త్రానికి సంబంధించిన సమస్యను రెండవసారి పరిష్కరించి వెంటనే హేలీ ముందు పెట్టేశాడు. హేలీ ఈ ఘటనకు చాలా ప్రభావితుడయ్యాడు. న్యూటన్ వ్రాసిన Principia అప్పటివరకూ అతడి డెస్క్‌లోని ఒక మూల చిత్తు కాగితాల మాదిరిగా ఉంచబడివుంది. ఇలాంటి విలువైన మేధస్సు నుండి జాలువారిన పరిశోధన ఊరికే ఉండరాదని భావించి అతడు తన సొంత ఖర్చుతో ప్రచురింపజేయాలని నిర్ణయించాడు. ఈ విధంగా న్యూటన్‌కు చెందిన ఈ గ్రంథం మొట్టమొదటిసారిగా ప్రపంచం వెలుగుచూసింది.

న్యూటన్ అనే వ్యక్తి భౌతిక ప్రపంచపు కొన్ని వాస్తవాలను తెలుసుకోగోరాడు. దానికొరకు అతడు ఏకాగ్రతను పొందాల్సి వచ్చింది. ఆ సందర్భంలో అతడు తన ఆహారాన్ని, నిద్రను, తన విశ్రాంతిన, తన కోరికలను, తన అలవాట్లను సమస్తాన్ని మరచిపోయాడు. అలాంటప్పుడు, మీరు భౌతికతకు అతీతం అయిన ఊర్ధ్వజగత్తు వాస్తవాల దృక్పథాన్ని మనసులలో జొప్పించాలని ప్రయత్నిస్తున్నారు. అలాంటి విషయాన్ని మానసిక ఏకాగ్రత లేకుండా ఏ విధంగా సాధించగలరు? ఆకాశంలో ప్రకాశమానమైన నక్షత్రాలు ఎలా దర్శనమిస్తున్నాయో వాటి కదలికల ధర్మాన్ని చేజిక్కించుకోవటానికి న్యూటన్‌కు

ఈ విధమైన ఆలోచనల్లో మునిగి తేలవలసి వచ్చిందే. అతడు తనంత తానే భూమిపైనుంచి లేచి ఎక్కడైతే ఈ కాంతివంతమైన నక్షత్రాలు కదలాడు తున్నాయో అదే శూన్యంలోనికి చొచ్చుకొని పోవలసివచ్చింది. మరి ఈ ధార్మిక వాస్తవాలు ఆ నక్షత్ర మందలాలకంటే దూరం కాదా? అవి మిణుకుమిణుకు మని కనిపించే రూపంలో కూడా కళ్ళకు కనిపించవే! వాటిని సాధించగలం? ఒకవేళ మీరునిజంగానే ఆయన్ని కోరుతుంటే మీరు ఆయన్ని చూస్తూఉన్నట్లు దైవారాధన చెయ్యండి. ఒకవేళ మీరు తీర్పుదినం, స్వర్గం, నరకాల దృశ్యాలు ఎల్లప్పుడూ మీ సమక్షంలో కదలాడుతూ ఉండాలని కోరిక కలిగివుంటే మీరు ఎక్కడ ఉన్నా, ఇంకా ఏం చేస్తూ ఉన్నా ప్రతి సందర్భంలోనూ మీ హృదయం విస్తృత దైవధ్యానంతో ప్రఫుల్లమైపోవాలి. ఒకవేళ మీరు మీలో హృదయాన్ని ద్రవింపజేసే, నేత్రాలు అశ్రుపూరితాలయ్యే దృఢమైన నమ్మకాన్ని, అద్భుతమైన మొరను చూడాలని అనుకుంటే మీరు హదీసు పరిభాషలో మీ దృష్టిని ఒకే లక్ష్యంపై కేంద్రీకృతం చెయ్యాలి. అర్జునుని ప్రఖ్యాత గాధ మాదిరిగా మీకు చెట్టు, పక్షి, ఆకులూ కాయలూ కనపించరాదు. దానికి బదులుగా మీకు ఒకే వస్తువు కనిపించాలి. అది లక్ష్యానికి చెందిన ఎడమ కన్ను.

ఎప్పుడైతే ఈ విధంగా మానసికంగా ప్రాపంచిక విషయాల పట్ల అనాసక్తతను మీలో జనింపజేస్తారో అప్పుడు అలవాట్లు, వ్యసనాలు మిమ్మల్ని విధిలేక వదలివేస్తాయి. రుచులు, సుఖభోగాల ఆలోచనలు అణగారిపోతాయి. చింతనా ధ్యానాలకు సంబంధించిన అధికారం శారీరక అవసరాలను అజమాయిషి చేస్తుంది. పిచ్చాపాటి కబుర్లు చెప్పటం, వేళాకోళం చేయటం వంటివి మీలో తగ్గుముఖం పడతాయి. ఆత్మయోగ సంబంధమైన ఊర్ధ్వలోకాన్ని పొందే ప్రయత్నంలో మీరు భౌతిక లోకానికి దూరమవుతూ కనిపిస్తారు. ఆ సమయంలో మిమ్మల్ని ప్రజలు పిచ్చివాడైపోయాడనే అవకాశం వుంది, అయితే

మీరప్పుడు కలవరం చెందకండి. ఎందుకంటే ఆ స్థితికి ఇదే సరైన కితాబు. ఒకానొకలక్ష్యంతో గమనం సాగిస్తున్న మనిషికి ప్రపంచంఇచ్చే కితాబు ఇదే.

2. ఐహిక అనాసక్తత ద్వారా లభించే రెండవ విషయం ఆత్మ మనోజ్ఞత. మానవుడు భౌతిక ప్రపంచంలో ఎంత ఎక్కువగా నిమగ్నుడై ఉంటాడో అతడి ఆత్మలో అంతే మాలిన్యం పోగవుతుంది. ఎంతవరకైతే అతడు దాని నుండి దూరంగా తొలగుతూపోతాడో అంతే ఎక్కువగా అతడి ఆత్మ పవిత్రత కలిగి కుదుటపడుతూ ఉంటుంది. నేను సన్యానత్వపు ప్రచారం చేస్తున్నానని మాత్రం అపోహ పడకండి. సన్యాసత్వం అంటే మనిషి తనను తాను ప్రపంచం నుండి వేరైపోవటం. ఈ సన్యాసత్వపు లక్ష్యంలో ఒకవేళ ఎవరైనా ఆత్మాహుతి చేసుకుంటే అది కూడా సన్యాసత్వపు సిద్ధాంతానికి అనుగుణం అయిన ధర్మమే. దీనికి భిన్నంగా ఐహిక అనాసక్తత గల మనిషి సంపూర్ణంగా ఈ ప్రపంచంలోనే ఉంటాడు. కాని దాని నుండి అతడు నిరపేక్షాపరుడైపోతాడు. అతడు ప్రపం చంలో ఉంటూనే మానసికంగా దాని పట్ల వ్యామోహాన్ని నియంత్రించు కుంటాడు. మోమిన్ కూడా యదార్థానికి సన్యాసే. కాని అతని సన్యాసత్వం మానసికమయ్యింది మాత్రమే కాని ఇతర మతాలు శారీరక సన్యాసత్వంలో నమ్మకం ఉంచుతాయి.

'అల్లాహుతఆలా ఎవరి గుండెలోనూ రెండు హృదయాలు ఉంచలేదు.' దాని అర్థం ఏమిటంటే, మానవుని ఆలోచనలు ఏదో ఒకదానిపై ఎక్కువ మక్కువ కలిగి ఉంటాయి. అవి ఒకేసారి రెండు మార్గాలలో పరిభ్రమించలేవు. ఒకవేళ మీరు ప్రపంచమూ, దాని వస్తు సంపదపై ఎక్కువ మక్కువ చూపే టట్లయితే పరలోకపు ఆలోచన మీలో బలహీన పడిపోతూ వుంటుంది. ఒకవేళ మీరు పరలోక ధ్యాసలో మునిగిపోతే తప్పనిసరిగా ప్రపంచం విషయంలో మీరు అనాసక్తత చూపక తప్పదు. ఇది అనివార్య పరిణామం. ఎవరైనా

ప్రాపంచిక ప్రమాణాలకు ప్రాధాన్యతనిస్తున్నాడంటే అతను ఖచ్చితంగా పారలౌకిక ప్రమాణాలను అణగద్రొక్కుతున్నాడన్నమాట! 'అభిరుచి' విషయంలో కొందరు ఎంత సెన్సిటివ్‌గా ఉంటారంటే, వారు తినే ఆహారపు ప్లేటులో ఈగపడితే దానిని ఇక తినటానికి ఇష్టపడరు. మరో పక్క వారి ఇస్లామ్‌లో అనేకమైన ఈగలు పడి కుళ్ళిపోతూ ఉన్నా దాని దుర్వాసన వీరికి పట్టదు. దానికి కారణం ప్రాపంచిక వ్యామోహం పట్ల మనిషి జ్ఞానేంద్రియాలు సెన్సెటివ్‌గా ఉన్నాయి. కాని పారలౌకిక విషయాలపట్ల మాత్రం స్తబ్దతకు లోనైనాయి. పైగా అతనిలో ఒకలాంటి నిర్లిప్తత తిష్ఠ వేస్తుంది.

మీ శరీరాన్ని లావెక్కించే ఈ ప్రపంచం మీ ఆత్మకు ప్రాణాంతక మయ్యింది. మీరు ఒకవేళ దానిలో రుచులను అన్వేషించ ప్రయత్నిస్తే, ఒకవేళ దాని ఉపరితల బహిరంగ వస్తు సంపద మిమ్మల్ని దానివైపునకు ఆకర్షిస్తే అది మీ నుండి మీకు చెందిన అన్నిటికంటే విలువైన రత్నాన్ని దోచుకుంటుంది. ఆ తరువాత మీలోని సున్నిత భావాలు నిర్జీవమైపోతాయి. పరమార్థాలను గ్రహించగలిగే మీలోని లలిత లావణ్య తెలివితేటలు అణగారిపోతాయి. అవి వికసించలేవు. తత్కారణంగా మానవుడు సమస్త అడ్డంకులను దాటి వాస్తవాల దర్శనం చేయగలడు. ఎవరిలోనైతే ఈ ప్రాపంచిక వ్యామోహం వైదొలగలేదో వానిలో ఎలాంటి వాస్తవాన్నైనా అర్థం చేసుకుని, అంగీకరించే సామర్థ్యమే జనించదు. యదార్థం ఏమిటంటే, ఇలాంటి మూఢ మనస్సులలో వివేకపు నిధి నిలువ వుండదు. ఏ భూమిలోనైతే గ్రాహ్య శక్తి ఉండదొ౦ఎఓ, అది ఎలా విత్తనాన్ని స్వీకరించగలుగుతుంది? దానిలో వేయబడిన విత్తం ఎలా దినదిన ప్రవర్థమానం అయి మొక్కగాను, చెట్టుగాను కాగలదు? గుర్తుంచుకోండి. వాస్తవం ఒక భౌతికాతీతమైన విషయం. కనుక ఏ ఆత్మ అయితే ప్రాపంచిక వ్యామోహాలలో చిక్కుకుపోయిందో అలాంటి ఆత్మ తెరచాటును తొలగించుకుని

వాస్తవాన్ని దర్శించలేదు. దాని దర్శనం ఎల్లప్పుడూ మందగించిన దర్శనమే అవుతుంది. అందులో వాస్తవానికి సంబంధించిన కొన్ని నీడలు మాత్రమే దర్శనమిస్తాయి. మరికొన్ని కోణాలు కనుమరుగైపోతాయి.

ఆత్మకు సబంధించిన రమణీయతా మాలిన్యాలు ఏదో వైరాగ్యానికి సంబంధించిన నిగూఢ విషయం కాదు. ఇదొక సామాన్యమైన వాస్తవం. దీనిని ప్రతి వ్యక్తి సూక్ష్మ పరిశీలనతో గ్రహించగలడు. మీ విజ్ఞాన వివేకాలతో కూడిన మీ అస్తిత్వం వేరెవరి ప్రేమలోనో చిక్కుకుపోయింది. లేదా అది తనంతట తాను మిగిలిన సమస్త సమస్యల బంధనాల నుండి పూర్తిగా విశృంఖలం అయిపోయి వుంది.

ఎండాకాలంలో ఒకవేళ మస్జిద్‌లో ఫ్యాన్‌లు నడిపి ఆ ఫ్యాన్ గాలి కింద నమాజ్ చేస్తే అది ఎవరికీ అభ్యంతరకర విషయం కాకపోవచ్చు. దానినెవరూ ధర్మవిరుద్ధం అనరు. కానీ ఒకవేళ మనసు అల్లాహ్ స్మరణతో ఖాళీ అయిపోతే, మస్జిద్‌లో నమాజ్ కొరకు వచ్చేవారు ఫ్యాన్ క్రిందనే స్థలం ఆక్రమించాలని పోటీపడుతూ ఉంటారు. నమాజ్ జరుగుతున్నప్పుడు మధ్యలో ఒకవేళ కరెంటు ఆగిపోయిన కారణంగా ఫ్యాన్‌లు ఆగిపోతే సలామ్ చెప్పిన వెంటనే ప్రతివ్యక్తి దృష్టి సీలింగ్ ఫ్యాన్‌పైన ఉంటుంది. నమాజ్ పూర్తయిన తరువాత కరెంటు కొరతపై చర్చ మొదలవుతుంది. దానిపై ప్రజలు తమ తమ ఉద్రేకాలు, భోగట్టాలు ప్రదర్శిస్తారు. అంటే మీ సౌఖ్య ప్రియత్వం మీ ఆత్మలను కలుషితం చేసిందనే విషయానికి ఇది తార్కాణం. స్పష్టమైన విషయం ఏమిటంటే, ఇలాంటి వ్యక్తిత్వం కలవారు అలాంటి అన్ని సుఖాలకంటే అత్యంత సుఖ వంతం, అన్ని మాధుర్యాలకంటే అత్యంత మాధుర్యం కల ఆ నమాజ్ చేయ లేరు. వాస్తవానికి నమాజ్ ఎంత మధురమైన ఆరాధనంటే అంతులో లీనమై పోయినమానవుడు పరిసరాలతో పరిచయం లేనివాడైపోతాడు.ఎప్పుడైతే ఈ

స్థితికి ఎదుగుతాడో అప్పుడతడికి తన ప్రపంచం నుండి ప్రయాణమై దేవుని రాజ్యంలో ప్రవేశించినట్లనిపిస్తుంది.

నాకు పదే పదే అనుభవంలోకి వచ్చిన విషయం – ఒక వ్యక్తి తన అభిరుచులు,అలవాట్ల విషయంలో చాలా సీరియస్‌గా ఉంటాడు. అతడు తన శారీరక అవసరాల విషయంలో ఏ విధమైన మినహాయింపునూ భరించలేడు. కాని దైవంతో, పరలోకంతో ముడిపడివున్న విషయంలో మాత్రం ఉపేక్షను కనబరుస్తాడు. తన జీవితాన్ని తీర్చిదిద్దే ఆధ్యాత్మిక విషయాలను ఏమాత్రం పట్టించుకోడు. అంటే ఆ విషయాలకు అతను ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నమాట. అతడి ముందు మీరు ఖురాన్, హదీసుల వాస్తవ ఉపదేశాలను పెట్టినప్పటికీ అతడు పైపై సమాధానాలు చెప్పి విషయాన్ని దాటవేసేవాడు. మీరు అవాక్కైపోయి 'నేను మరోసారి అతడికి సమాధానం చెప్పనా వద్దా' అనే ఆలోచనలో పడిపోతారు. అసలు దీనికి కారణం ఏమిటంటే, మనిషి తన స్థాయిని ఏమాత్రం పెంచుకోలేకపోయాడు. అతని పరలోక విశ్వాసం అతని ఆత్మలోగల ప్రాపంచిక కళంకాన్ని ప్రక్షాళన చేయలేకపోయింది. దీన్నిబట్టి తెలిసిన విషయమేమిటంటే, ఇలాంటి వ్యక్తి జ్ఞానం ఇలాంటి తప్పించుకు తిరిగే విషయాలలోనే ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఆచరణ రీత్యా ముందు అతడెక్కడ పడివున్నాడో, అక్కడే ఉన్నాడు. ఏ ప్రపంచం నుండి అతడు దూరంగా ఉన్నాడో అక్కడికి నేటి వరకూ అతడు చేరనేలేదు. అలాంటప్పుడు వాటి వాస్తవాలను తానెలా ఆకళింపు చేసుకోగలుగుతాడు?

ఒకవేళ మీరు కొంతమంది వ్యక్తులతో కలిసి కూర్చుని ఉండగా మీ ఏకైక పుత్రుడు మరణించాడని మీకు టెలిగ్రాం వచ్చిందనుకోండి – అక్కడ కూర్చున్న మిగతా వ్యక్తులు ఇంతకుముందు ఎలా ఉన్నారో ఇప్పుడు కూడా అలాగే ఉంటారు. కానీ మీరు మాత్రం ఆందోళన పడిపోతూ ఉంటారు. మీ

పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. దానికి కారణం, ఏ వ్యక్తి విషయంలో టెలిగ్రాం వచ్చిందో ఆ వార్త వినటానికి ముందునుండే మీ హృదయం వేచి వుంది. కనుకనే ఆ వార్త మీ హృదయంలో సరాసరి చొచ్చుకుపోయింది. దానికి బదులుగా మిలిగినవారి హృదయాల్లోకి ఈ వార్త చొరబడటానికి దారి దొరకలేదు. ఎందుకంటే వారి హృదయాలు ఇతరుల ప్రేమతో ముందుగానే నిండిపోయి ఉన్నాయి. అదే విధంగా ఖురాన్ పారాయణం జరుగుతూ ఉన్నప్పుడు, వివేక వచనాలు వినిపింపబడినప్పుడు, ఎవరి హృదయ కవాటాలైతే వాటి కొరకు తెరిచి ఉంచబడ్డాయో, వాటి శబ్దాలు అలాంటి వారి హృదయాలను తట్టుతాయి. ఎవడైతే తన అంతరాత్మను ఇతర ఆరాధనల గోదాముగా చేసి ఉంచాడో వానిపై ఎలాంటి ప్రకటనా ప్రభావితం చెయ్యలేదు. అలాంటి వ్యక్తి హృదయం మహావిపత్తు వచ్చిపడినప్పుడు వచ్చే శబ్దాన్ని మాత్రమే వినగలుగుతుంది.

ఐహిక అనాసక్తత (ధర్మనిష్ఠ) ద్వారా లభించే మూడవ ప్రయోజనం ఏమిటంటే, అది మీ జీవితావసరాలను తగ్గిస్తుంది. ఆశయం పట్ల నిబద్ధత గల మనిషి సహజంగా 'వ్యాఘాతానికి' లోనై ఉంటాడు. ఒకవైపు అతనిముందు సుదీర్ఘమైన భౌతికావసరాల లిస్టు ఉంటుంది. మరోవైపు అతని ఉన్నతాశయం ఉంటుంది. సర్వస్వాన్ని తన కోసమే ధారబోయమని అది కోరుతూ ఉంటుంది. ఈ 'వ్యాఘాతాన్ని', వైరుధ్యాన్ని మనం పూర్తిగా అణచలేము. తెలివైన పని ఏమిటంటే, మనం ఈ విషయంలో వ్యాఘాతాన్ని తగ్గించడానికి ప్రయత్నిం చాలి. ప్రపంచంలో ఘనకార్యాలు చేసిన వారంతా తమ లక్ష్యసాధన కొరకు తమ జీవితావసరాలను సాధ్యమైనంత వరకూ తగ్గించుకున్నారు. మీ ముందు కూడా ఒక ఉన్నతమైన లక్ష్యం ఉంది. మీరు ప్రపంచం ముందు సత్యధర్మ సాక్ష్యం ఇవ్వవలసి వుంది. కనుక దానిని కడవరకూ చేరవేయాలని అనుకుంటే

మీరు కూడా ఇదే సూత్రాన్ని పాటించాల్సి ఉంటుంది. న్యూటన్ మాదిరిగా మిమ్మల్ని వివాహం చేసుకోవద్దని నేను ఎంతమాత్రం అనను. కానీ నేను తప్పక న్యూటన్‌లా మీరు కూడా సిగరెట్ కల్చడం మానివేయండని మాత్రం అంటాను. ఎందుకంటే వివాహం ఒక ప్రకృతి సిద్ధమైన అవసరం. ఒక ధర్మబద్ధమైన అవసరం. కాగా; పొగపీల్చడం అదనంగా కృత్రిమ అవసరాన్ని కల్పించటం.

జీవితావసరాలను తగ్గించుకునే ఈ విధానం మీ జీవితాశయంలో మిమ్మల్ని ఎక్కువగా పాలుపంచుకోవటానికి అవకాశం కల్పిస్తుంది. మీ భౌతికా వసరాల జాబితా ఎంత సంక్షిప్తంగా ఉంటుందో అంతే మీరు మీ లక్ష్యసాధన కొరకు ఎక్కువగా తీరిక కలిగి ఉంటారనే విషయం సుస్పష్టం. గగన యాత్రికు డొకడు రాకెట్టులో కూర్చుని నిమిషానికి 300 మైళ్ళ వేగంతో ఎగురుతాడు. కానీ అతడు ఆ ప్రయాణంలో ఎలాంటి బరువైన ఉడుపులు ధరించి, ఇంకా విభిన్న రకాల సాంకేతిక పరికరాలతో తయారవుతాడంటే ఒకవేళ అతడు వాటిని తన శరీరంపై మోపుకొని భూమిపై కాలినగక వెళ్ళాలంటే అతడు కొన్ని మైళ్ళు కూడా వాటిని ఈడ్చుకుంటూ వెళ్లటం కష్టం అయిపోతుంది. అదేవిధంగా మీరు ఒకవేళ మీ జీవితానికి కావలసిన ముఖ్యమైన అవసరాలతో పాటు ఇంకా అనేక అవసరాలను మోసే అలవాటు చేసుకున్నారు. కనుక వాటిని తీసుకొని మీరు భేమిపై సంచరించలేరు. ఎప్పటివరకైతే ఈ అవసరాలు మీ చుట్టూ చేరి ఉంటాయో అప్పటివరకూ మీరు ఉల్లాసంగా కనిపిస్తారు. కానీ ఎప్పుడైతే ఈ అవసరాలు తోక ముడుచుకుంటాయో అప్పుడే మీరు నిస్సహాయులుగా కనిపిస్తారు. ఆ సమయంలో మీ పరిస్థితి ఎలా ఉంటుందంటే మొగలాయి పరిపాలకుల చివరి కాలపు చక్రవర్తుల సంతతి పల్లకీలో స్వారీ చేయడం అలవాటుపడిన కారణంగా దండయాత్రలు సంభవించినప్పుడు

పరుగెత్తలేకపోయారు. అప్పుడు వారి శత్రువులు రాచమహలులో చొరబడి వారి పక్కలపైననే వారిని హతమార్చారు.

జీవితావసరాలను కుదించుకోవడం వలన కలిగే మరో ప్రయోజనం ఏమిటంటే, మీలో నిరాడంబరత, చిత్తశుద్ధి పెంపొందుతాయి. ఇస్లాం దృష్ట్యా ఇది ఎంతో విలువైనది. ఒకవేళ మీరు 1000 మైళ్ళ దూరం నుండి ఇక్కడికి వచ్చి ప్రసంగం చేయాల్సి ఉందనుకోండి; నేను ప్రత్యేక వాహనంలో ప్రయాణమై రావాల్సి ఉంటుందని మీరు అనవచ్చు. ఎందుకంటే, నేను అసలు అక్కడికి వచ్చినప్పుడు ఫ్రెష్‌గా ఉండాలి. సమావేశ స్థలాపికి చేరినప్పుడు నాకిచ్చిన అంశంపై బాగా ప్రసంగించగలందులకు నిస్సందేహంగా మీ కొరకు ఇలా చేయడం సబబుగానే ఉంటుంది. ఏ వ్యక్తీ దీనికి వ్యతిరేకంగా ఫత్వా ఇవ్వగల సాహసం చేయలేరు. అంతేకాదు, చాలామంది శ్రోతలు మీ అద్భుత ప్రసంగానికి అనుగుణంగా మీరు ప్రత్యేక వాహనంలో ప్రయాణం చేసి రావటమే మేలని భావించవచ్చు. ఎందుకంటే, అలా చెయ్యకపోతే అద్భుత ప్రసంగంలో లోటుపాట్లు జరగవచ్చు. కానీ దైవానికి అద్భుత ప్రసంగాల అక్కరలేదు. ఆయనకైతే మీ హృదయపు లోతుల్లో నుండి వచ్చే మాటల ముత్యాలు కావాలి. మీ హృదయపు లోతుల్లో నుండి వెలువడే పదాలు ఇతరులను ప్రభావితం చెయ్యటానికి ముందు అవి మిమ్మల్ని ప్రభావితం చెయ్యాలి. అది ప్రసంగం కాకూడదు. అది మీ హృదయంలో పెల్లుబుకే విప్లవం. తపనతో కూడిన దృశ్యం మీ మాటలలో ప్రదర్శించబడాలి. అది మీరు ఇక్కడికి అవిశ్రాంతంగా ప్రయాణం చేసి వచ్చినప్పుడే సంభవిస్తుంది. మిమ్మల్ని మీరు ఇక్కడి వరకూ తెచ్చుకోవటంలో ఎలాంటి శ్రమ మీరు తీసుకున్నారో అది కేవలం మీ కొరకు ప్రయాణం మాత్రమే కాకూడదు. అది దైవం వైపునకు ముందుకు కొనసాగే పోరాటం కావాలి. అప్పుడే నోటి నుండి తపనతో కూడిన మాటలు వెలువడ్తాయి. ఆర్ద్రత, ఆవేదనతో కూడిన పదాలు దైవవాణితో సమానం. అవి

సరాసరి గోచర అగోచరాలను ఎరిగినవాడు అయిన ఆయన వద్ద నుండి మీపై అవతరింపజేయబడ్డాయన్నట్లుగా ఉండాలి. ఇంకా ఖుర్‌ఆన్ ద్వారా తెలిసే మరో విషయమేమిటంటే, ఈ దివ్యావిష్కృతి నిజానికి ఒక 'బరువైన వాక్కు'. అది 'కుదుటపడిన మనస్సు'పై మాత్రమే అవతరిస్తుంది.

ఇమామ్ అహ్మద్, ఇమామ్ తిర్మిజీల ఉల్లేఖనంలో ఇలా వుంది: సర్వ సృష్టికర్త అయిన దైవం ఒకసారి తన ప్రవక్త(స)కు బంగారపు ఘనమైన గని ఇవ్వజూపాడు. అప్పుడు ప్రవక్త(స), 'దైవమా! నన్ను ఒక రోజు తిని, మరొక రోజు ఆకలితో ఉండేవానిగా ఉంచు. ఈ విధంగా తినే ఓజున నేను నీకు కృతజ్ఞత తెలిపేవానిగాను, ఏ రోజైతే ఆకలి బాధిస్తుందో ఆ రోజు నీ ముందు మోకరిల్లేవానిగాను ఉంటాను" అని వేడుకున్నారు. ఈ హదీసు ద్వారా తెలిసిన విషయమేమిటంటే, మానవుడు పరిస్థితులకు ఎదురీత సాగించనంతవరకూ తనలో సుగుణాలను జనింపచేసుకోలేడు. ఇక ఎవడైతే పరిస్థితులనుండి ఖాళీ అయిపోతాడో అలాంటి వాడు సుగుణాల నుండి కూడా ఖాళీ అయిపోయినట్లే. యదార్థం ఏమిటంటే, కష్టాలు, కడగండ్లు మనిషిలో రెండు రకాల లాభాలు పొందుపరుస్తాయి. ఒక రకమైన లాభం ఏమిటంటే, ఎల్లప్పుడూ సజీవంగా ఉంచే 'హృదయ స్పందన' ప్రాప్తిస్తుంది. అది మీ జీవన పరమార్థాన్ని మీకు అవగతం చేస్తూ ఉంటుంది. ఇంకా అది మనిషిలోని మనోమయ భావాలను మేల్కొల్పుతూ ఉంటుంది. మరోవైపున దుఃఖ ఘడియలే మీ మధుర క్షణాలకు ఇస్లామీయ రంగును ప్రసాదిస్తాయి. అవి మనిషిని ఏ స్థాయికి చేరుస్తాయంటే అలాంటి వస్తువేదైనా చేసినపుడు అతని మనస్సు కృతజ్ఞతాభావంతో నిండిపోతుంది. ఎవరిలోనయితే ఈ 'స్పందన' లేదో అతనిలో 'జీవనం'లేదు. స్పందన లేనివారికి అసలు మనుగడే లేదు. మరి మనుగడే లేనివారు ఒకరి మాటను ఎలా వింటారు? ఎలా అర్థం చేసుకుంటారు?

4. ఐహిక అనాసక్తతలోని ఇంకొక పార్శ్వం ఏమిటంటే, ఇలాంటి వ్యక్తి నిషేధించబడిన విషయాలే కాక అనుమానాస్పద విషయాలపట్ల కూడా జాగ్రత్త వహిస్తాడు. బాగా తెలుసుకోండి! ధర్మసమ్మతం కాని విషయాల నుండి ఎలాంటి వాడు దూరంగా తొలగి ఉంటాడంటే అతడు ధర్మసమ్మతమైన పరిధిలో కూడా జాగ్రత్తగా తప్పుకొని తిరుగుతూ ఉంటాడు. ధర్మసమ్మతమైన ప్రతి వస్తువును అనుభవించటం తన జన్మహక్కని భావించేవాడు ఏ క్షణంలోనయినా తప్ప టడుగు వేసి హరామ్ (నిషిద్ధానికి)కు ఒడిగట్టే ప్రమాదం ఉంటుంది. హదీసు పరిభాషలో ఈ విషయం ఇలా వివరించబడింది – ప్రతి పరిపాలకునికి ఒక నిషేధిత సరిహద్దు భూభాగం వుంటుంది. అదేవిధంగా దేవుని సరిహద్దు ఆయిన నిషేధించిన కార్యాలు. ఎవడైతే తన పశువులను మేపుతూ సరిహద్దుల వరకూ చేరుకుంటాడో అలాంటి వాని విషయంలో ప్రతిక్షణం పశువులు నిషేధిత సరిహద్దు ప్రాంతంలోనికి చొరబడతాయేమోనన్న ప్రమాదం పొంచివుంటుంది. (ముత్తఫఖున్ అలైహి)

స్త్రీల విషయంలో అందాలు, అలంకారాలు పూర్తిగా ధర్మసమ్మతమే. కానీ మీకు తెలుసు, ఈ ధర్మసమ్మతాన్ని ఏయే ఇంటివారైతే తెరిచి ఉంచబడిన ద్వారం అని అనుకున్నారో వారి పరిస్థితి నేడు మరీ అధ్వాన్నంగా తయారయింది. వారి వద్ద పలుచని వస్త్రాలు, అసంబద్ధమైన ఉడుపులు ఎలా వాడుకలోనికి వచ్చాయంటే బహుశా వారికి ఇక అవి నిషేధితమైనవనే విషయం కూడా వారి స్మృతిపథంలో లేదేమో! నిజానికి ఈనాటి ధర్మరాహిత్య కుటుంబాలలోనూ, ఇస్లామీ ధర్మావగాహన గల కుటుంబాలలోనూ ఒకే ఒక్క తేడా ఇప్పుడు మిగిలివుంది. ధర్మావగాహన గల కుటుంబాల స్త్రీలు, పిల్లలూ, కుటుంబీకుల ముందు బంధువులందరూ ఇంకా కలుసుకోవడానికి ఇంటికి వచ్చినవారి ముందూ తమ షరీఅత్ నిబంధనలను ఉల్లంఘించిన దుస్తులతో

ప్రత్యక్షమవుతూ ఉన్నారు. ఇతర ముస్లిములైతే తమ ఉపద్రవాన్ని వెంటబెట్టుకుని బజార్లలోనూ, రోడ్లపైనా ప్రత్యక్షమవుతూ ఉన్నారు.

అదేవిధంగా ప్రభుత్వోద్యోగాలలో ఎవరైతే వృద్ధిలోనికి వస్తూ ఉన్నారో లేక పెద్ద పెద్ద పదవులను సాధిస్తున్నారో వారు తమ అంతరాత్మను తాకట్టు పెట్టే స్థితికి కూడా చేరుతున్నారు. ప్రస్తుత కాలంలో ఏదైనా ఉన్నత పీఠాన్ని అధిరోహించాలంటే కావలసిన అర్హతలలో ముఖ్యమైన అర్హత ఏదంటే అతడు తన ధర్మాన్ని కూకటివేళ్ళతో పెకిలించివేయాలి. హజ్రత్ అబ్దుల్లా ఇబ్నె మస్ఊద్ (రజి)వారు పరిపాలకులతో సంబంధం పెట్టుకున్నవారి విషయంలో ఇలా అన్నారు: "ఎవని స్వాధీనంలోనైతే నా ప్రాణం ఉందో ఆ శక్తి సాక్షిగా! మీరు వారి ప్రపంచం నుండి ఎంత పొందుతారో అంతకన్నా ఎక్కువగా మీ ధర్మం నుండి వారు కాజేస్తారు". ఈ మాట ప్రస్తుత పరిపాలకుల విషయంలో ఎంత వరకు వాస్తవమో పూర్వపు పరిపాలకుల విషయంలో కూడా అంతే వాస్తవం. కేవలం అప్పటికీ ఇప్పటికీ తేగా ఏమిటంటే, పూర్వపు ప్రభువులు ధర్మానికి సంబంధించిన చాలా భాగం కాజేసేవారు. కాని నేటి ప్రభువులు మీ పూర్తి ధర్మాన్నే హరిస్తారు.

ఒక పెద్ద వ్యాపారస్తుడు ఒకసారి ఏమన్నాడంటే, "ప్రస్తుత కాలంలో పూర్తి ధర్మబద్ధంగా ఏ వ్యాపారాన్నీ చేయలేం. ఎప్పుడైతే మీ వ్యాపారం ఒక ప్రత్యేకమైన అవధిని దాటిందో, అప్పుడు అసంఖ్యాకమైన శాసనాలు మీ చుట్టూ చేరి మిమ్మల్ని ముట్టడిస్తాయి. అక్రమ విధానాల ద్వారా వ్యవహారం కొనసాగించటానికి మీపై ఒత్తిడి పెరుగుతుంది. లేకపోతే మీరేమీ లాభం పొందలేరు. ఇంత పెద్ద వ్యాపారం చెయ్యమని మీకు శ్రమ కలిగించిందెవరు?" సమాధానం చెప్పవలసిన వారెవరో సమాధానం చెప్పేశాడనుకోండి. అయినా నేట మనిషికి అలాంటి సమాధానాలతో పనిలేదు. వేటినైతే దైవం భూమిపై

సృష్టించాడో, ఆ సమస్త సౌఖ్యాలను తానే అనుభవించి తీరాలని అతడు నిర్ణయం తీసేసుకున్నాడు. కనుక వేటినైతే దైవం నిషేధించాడో, ఆ సమస్త వస్తు సంపదను తన కొరకు ధర్మసమ్మతం చేసుకోవడం అతడి కొరకు అనివార్యమైపోయింది.

నిజానికి మీ చుట్టుపక్కల కనిపించే అభివృద్ధికి సంబంధించిన ప్రతి సంఘటన కేవలం ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉండడం వలన జరిగినది కాదు. కానీ మానవుడు దైవం విధించిన నిషేధపుటెల్లలు అతిక్రమించిన దాని ఫలితం. అది లేకుండా మానవులు ఇంత పెద్ద అసాధారణమైన బలుపును సాధించలేరు.

మీరు ఈ మాటలు విడి అడుగుతారేమో! “మీరు చెప్పుకొచ్చేదే ఇస్లాం అయితే దానిని పొందటం చాలా కష్టం” అని. నిస్సందేహంగా ఇస్లామ్‌ను పొందటం చాలా కష్టమే. కానీ అది దైవ సహాయంతో తేలిక కాగలదు. హజ్రత్ ఈసా అలైహిస్సలాం నాడు ధర్మానికి సంబందించిన అసలైన భావాన్ని వివరిస్తూ ఇలా అన్నారు : “నేను మీతో చెప్పేదేమనగా ఒంటె సూది రంధ్రం నుండి దూరిపోవడం తేలికైన విషయమే. కాని ధనవంతుడు దానిగుండా రాజ్యంలో ప్రవేశించటం కష్టమైన విషయం”. వారి శిష్యులు ఇది విని చాలా ఆశ్చర్యంతో, “మరైతే ఎవరు మోక్షానికి అర్హులు?” అని ఆయన్ను అడిగారు. ఆయన వారి వైపు చూస్తూ, “ఇది మనుష్యులతోనైతే జరగని పని. కానీ దైవంతోనైతే ప్రతీది సంభవమే” అన్నారు. ఒకవేళ మీరు పవిత్ర జీవితాన్ని పొందే కోరిక కలవారైతే ప్రాపంచిక జీవితంలో (మీ ద్వారా) దైవానికి ఏది కావలసివుందో దానిని పొందే మార్గం ఇదే.దానికోసం మీరు దైవాన్ని అడగాలి. మిగిలిన సమస్త వస్తువుల మాదిరిగా ఇది అన్నింటికంటే విలువైన వస్తువు

కూడా. ఇది మీకు దైవం ద్వారా మాత్రమే లభిస్తుంది. మరెక్కడా దానిని మీరు పొందలేరు. కాని గుర్తుంచుకోండి! దైవాన్ని అడగటం అంటే, మీరు దుఆ(వేడుకోలు)కు సంబంధించిన కొన్ని పదాలు బట్టీపట్టి వాటిని మీ నోటితో వల్లించటం కాదు. ఒక క్రైస్తవ పండితుని పదాలు : God is not a cosmic Belly - boy for whom we can press a button to get things.

కోరికలను పదాల రూపంలో వ్యక్తపరిచే నోరు కాదు దైవాన్ని అడిగేది. ఆయన్ని అడిగే అసలైన నోరు మీ హృదయం. మీరు మీ నిజ జీవితంలో దేనినయితే కోరుకుంటూ ఉన్నారో మీ ప్రభువుతో మీరు అదే వస్తువును అర్థిస్తూ ఉంటారు. దేవుడు మీ పదజాలాలను చూడడు. ఆయన మిమ్మల్ని చూస్తాడు, మీలోని ఆరాటాన్ని పసిగడతాడు.

ఇది యదార్థం. ఎవని వద్దనైనా ఏదైనా ఉన్నదంటే, అతడు దైవం వద్ద అదే వస్తువును అడిగిన దాని ఫలితం. ఒకవేళ ఒక బాలుడు తన తల్లి వద్ద రొట్టె కోరితే అతడి తల్లి ఆ బాలుని చేతిలో నిప్పు పెడుతుందా? దైవం అయితే తన దాసుల ఎడ తల్లికంటే ఎన్నోరెట్లు అధికమైన వాత్సల్యం కలవాడు కాదా? మీరు దేవునితో కారుణ్యాన్ని అర్థించినప్పుడు, మీకు ఆయనేమో కాఠిన్యాన్ని ఇస్తాడా? మీరు ఆయన్ని జ్ఞానాన్ని అడిగినప్పుడు మీకు ఆయన అజ్ఞానాన్ని ప్రసాదిస్తాడా? మీరు ప్రభు నామ స్మరణను అడిగినప్పుడు మీకు ఆయన మరుపును, అలసత్వాన్ని ప్రసాదిస్తాడా? మీరు ఆయన్ని ప్రభావవంత మైన ధర్మాన్ని అర్థిస్తే ఆయన మిమ్మల్ని ప్రభావ రహితమైన ధర్మంలోకి నెట్టివేస్తాడా? మీరు ఆయన్ని సత్యకాముకతను అడిగితే ఆయన మిమ్మల్ని వ్యక్తి ఆరాధనపు అంధకారంలోకి తోసివేస్తాడా? మీ జీవితంలో మీరు కోరిన వస్తువు లభించలేదంటే, ఆయన్ని మీరింకా ఆ విషయాన్ని అడగలేదనే అనుకోవాలి. ఒకవేళ మీరు పాలు కొనాల్సి వుంది. కాని మీరు జల్లెడ తీసుకుని

బజారుకు బయలుదేరితే పర్యవసానంగా డబ్బులు ఖర్చు అయినప్పటికీ మీరు ఖాళీ చేతులతో ఇంటికి తిరిగి వస్తారు. అదేవిధంగా నోటితో మీరు ఒకవేళ దుఆ వాక్యాలను పఠించుతూ ఉన్నప్పటికీ మీ అసలైన వ్యక్తిత్వం మరోవైపు కేంద్రీకృతమై ఉంటే, మీరు అడగనూ లేరు. అది మీకు లభించనూ లేదని నేనంటాను. ఎవడు అడుగుతాడో అతడెప్పుడూ అభాగ్యునిగా వుండనేరడు. గుర్తుంచుకోండి! ఇది సర్వ సృష్టికర్త పౌరుషానికి విరుద్ధమైన విషయం. తీర్పుదినాన దైవంతో తాను ముఖాముఖి అయినప్పుడు అతడు తన ప్రభువు అయిన అల్లాహ్ వైపు ఆశతో చూస్తూ, “ఓ అల్లాహ్! నేను ఒక వస్తువును నిన్ను అడిగాను. కానీ దానిని నువ్వు నాకు ఇవ్వలేదు” అని నిష్ఠూరంగా చెప్పే స్థితి రానీయడు. ఇది అసంభవం, ఇది అసంభవం, ఇది అసంభవం. విశ్వ ప్రభువైతే ప్రతి ఉదయం, సాయంకాలం తన సమస్త ఖజానాలతో సహా మీకు అత్యంత సమీపంగా వచ్చి పిలుస్తాడు. “ ఎవడున్నాడు నన్ను అడిగేవాడు. నేను వానికివ్వటానికి సిద్ధంగా ఉన్నాను.” కాని తీసుకోవలసిన వారు నిద్రిస్తున్నారేమో, అలాంటప్పుడు ఇచ్చేవానిది నేరమెలా అవుతుంది?

# వినేవాడెవడు?

(ఇది 13-7-1961లో ఇస్లామీక్ యూత్ ఆర్గనైజేషన్, రాంపూర్‌లో జరిగిన ఒక సమావేశంలో చెయ్యబడిన ప్రసంగం)

ఆఫీసు ముంగిట పరుగు శబ్దం నన్ను ఉలికిపాటుకు గురిచేసింది. అటు చూశాను. దినపత్రికలు అమ్మేవాని పరుగది. ఇది వాని ప్రతినిత్యపు దినచర్యే! ఉదయపు సమాచారాన్ని ప్రప్రథమంగా పాఠకులందరికీ అందివ్వాలనే తపన వానిది. దీని కొరకు అతడు పరుగెడుతూ నడుస్తాడు. ఈ సందర్భంలో ఎవరైనా వార్తాపత్రిక తీసుకున్న తరువాత అతడితో మాట్లాడటానికి ప్రయత్నిస్తే అతడు నిలిచి సమాధానం చెప్పడు. పరుగెడుతూనే సమాధానం చెపుతూపోతాడు. అతడు పరిగెడుతూ ఉన్నాడు. పరుగెడుతూ కాలాన్ని అందుకోవాలని, కాలానికి వెనుక ఉండిపోరాదని అతడి తపన.

ఆశల ఆరాటంలో జీవన పోరాటం సాగించే ఒక వ్యక్తి ఉదాహరణ ఇది. దానికి బదులుగా ఒకవేళ మీరు ఉదయపు టీతో సుదీర్ఘ సమయాన్ని వెచ్చించిన మీదట మీ స్నేహితుల మధ్య నిస్సంకోచంగా కబుర్లు చెపుతూ చాలా ప్రశాంతంగా పత్రిక రాకకు నిరీక్షిస్తూ ఉన్న పరిస్థితే కలిగితే దాని అర్థం ఏమిటంటే, మీరు పరలోకపు విశ్వాసాన్ని గురించి ఆ పత్రికలమ్మేవాడు పత్రికలమ్మే సందర్భంలో కనబరిచిన తపన కూడా మీలో లేదని తెలుస్తుంఇ. మీరు ముస్లిమ్‌లు, మీరు ఇస్లామీయ ధర్మసందేశహరులు. మీరు సత్యధర్మ సందేశధ్వజవాహకులు. కానీపరిస్థితి ఒకవేళ ఇలాగేఉంటే, మీరు ముస్లిమ్‌లుగా

ఉండటం మీ అసలైన జీవితంతో ఎలాంటి సంబంధం లేదని సాక్ష్యమిస్తుంది. మీ ఇస్లామీ సందేశం మీ నిజ జీవితంతో ఎలాంటి సంబంధం లేదని సాక్ష్య మిస్తుంది. మీ ఇస్లామీ సందేశం, ఇస్లామ్‌తో మీకుగల సాంప్రదాయకమైన సంబంధం ఫలితం మాత్రమే. లేక మహా అయితే ఇదొక అలవాటు పడిన అంశం. అలాకాకపోతే ఒక ప్రాపంచిక వ్యామోహపరుడు ప్రపంచం కొరకు ఎంత ఆరాటపడతాడో అంతకంటే అధికంగా మీరు పరలోకం కొరకు తపన కలిగివుండాలి. ఒక వ్యక్తి తన ఉద్యోగం, వ్యాపారం కొరకు ఎంత ఎక్కువగా పరుగులిడతాడో, ఆ వార్తా పత్రికలమ్మువాడు తన పనిలో నిమగ్నం అయి ఎలా కనిపిస్తున్నాడో మీరు అంతకంటే ఎక్కువగా మీ శక్తులను, మీ సమయాన్ని వెచ్చించటంలో చరుకుదనం, సంసిద్ధత చూపాలి.

ఇస్లామ్ మానవుణ్ణి, జీవితానికి సంబంధించిన అన్నిటికంటే ఘనమైన సాఫల్యం వైపునకు ఆహ్వానిస్తుంది. ఎవరి హృదయంలోనైతే ఈ మాట నాటుకు పోతుందో అలాంటి వారు ఎలాంటి సంబంధంలేని విషయాలు, అల్పస్థాయికి చెందిన లక్ష్యాలలో తమ సమయాన్ని వెచ్చించటానికి సాహసిస్తారని ఎలా అనుకుంటాం? ఇస్లామ్ మనకు ప్రాపంచిక జీవితపు అజాగ్రత్తలకు బదులు నిరంతరాయమైన శిక్ష నుండి రక్షించుకొమ్మని హెచ్చరిస్తుంది. ఎవడైతే నిజం గానే ఈ మాటకు భయపడతాడో, విశ్వసిస్తాడో అలాంటి వాడు ఏ విధంగా నిశ్చింతగా కేరింతలు కొడుతూ ఉండగలడు? మీపై మహోన్నతుడైన దైవం ఉన్నాడు. ఆయన ప్రతి సందర్భంలోనూ మిమ్మల్ని కనిపెడుతూ ఉన్నాడని ఇస్లామ్ బోధిస్తుంది. ఎవడైతే ఈ వాస్తవాన్ని అంగీకరిస్తాడో, అలాంటి వాడు ఒక్క క్షణాన్ని కూడా ఆయనకు అయిష్టమైన కార్యాలలో ఎలా వెచ్చించగలడు?

మీ జీవితం పూర్తిగా నమ్మశక్యం కానిది అని ఇస్లాం చెబుతోంది. ఏ సమయంలోనైనా సరే మృత్యుదూతలు మిమ్మల్ని నిర్బంధించటానికి రాగలరు.

ఎవడైనా నిజంగానే ఈ అత్యంత సున్నితమైన సన్నివేశాన్ని మనసులో మననం చేసుకునేవాడైతే ఎలా తన దినచర్యలో కొంతభాగాన్ని తుది దినానికి సంబంధం లేని వ్యాపకాలలో వెచ్చించ సాహిసించగలడు? ఎవడైతే దైవానికి భయపడు తున్నాడో అలాంటి వాడు ఒక తప్పును నెలల తరబడి, సంవత్సరాల తరబడి చేసే అవకాశమే లేదు. ఇంకా ఒక తప్పును మాటిమాటికీ పునరావృతం చేస్తున్న అతడికి ఆ ధ్యాసే లేకపోవటం విడ్డూరం.

"దైవాన్ని, పరలోక జీవితాన్ని విశ్వసించిన మీదట సంభవించే స్వరూపం ఇదేనా?" నా పరిసరాల్లోగల వారిని నేను గమనిస్తూ ఉన్నప్పుడు, నా నోటి నుండి పలుమార్లు అప్రయత్నంగా హృదయ వేదనతో కూడిన నిట్టూర్పుతో ఈ పదం వెలువడిపోతుంది. మనిషికి సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు అతడి పారలౌకిక ప్రయోజనాలపై అధికారం చెలాయిస్తున్నాయి. దైవాభీష్టాన్ని నెరవేర్చటానికి భిన్నంగా కాలాన్ని తన కాంక్షల, కోరికల కొరకు వెచ్చించి సంతృప్తి పడుతున్నాడు. అతను తన జీవితపు నిర్ధారిత చిత్రపటాన్ని మార్చలేడు – తన ఆరాధనలన్నీ నిర్వీర్యమైనాసరే, తాను తన బాధ్యతలను సజావుగా నెరవేర్చలేకపోయినాసరే, తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవటానికి తప్పుడు సాకులు చూపిన సరే.

నా ఫిర్యాదు కేవలం నాస్తిక సమాజంలో తర్ఫీదు పొంది వచ్చిన వారితో కాదు. ఎవరైతే ధర్మజ్ఞానం కలవారిగా చలామణి అవుతున్నారో, ఎవరైతే ఇస్లామ్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజల దృష్టి వారివైపు కేంద్రీకరించబడుతుందో వారితో వీరి పరిస్థితి కూడా వారికి భిన్నంగా ఏమీ లేదు. కొన్నాళ్ళ క్రితం నేను ఒక మార్గం గుండా వెళుతూ ఉన్నప్పుడు ఒక గంభీరమైన సంభాషణ వినిపించింది. ప్రతి మనిషికీ తన సంతానం వృద్ధిలోకి వస్తూవుంటే చూడాలని బలమైన కాంక్ష ఉంటుంది. దానివల్ల మనస్సుకుచాలా

ప్రశాంతత కలుగుతుంది. చూడగా ఒక పెద్దాయన ఒక దుకాణంలో కూర్చొని ప్రసంగిస్తున్నారు. ఆయన ధార్మికతకు చిహ్నంగా ఆయనకు గెడ్డం కూడా వుంది. ఆయన భాషా, వేషధారణ చూస్తే వాస్తవంగా ఆయన ఒక పండితుని మాదిరిగానే ఉన్నాడు. ఆయన కోరిక ధర్మవిరుద్ధమైనదని నేను అనను. కానీ ఏ విధంగా తన సంతానం దినదినాభివృద్ధి చెందుతుండాలని వాంఛిస్తున్నాడో అలాగే ఇస్లామ్ కేడా దినదినాభివృద్ధి చెందుతూపోవాలనే వాంఛ అతనిలో లేకపోతే ధర్మబద్ధమైన తన ఈ కోరిక కూడా నాకు ఒక విధంగా నేరంగానే అనిపిస్తుంది.

ఒకరోజు నేను ఒక పెద్దాయన్ని చూశాను – ఆయన ఒక యువకుణ్ణి, నమాజు చేసిన అనంతరం దుఆ కొరకు వేచి ఉండకుండా లేని వెళ్ళిపోతున్నం దుకు నిందిస్తున్నాడు. ఇది అవాంఛనీయమే. ఇందులో సందేహం లేదు.కానీ ఆ పెద్దాయనకు ఉదయం, మధ్యాహ్నం నిద్ర స్వయంగా ఆయన్ను ఫజర్, జొహర్ నమాజుల సమయానికి రానివ్వటం లేదని భోగట్టా. సాయంకాలపు పిచ్చాపాటిలో ఈయన ఎంతగా లీనం అయిపోతారంటే, ఇమామ్ ఒక రకాత్ పూర్తిచేసిన పిమ్మట జమాత్‌లోనికి హాజరవుతాడు. మీకు ఎందో మంది ఇలాంటి ధార్మిక పండిత మహాశయులు దొరుకుతారు. వారి సమక్షంలో ఒకవేళ **'వల్తకుంమ్మిన్ కుం ఉమ్మతున్ య్యద్వూన ఇలల్‌ఖైర్'** మీలో మంచి వైపునకు పిలిచేవారూ, మేలు చేయండని ఆజ్ఞాపించేవారూ కొందరు తప్ప కుండా ఉండాలి" అని అనువాదం చేసేటట్లయితే దానిపై గంటల తరబడి తర్జనభర్జన చేస్తారు. ఆయత్‌కు సంబంధించిన అసలు భావానువాదం ఇది : "జనులను మంచి వైపునకు పిలిచే ఒక సమూహంగా మీరు ఏర్పడాలి." కానీ ఈ మహాశయుల వెంట మీరు నెలలూ, సంవత్సరాల తరబడి జీవితం గడిపినా వారిలో సత్యసందేశం కొరకు నిజంగానే ఆవేదన ఉందా? అని

అనిపిస్తుంది. 'సలాతె ఉస్తా'కు సంబంధించిన తర్జుమా ఒకవేళ మధ్యస్త నమాజ్ లేక అసర్ నమాజ్ అని అన్నారే అనుకోండి. వారు మీపై అజ్ఞానపు ఫత్వా జారీ చేసేస్తారు. ఖుర్ఆన్‌లో సలాతె ఉస్తా అనే పదం శ్రేష్ఠమైన నమాజుల విషయంలో వచ్చిందనీ, ఇంకా దాని మరో అర్థం ఏమిటంటే, అది ఏదో ఒక నమాజ్ విషయంలో కాదు, అన్ని నమాజుల విషయంలో చెప్పబడిందనీ నొక్కి వక్కాణిస్తారు. కానీ వారి నమాజులకు సంబంధించిన విషయంలో మీరు పరిశీలిస్తే వారెప్పుడూ తమ నమాజులను 'శ్రేష్ఠ' నమాజులుగా తీర్చిదిద్దుకోవటానికి కృషి చెయ్యరని తెలుస్తుంది. ఇతరులపై వారు ధర్మప్రచారం చేస్తూ చాలా ఉద్రేకపూరితమైన గాంభీర్యాన్ని ఒలకబోస్తూ ఈ సంఘటనను వివరిస్తారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం తమ సహచరులను వెంటబెట్టుకుని బదర్ యుద్ధం కొరకు బయల్దేరారు. రెండవ వైపు ముష్రిక్‌ల సమూహం ఉంది. వారు (స) ఆదేశిస్తున్నారు – ముందుకు పదండి, ఒకానొక స్వర్గం వైపునకు. అది భూమి, ఆకాశాలంత విశాలమైన స్వర్గం. ఒక అన్సారీ సహబీ హజ్రత్ ఉమైర్ బిన్ హమామ్ (రజి) వారు ఇది విని, వారి నోట నుండి 'భేల... భలే..' అనే శబ్దాలు వెలికి వచ్చాయి. విశ్వకారుణ్యమూర్తి(స) ప్రశ్నించారు: నువ్వు 'భలే.. భలే.. ఎందుకన్నావు?' దానికి సమాధానంగా "దైవసాక్షిగా, బహుశా నేను కూడా వారిలో ఉంటానని భావించాను" అన్నాడు. మహాప్రవక్త ఈ విధంగా తెలిపారు : 'అవును నువ్వు కూడా వారిలోనివాడవే.' ఇది విని ఆయన తన పాత్రలోని కొన్ని ఖర్జూరాలు తీసుకుని తినటం మొద లెట్టారు. తిరిగి ఏమన్నారంటే, ఈ ఖర్జూరాలు తింటూ ఇంకా నేనెంతకాలం జీవించి ఉండాలి. 'ఇదీ చాలా సుధీర్ఘమైన జీవితమే' ఇలా అని ఆయన మిగిలిన ఖర్జూరాలు ఒక పక్కకు గిరవాటు వేసి కత్తిపట్టి కదనరంగంలోకి దూకి పోరాడుతూ పోరాడుతూ వీర స్వర్గం పొందారు. (ముస్లిం)

కానీ స్వయంగా ఆ ధర్మప్రచారకుల పరిస్థితి ఏమిటి? ఇప్పుడిప్పుడే ప్రస్తావించబడిన ఆ సహాబీవారేమో దైవం వరకూ చేరే ఆకాంక్షతో తింటూవున్న తమ ఆహారాన్ని విసిరివేశారు. కానీ ఈ మహానుభావులు తమ వాంఛలు, తమ అలవాట్లను సయితం దైవం కొరకు మానుకోవటానికి సిద్ధంగా లేరే! బదర్ యుద్ధ మైదానంలో ఇస్లాం, కుఫ్ర్ (అవిశ్వాసం)ల మధ్య జరిగిన పోరాటం నేడు ప్రతి వీధి, ప్రతి రహదారిపై పూర్తి తీవ్ర స్థాయిలో కొనసాగుతుంది. కానీ వీరి పరిస్థితేమిటి ఇలా వుంది? ఈ ప్రస్తుత సమరంలో పాల్గొనుటకు తమ తాత్కాలిక ప్రయోజనాలను త్యజించే విషయం అటుంచి తమ భవిష్య ప్రణాళికలను, ఇంకా తమ భావితరాల వారి స్వప్రయోజనాలను దైవధర్మం నిమిత్తమై పణంగా పెట్టడానికి సిద్ధంగా లేరే.

నేను తరచుగా ఆలోచిస్తూ ఉంటాను – ఇస్లామీయ సందేశ ప్రతినతో పాటు ఇంత పెద్ద వ్యాఘాతాన్ని (వైరుధ్యాన్ని) ప్రజలు తమ మనస్సులో ఎలా నిలువ చేసుకోగలుగుతున్నారు? అయితే అసలు విషయం ఏమిటంటే, సాకులు చూసే ఉపద్రవం ప్రజలను ఈ వ్యాఘాతపు రొంపిలో పడవేసిందని ప్రతిసారీ నాకు సమాధానం లభించింది. ప్రతి వ్యక్తీ తన ప్రవర్తనను యదార్థమని రుజువు చేయడానికి కొన్ని అందమైన సమాధానాలను తయారు చేసుకుని ఉంచుకున్నాడు. అవసరమైనప్పుగల్లా వెంటనే వాటిని ఉపయోగిస్తాడు. ఒక ముస్లిమ్ డాక్టర్‌ను నేను సత్య సందేశానికి సహాయపడే విషయంలో తోడ్పడమని ఆహ్వానించాను. ఆయన వెంటనే తన వృత్తి ప్రాముఖ్యతను గురించి ప్రసంగించడం మొదలుపెట్టేశాడు. ఆయన దృష్టిలో ఆయన వైద్య వృత్తి ఒక అద్భుతమైన మానవ సేవ అనీ, దానిని ఆయన రాత్రింబవళ్ళు ప్రయాసతో కొనసాగిస్తున్నాడని, ఆయన కొంతమంది తీవ్రమైన వ్యాధిగ్రస్తులను గురించి చర్చిస్తూ వారు ఆయన వైద్యసేవలో ఉన్నారని అంటూ, “ఇక చెప్పండి. నేను ఎక్కడికైనా

వీళ్ళను వదిలి ఎలా రాగలను? ఒకవేళ అలా వచ్చానే అనుకోండి, అది మానవ స్నేహం అవుతుందా లేక మానవ శత్రుత్వమా?" అని చెప్పుకొచ్చారు. చూడగా ఇది చాలా సముచితమైన సమాధానంగానే కనిపిస్తుంది. కాని ఒకవేళ నేను చాలా మంది వైద్యుల సేవను గుర్తుచేస్తే 'మానవ సహకారం' కేవలం వారితో ఎలాంటి రోగులు వైద్యం చేయించుకుంటారంటే ఆ రోగులలో కూడా శ్రద్ధగా వైద్యానికి అర్హులెవరంటే రొక్కం చెల్లించేవారే. ఇక మీకు అర్థంఅయ్యే వుంటుంది – వీరి మానవ సేవకు సంబంధించిన వాస్తవికత ఎలాంటిదో.

ఈ విధంగా ప్రతి మనిషి వద్ద తన వైఖరి సరైనదని నిరూపించటానికి ఒక సమాధానం సిద్ధంగా ఉంటుంది. ఒకడేమో ప్రజల చేతగానితనమే తాను ఏమీ చేయలేకుండా వుండటానికి సరిపోతుందనుకుంటాడు. ఒకడేమో మరొకడి దురభిప్రాయాలే తన కొరకు ఆటంకం అనుకుంటాడు. ఇంకొకడేమో కష్టాలు, కట్టుబాట్లు ఒక జాబితా తన దగ్గర పెట్టుకుని కూర్చుండిపోతాడు. ఒకడేమో హదీసుల భాంగాగారం నుండి తన ప్రస్తుత స్థితికి అనుకూలమైనవి, ఇంకా అతడి ప్రవర్తన యదార్థమని రుజువుపరిచే కొన్ని హదీసు వచనాలను ఎన్నుకున్నాడు. అదేవిధంగా ప్రతి వ్యక్తి వద్ద తన ఇస్లామేతర వైఖరికి ఒక ఇస్లామీయ కారణం, ఇంకా తన పరలోక ఏమరుపాటుకు ఒక పవిత్రమైన ధార్మిక సాకు ఉన్నాయి. ఒకవేళ మీరు ఈ సాకుల బాండాగారాన్ని బయట పెడితే ప్రస్తుత కాలంలో షైతాన్ ఎలాంటి పదజాలాలను సమకూర్చి ఉంచాడంటే వాటి ఆధారంగా ఎలాంటి సద్విమర్శలనైనా చాలా సులువుగా ఖండించవచ్చు. ఇది 'అతివాదం'. ఇది 'మీ అతివాదపు అలవాటు'. మీరు ఏకపక్షంగా ఆలోచిస్తారు. 'మీరు మధ్యస్తవిధానం నుండి తప్పుకున్నారు' ఇత్యాది పదాలు. ఆ మాటలకు మీ వద్ద సమాధానం ఏమీ ఉండదని వారికి ముందే తెలుసు. ఈ విషయంలో దైవప్రవక్త(స) 'అద్దీను యుస్రున్' (ఇస్లాం ధర్మం సరళమైనది, సులువుగా అవలంబించదగినది) అని ముందే తెలిపారు.

కానీ గుర్తుంచుకోండి. ఈ రోజు ఒక హితైషిని అలాంటి సమాధానాలతో నోరు మూయించగలుగుతున్నారు. కానీ రేపు దేవుని వద్ద ఆ విధమైన సమాధానాలు ఎంతమాత్రం సరిపడవు. అక్కడైతే మీ పూర్తి జీవితపు గుట్టురట్టయిపోతుంది. ప్రాపంచిక జీవితంలో నువ్వు ఏ వ్యాపకాలలో నిమగ్నమై ఉండేవాడివో వాటికి పరోక్ష ప్రేరణ ఏమై ఉండేదో నువ్వు స్వయంగా చూసుకో అని ఆ రోజు చెప్పబడుతుంది.

నా ప్రియ మిత్రుడొకడు ఒకసారి చాలా మంచి మాట చెప్పాడు – ఇహలోకంలో దేవుని బహుమానాన్ని పొందినవానికే తుది దినమందు దేవుని బహుమానం లభిస్తుంది అని. ఈ మాటను కాస్త పరిశీలించినట్లయితే అందులో హితోక్తులతో కూడిన అనేక విషయాలు అంతర్లీనమై ఉన్నాయి. మిమ్మల్ని మీరు ముస్లిమ్‌లని సంబోధించుకుంటున్నారు. మీరు సత్యధర్మ ధ్వజ వాహకులు కూడాను. నిజానికిది, దేవుని స్వర్గానికి మీరు అభ్యర్థులనే విషయానికి ప్రకటనలాంటిది. నిజంగానే ఆ బహుమానం 'దానిని ఏ కన్నూ కాంచలేదు' లేక ఏ 'చెవీ వినలేదు.' అది వట్టిమాటల ద్వారా కానీ, ఆశల పల్లకిలో విహరించటం ద్వారా కానీ ఎవరికీ లభించేది కాదు. ఈ బహుమానం కేవలం ఎవరి కొరకంటే, ఎవరైతే ప్రపంచంలో తమ పరలోక కాంక్షను స్పష్టంగా నిరూపించుకున్నారో, ఎవడైతే తన నిరంతరాయమైన సదాచరణ ద్వారా ఇతరులకంటే ఎక్కువగా దానిని పొందే అర్హత కలిగి ఉన్నాడని రుజువు చేసుకున్నారో వారికే ఈ బహుమానం లభిస్తుంది. ఇతరులు ప్రాపంచిక సౌఖ్యాలలో మునిగి ఉన్నప్పుడు దేవుని బహుమానం కొరకు ఎంతగా తపించి పోయేవారంటే ప్రాపంచిక సౌఖ్యాలే అతడిని మరచిపోయేవి. ఇతరులు తమ వ్యామోహాల తనివిలో లీనమైనప్పుడు దేవుని ప్రేమ పొందుటకు వారు ఆరాట పడేవారు. ఇతరులు నిద్రిస్తున్నప్పుడు వీరు మేల్కొనేవారు. ఇతరులు విశ్రాంతి

తీసుకుంటున్నప్పుడు వీరు కష్టపడేవారు. ఇతరులు కులాసా కాలక్షేపాలతో తమ మనసులను రంజింపచేసుకుంటూ ఉన్నప్పుడు వీరు దైవ సమక్షంలో అశ్రువులు రాల్చేవారు. ఇతరులు ప్రాపంచిక జీవితంలో తమను తాము విలీనం చేసుకునే సందర్భంలో వీరు పరలోక జీవితం కొరకు ఒక్కొక్క క్షణాన్ని విలువయ్యిందిగా గ్రహించేవారు.

స్వర్గానికి అర్హత పొందాలంటే దాని అర్థం, పరలోకంలో ఒకరు ఘనమైన స్థానాన్ని పొందటమన్నమాట. మీరు చూస్తున్నారు కదా! ప్రపంచంలో ఎవడైతే దానికొరకు నిరంతరాయమైన కృషి సలుపుతాడో ఘనమైన స్థానాన్ని పొందుతాడు. సరిగ్గా అదేవిధంగా పరలోకపు ఉన్నత స్థానాలు కూడా అటు వంటి వారే పొందగలరు. తమను తాము దాని కొరకు అర్పించుకున్న వారికే అది ప్రాప్తమవుతుంది. ఒకవేళ ఎవరైనా ఇలా కేవలం పైపై ఆచరణలకు ప్రతిఫలంగా అతడు పరలోక బహుమానాలకు అర్హుడైపోవాలని అనుకుంటే ఇది వారి భ్రమ మాత్రమే. అతడు తన పక్కపై పడుకునే ఎవరెస్ట్ విజేత అని ప్రపంచం అతడిని ప్రస్తుతించాలని, అనేక ప్రయాసల తరువాత హిల్లరీ టెన్సింగ్‌కు లభించిన యోగ్యతా పత్రాలు తనకూ లభించాలని అనుకొనే అపోహలాంటిది.

1842లో ఇంగ్లాండులోని ఒక పల్లెలో ఒక బాలుడు పుట్టాడు. అతడు పుట్టినప్పుడు చాలా బలహీనంగా ఉన్నాడు, ఆయాలు కూడా అతడి గురించి ఆశలు వదులుకున్నారు. అతని తన బలహీనంగాఉన్న కారణాన దానికిరక్షణ కలిష్టుంచటానికి దానిని ఒక చర్మపు తొడుగులో చుట్టి ఉంచారు. తరువత అతడు తన విద్యాభ్యాసం హైస్కూలు వరకూ చేరినప్పుడు కూడా చదువులో తన సహ విద్యార్థులకంటే వెనుకబడి ఉండేవాడు. కానీ ఈ బలహీనమైన కుర్రవాడే 85 సంవత్సరాల వయసులో చనిపోయినప్పుడు న్యూటన్ అనే

ఘనమైన పేరుతో ప్రసిద్ధికెక్కాడు. కేవలం ఇంగ్లాండే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా అతని వైజ్ఞానిక సామర్ధ్యానికి ఉత్కృష్ట యోగ్యతాపత్రాలు లభించాయి. అతడు చనిపోయిన 100 సంవత్సరాల తరువాత దూరదర్శినుల పరిశోధన సందర్భంలో యూరేనస్ గ్రహం న్యూటన్ చూపిన ఆకర్షణశక్తి సిద్ధాంతం మార్గానికి కాస్త జరిగినట్లు కనుగోన్నాడు. అయితే వారు న్యూటన్ సిద్ధాంతం తప్పని అంగీకరించటానికి ఒప్పుకోలేకపోయారు. వారేమన్నారంటే ఇక్కడ మరో గ్రహం ఉండాలి. దాని ఆకర్షణ కారణంగానే దీని వేగంలో ఈ తేడా ఏర్పడిందన్నారు. న్యూటన్‌కు ఈ ఘనత ఎలా లభించినట్లు? దీనికి సమాధానం స్వయంగా అతడి నోటినుండే వినండి, ఒకసారి అతడి ఘనకార్యాలను ప్రశంసిస్తూ ఉన్నప్పుడు

'I had no Special Sagacity only the power of patient thought.'

అంటే "నాలో ఏ ప్రత్యేకమైన సామర్థ్యమూ లేదు. కాకపోతే నేను కేవలం సృష్టిని గ్రహించటానికి అవిశ్రాంత కృషి సలిపాను. దాని ఫలితమే ఇది' అని అన్నాడు. తన ప్రఖ్యాత గ్రంథం (Principia) తయారు చేసే సందర్భంలో 18 మాసాలవరకూ అతని పరిస్థితి ఎలా ఉండేదంటే అతడు గంటల తరబడి నిశ్చేష్టుడై ఆలోచిస్తూ ఉండేవాడు. ఆ తరువాత అకస్మాత్తుగా తన బల్ల దగ్గరకు పోయి నిలబడి గంటల తరబడి రాస్తూ ఉండేవాడు. సమీపంలో ఉన్న కుర్చీని కనీసం లాక్కొని కుర్చోవాలనే ధ్యాస కూడా అతడికి ఉండేది కాదు. అతడి సెక్రెటరీ కథనం ప్రకారం, ఈ కాలంలో అతడు రాత్రి 2 గంటలకు ముందు పడుకోవడం బహు అరుదు. కొన్ని కొన్ని సందర్భాలలో అయితే తెల్లారి 5 లేక 6 కూడా అయిపోయేది. తరచుగా అతడు భోజనంకూడా మర్చిపోయేవాడు. అతడి జీవితావసరాలు కూడా చాలా తక్కువ. ఒకసారి అతడిని 'నువ్వు సిగరెట్

ఎందుకు కాల్చవు' అని ప్రశ్నించడం జరిగింది. దానికి అతడు Because I dont want to acquire any new necessities అనగా నేను సిగరెట్టు ఎందుకు తాగనంటే దానిమూలంగా నా జీవితావసరాలలో అనవసరంగా ఒక కొత్త అవసరం పెరుగుతుంది అని అన్నాడు.

William Harshell అనే జర్మని దేశానికి చెందిన శాస్త్రజ్ఞుడు ఉండేవాడు. అతడు నక్షత్రాలను గురించి పరిశోధన సాగించి మానవుని వైజ్ఞానిక శక్తి అభివృద్ధికి అవకాశాన్ని కలిగించాడు. ఆ కాలంలో అతడి ఆర్థిక స్థితిగతులు బాగాలేవు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యాభ్యాసాన్ని ముందుకు కొనసాగించలేక, మధ్యలోనే ఆపి పొట్ట పోషించుకోవటానికి ఒక పనిలో చేరాడు. అయితే అతడి అనారోగ్య శరీరం దానికి కూడా అవకాశం కలిగించలేదు. తన 19వ ఏట ఉద్యోగాన్ని వదులుకొని కులవృత్తి అయిన వయోలిన్ వాయిద్యాన్ని నేర్చుకుని ఆ వృత్తిలో స్థిరపడిపోయాడు. ఆ మధ్య కాలంలోనే అతడికి నక్షత్రాలను గురించిన ఒక గ్రంథం దొరికింది. ఆ గ్రంథాన్ని అతడు అత్యంత పరిశీలనతో అధ్యయనం చేశాడు. ఆ తరువాతనే అతనిలో నక్షత్రాల నిమిత్తమైన పరిశోధన చెయ్యాలనే తపన ఉద్భృతం అయ్యింది. ఈ విషయంలో అతడి ఉత్సాహం ఎంతగా ఇనుమడించిందంటే రాత్రివేళల్లో తన ఆర్కెస్ట్రా బృందం వాయిద్యాలు వాయిస్తూ ఉంటే ఇతగాడు వయోలిన్ వాయిస్తూ వాయిస్తూ అకస్మాత్తుగా వాళ్లలో నుండి అదృశ్యమైపోయేవాడు. చీకటిలోకి పోయి నక్షత్రాలతో నిండిన ఆకాశాన్ని పరిశీలిస్తూ గడిపేవాడు. ఈ సందర్భంలో అతడికి నక్షత్ర పరిశీలన కొరకు దూరదర్శిని కావాల్సివచ్చింది. అయితే అది 18వ శతాబ్దం. వైజ్ఞానిక రంగం ఇంకా బాల్యదశలోనే ఉంది. ఆ కాలంలో తయారైన దూరదర్శినులు నాణ్యమైనవి కావు. దానితోపాటు అవి దొరకడం కూడా తేలికైన విషయం కాదు. Harshell స్వయంగా తన సొంత టెలిస్కోప్‌ను తయారు చేసుకోవడానికి

ఉపక్రమించాడు. అయితే అతడు దాని నిమిత్తమై విద్యను అభ్యసించవలసి వచ్చింది. అందుకు అతడు గణితశాస్త్రాన్ని అభ్యసించవలసి వచ్చింది. ఎన్నో వ్యయప్రయాసల తరువాత అతడు తన సొంత టెలిస్కోప్‌ను రూపొందించు కున్నాడు. అయితే అసలు విషయం ఏమిటంటే, అతడి మొదటి దూరదర్శిని చాలా బలహీనంగా మారింది. అయితే అతడు నిరుత్సాహపడలేదు. దిగులుచెందలేదు. దూరదర్శినిని ముందుకంటే శక్తివంతమైనదిగా చేయటానికి, దాన్ని ప్రస్తుత స్థితి నుండి మంచి స్థితికి తేవటానికి అతడి ఏకాగ్రత, అతడి దీక్షా పట్టుదలలు ఎంత ఘనీభవించాయంటే అతడి ఇల్లంతా దూరదర్శినుల ఒక కర్మాగారంగా మారిపోయింది. ఇలాంటి సందర్భంలో 'హర్షల్' నిర్విరామ కృషికి సంబంధించిన స్థితి ఎలా ఉండేదంటే అతడు భోజనానికి కూడా షాపు నుండి బయటకు పోయేవాడు కాదు. ఆకలిని మర్చిపోయేటంతటి ఉత్సాహాన్ని తన పనిపై లగ్నం చేసేవాడు. విరామం కోసం బయటకు వెళ్ళాలన్న ధ్యాస కూడా అతనిలో ఉండేదికాదు. అతడి సోదరి ఒకామె అతడిని భోజనానికి మాటిమాటికి పిలిచ విసిగి వేసారిపోయేది. అతడు పనిలో నిమగ్నం అయిపోయి ఉండేవాడు. బయటి వాతావరణం, శబ్దపు లయలు కూడా అతని చెవులకు సోకేవి కావు. ఒక్కొక్కప్పుడు తన సోదరి జాలిపడి భోజనం ముద్దలు ముద్దలుగా చేసి అతడి ప్రక్కనే నిలబడి నోటికి అందించేది. మబ్బులేని రాత్రిళ్ళు అతడు తన పక్కపై కనబడేవాడు కాదు. నక్షత్ర పరిశోధనలో రాత్రంతా గడిపేసేవాడు. కనుకనే అతడు చరిత్రలో మంచి ఖ్యాతి గడించాడు. ఒక గ్రంథకర్త అతడిని ఇలా ప్రస్తుతిస్తున్నాడు. –

"....He had looked further into space than any other eye had yet seen" "ఇంతకు ముందెన్నడూ ఎవరూ కానని విధంగా, అతడు సృష్టిని అంత సుదీర్ఘమైన విధంగా చూచాడు".

క్రీ.శ. 1847లో ఒకానొక తారీకున ఒక యూరోపియన్ డాక్టర్ గదిలోకి ఆ డాక్గర్ నౌకరు ప్రవేశించాడు. అక్కడ ఆ డాక్టరు అతని ఇద్దరు స్నేహితుటూ కుర్చీ నుండి నేలపై బోరగిలపడి ఉండటం చూశారు. ఘాటైన మత్తుపానీయం సేవించి ఉంటారని అనుకుని వారి బట్టలను సరిగా సర్ది మౌనంగా వెనుదిరిగిపోయాడు. అసలు జరిగిన విషయం వేరు. జేమ్స్ సిమ్సెన్ ఇంకా ఇతడి ఇద్దరు అసిస్టెంటులు వాళ్ళు. వారు మొట్టమొదట క్లోరోఫారం యొక్క ప్రభావాన్ని పరీక్షించటానికి దానిని వారు ఊపిరి ద్వారా పీల్చుకున్నారు. సింప్సన్ ఒక పల్లెటూరి రొట్టెలు చేయువాని 7గురు కొడుకుల్లో అందరికంటే చిన్నవాడు. 4 సంవత్సరాల వయసులో అతడు తన పల్లెలో గల స్కూల్‌లో విద్యాభ్యాసం కొరకు చేరాడు. ఆ కుర్రవాడు చదువులో చాలా శ్రద్ధాసక్తులు కనబరిచేవాడు. తండ్రి మిగిలిన ఆరుగురు అన్నదమ్ములు ఆ కుర్రాడిని చదివించాలని నిర్ణయించుకున్నారు. నిత్యావసరాలు తగ్గించుకుని, ఉన్నదానితోనే సంతృప్తిపడి అతడిని ఉన్నత విద్య కొరకు పట్టణానికి పంపించాడు. ఈ విధంగా అతడు ఎడింబర్గ్ యూనివర్సిటీలో చేరాడు. ఆ రొట్టెలు చేసే వాని కుమారుని తలకాయే ఈ విషయంలో (పూల మాలాంకృత మయ్యింది) అభినందనీయమయ్యింది. అతడు ఆపరేషన్ (శస్త్ర చికిత్స) సమయంలో క్లోరోఫారం ఉపయోగాన్ని కనిపెట్టి ప్రాణహాని కలిగించే ప్రమాదం నుండి మానవత్వానికి విముక్తి కలిగించాడు. అతడు మానవాళికి ఎలాంటి వస్తువును ప్రసాదించాడో చెబుతూ డాక్టర్ బ్రౌన్ అనే ఆయన ఇలా అన్నాడు : “One of God’s best gifts to his suffering children”. కష్టాలలో ఉన్న మానవుల కొరకు దేవుని బహుమానాలలో ఒక అత్యంత శ్రేష్ఠమైన బహుమానం – కాని సింప్సన్ ఈ చారిత్రాత్మకమైన కార్యాన్ని సాధించటానికి పరిశోధనలలో తనను తాను పూర్తిగా అంకితం చేసుకున్నప్పుడే సాధ్యమయింది. దాని కొరకు తన ప్రాణాన్ని కూడా అతడు లెక్కచెయ్యలేదు.

విశకవవిఖ్యాతులైన వారిలో కొందరి ప్రస్తావన ఇది. మీరు ఈ రకమైన గాధలు అనేకం పుస్తకాలలో చదవగలరు. చరిత్ర మనకు ఇహలోక స్వర్గం లోనికి కేవలం అకుంఠిత దీక్ష కలవారే ప్రవేశించగలిగారని సాక్ష్యం ఇస్తుంది. ఆ కార్యం కొరకు వారు తమ సమస్త శక్తిసామర్థ్యాలను ఒడ్డేశారు. పుడమి తన వీపుపై నడిచే కోట్లకొలది జనంలో కేవలం కొంతమంది ప్రజలకే గౌరవం, కీర్తిప్రతిష్ఠలు, కిరీటాలివ్వటానికి ఎన్నుకుంటుంది. ఎందుకంటే వారు తమ లక్ష్యసాధన కొరకు తమను తాము త్యాగం చేసుకుంటారు. తమ సమస్తాన్ని ఆ లక్ష్యం కొరకు అంకితం చేసేస్తారు. అయితే దేవుని స్వర్గం వీటన్నిటికంటే ఉత్కృష్టమయ్యింది, విలువయ్యిందీ కాదా? ఒకవేళ ఎవరైనా కొద్దిపాటి ఆచరణలతో స్వర్గాన్ని హస్తగతం చేసుకోవాలనుకుంటే అది వారి తెలివితక్కువతనం.

**(ముస్లిములారా!) స్వర్గ ప్రవేశం ఊరకే లభిస్తుందని మీరు అపోహ పడుతున్నారా? మీకు పూర్వం విశ్వాసులకు సంభవించినవన్నీ ఇంకా మీకు సంభవించనేలేదే! వారిపై ఆపదలు, ఎనలేని వ్యధలు విరుచుకుపడ్డాయి. వారు కుదిపివేయబడ్డారు. చివరకు అప్పటి ప్రవక్త, విశ్వాసులైన అతని అనుచరులు అల్లాహ్ సహాయం ఇంకా ఎప్పుడొస్తుంది? అని ఆక్రోశించారు. అప్పుడు "అదిగో, అల్లాహ్ సహాయం సమీపంలోనే ఉంది" (అని వారిని ఓదార్చటం జరిగింది.) (బఖర : 214)**

చివరిలో నేను మీకొక సంఘటనను వినిపించదలిచాను. గత 10 సంవత్సరాల నుండి ఇది నా స్మృతిపథానికి ఉత్తమమైన సంఘటనగా తోచింది. ఇది ఆంగ్లేయుడైన మిస్టర్ ఆర్నాల్డ్ గాధ. ఆయన అలీఘడ్‌లో ఫిలాసఫీ (తత్వశాస్త్ర) ప్రొఫెసర్‌గా ఉండేవాడు. క్రీ.శ. 1892లో మౌలానా షిబ్లీ నూమాని కాన్‌స్టాంట్‌నోపిల్ కొరకు ఓడలో ప్రయాణమై వెళ్తున్నప్పుడు సయీద్ ఓడరేవు

వరకూ మిస్టర్ ఆర్నాల్డ్ సహచర్యం ఆయన గారికి లభించింది. మౌలానా షిబ్లీ ఇలా రాస్తున్నారు :

మే 10వ తారీకున నిద్ర నుండి మేలుకొన్నప్పుడు ఒక సహ ప్రయాణికుడు ఓడ ఇంజన్ విరిగిపోయిందని సమాచారం అందించాడు. కంగారు పడ్డాను. తోటి ప్రయాణీకుల మాదిరిగానే ఆందోళనతో కూడిన మనస్సుతో బయటకు వచ్చి చూచాను. పరిస్థితి నిజంగానే ఆందోళనకరంగా కనిపించింది. ఓడ కెప్టెన్, మిగిలిన సిబ్బంది ఓడలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు ఆందోళనతో కూడిన ముఖకవళికలతో ఓడ చుట్టూ తిరుగుతున్నట్టు కనిపించారు. ఓడ ఇంజన్‌ను బాగు చేసే కార్యక్రమంలో అందరూ నిమగ్నులైపోయి ఉన్నారు. ఇంజన్ పూర్తిగా నిరుపయోగం అయిపోయింది. నేను చాలా కంగారుపడ్డాను. నా మనస్సంతా వికలమైపోయింది. ఏమీ తోచని స్థితిలో మిస్టర్ ఆర్నాల్డ్‌గారు నా మనసులో తళుక్కున మెదిలారు. పరుగుపరుగున ఆయన వద్దకు చేరాను. ఆ సందర్భంలో ఆయన స్థితిని చూచి ఆశ్చర్యపడకుండా ఉండలేకపోయాను. ఆయన చాలా ప్రశాంతవదనంతో చాలా తాపీగా గ్రంథపఘనం చేస్తున్నారు. ఇక నేను ఉండబట్టలేక "ఇది గ్రంథ పఠనం చేసే సమయమా"? "మీకు ఈ విషయం తెలుసా!?" అని ఆశ్చర్యంప్రకటిస్తూ అడిగాను. దానికి ఆయన చాలా ప్రశాంతంగా "ఆఁ తెలిసింది. ఇంజన్ విరిగిపోయింది" అని గ్రంథపఠనంలో లీనమైపోయారు. నేను ఆయన చూపే నిర్భయత్వానికి ఆశ్చర్యపోతూ, "మరి ఈ వార్త మీకు ఆందోళన కలిగించటం లేదా?" ఇది తాపీగా పుస్తకం చదువుకోవలసిన సమయమా?" అని తిరిగి ప్రశ్నించాను. దానికి ఆయన చాలా ప్రశాంతంగా, "ఓడ ఒకవేళ నాశనమవ్వాల్సిందే అయితే దానితోపాటు మనం కూడా చావవలసినవారమే. అయినప్పటికీ ఈ కొద్దిపాటి వ్యవధి కూడా ఇంకా మనకోసం విలువయ్యిందే కదా!?" అని అన్నారు. "ఇలాంటి విలువైన సమయాన్ని లేనిపోని ఆందోళనతో రాబోయేవిపత్తును స్మరించుకుంటూ వృధా

పుచ్చుటం శుద్ధ అవివేకం" అని అన్నారు. (సఫర్ నామా రోమ్, ఈజిప్ట్, సిరియా పేజీ. 12)

సముద్ర కెరటాల మధ్య ఓడ అనూహ్యంగా చెడిపోయి 8 గంటల వరకు అనిశ్చిత స్థితిలో ఉంది. ఈ 8 గంటల కాలం మిస్టర్ ఆర్నాల్డ్ గారికి ఎంత విలువైన కాలమో ఒక మోమిన్ (విశ్వాసి) పూర్తి జీవితం కూడా అంతే విలువయ్యింది. ఈ 8 గంటల కాలాన్ని కొంతమంది దుఃఖసాగరంలో గడిపి వుంటారు. ఈ 8 గంటల కాలాన్ని కొందరు ఆందోళనతో గడిపి ఉండవచ్చు. ఈ 8 గంటల కాలాన్ని మరికొందరు ఓడను తిరిగి మరమ్మత్తు చేసే కార్యంలో నిమగ్నమై ఉండవచ్చు. ప్రతిక్షణం మృత్యువు ఎప్పుడు అనూహ్యంగా వచ్చి పడుతుందో వనే ప్రమాదంలో ఉన్నారు. ప్రతి ఘడియ మీ కొరకు జీవితపు చివరి ఘడియ. పరీక్షలో కూర్చున్న ఒక విద్యార్థి తనకు ఇవ్వబడిన సమయం సమీపించినపుడు, ఇంకా అతడు అనేక ప్రశ్నలకు సమాధానం రాయవలసి వున్నప్పుడు ఎలాంటి ఆందోళనకు గురి అవుతాడో అలాగే ఇంగిత జ్ఞానం ఉన్న మనిషి కూడా నిత్యం పరలోక విషయంలో అప్రమత్తుడై ఉంటాడు.

## పరలోక పంట

ముస్లిం సోదరులారా! మనం ముస్లిములము. ముస్లిం అంటే అర్థమేమిటి? దాని అర్థం ఏమిటంటే, తమను తాము అభ్యర్థుల ఒక జాబితాలో నమోదు చేసుకోవటం. ఈ జాబితా స్వర్గపు అభ్యర్థుల జాబితా. ముస్లిం కావటం ఎలాంటి అభ్యర్థిత్వమంటే, అల్లాహుతఆలా మనల్ని తన స్వర్గంలో స్థానం కల్పించటం. ఈ ప్రపంచంలో ఇంకా ఎంతో మంది ప్రజలు ఉన్నారు. వారె లాంటివారంటే, చనిపోయిన తరువాత మరో జీవితం ఉందన్న విషయాన్ని నమ్మరు. వారు కేవలం ఈ ప్రాపంచిక జీవితమే సర్వస్వమని భావిస్తున్నారు. కనుకనే వారు తమ స్వర్గాన్ని ఈ ప్రపంచంలోనే నిర్మించాలని భావిస్తున్నారు.

ప్రాపంచిక జీవితంలో ఆస్తులు, అంతస్తులు సంపాదించుకోవటం, ప్రాపంచిక జీవితంలో ఉన్నత స్థాయి జీవితాన్ని పొందటం, ఈ ప్రాపంచిక జీవితంలోనే గౌరవోన్నతులు సాధించటం వారి ఆశయం. వారి దృష్టిలో అన్నిటికంటే గొప్ప విజయం ఇదే. తరువాత ఎదురయ్యే అసలైన, సుధీర్ఘమైన జీవితాన్ని వీరు విస్మరించివున్నారు. నేటి తాత్కాలిక జీవితంలో సుఖంగా ఉండటమే అన్నిటికంటే ఉత్కృష్టమైన సాఫల్యం అనుకుంటున్నారు. ఇది చాలా పెద్ద అవివేకంతో కూడుకున్న ఆలోచన. ఇది ఎలాంటి అవివేకమంటే ఒక వ్యక్తి ఒక రోజు వినోదం కొరకు పూర్తి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నట్లుగా ఉ ంది. అతడు కళ్లు మిరుమిట్లు గొలుపు కొన్ని కాకరపూబిరుసుల కొరకు, టపాకాయల కొరకు తన సొంత కొంపను తగలబెట్టుకుంటున్నట్లుంది. ముస్లిం ఎవడంటే ఇలాంటి అవివేకపు పనుల నుండి రక్షింపబడాలనుకునేవాడు. ముస్లింగానే మరణించాలనీ, మరణానంతరం దేవుని వద్దకు చేరాక శాశ్వత జీవితం లభిస్తే ఆ జీవితం స్వర్గమయ జీవితమై ఉండాలని, ఎల్లకాలం నరకయాతనకు గురికారాదన్న కోరికను మనసులో పెట్టుకుని ముందుకు సాగేవాడే ముస్లిం.

అయితే మీకు తెలుసు కదా! ఏ విషయమైనా కేవలం కోరినంత మాత్రాన లభించేది కాదు. మీరు కోరే ఏ వస్తువైనా లభించాలంటే దాని కొరకు తప్పక కృషి చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు మీలో ఎవరు వ్యవసాయం చేసే రైతులో వారు మరో రూపంలో ఎవరంటే వారు తమ జీవితాన్ని పొలం, భూమితో సంబంధం పెట్టుకున్నవారు. వారు కోరేదేమిటంటే, భూమిలో పంటను పండించే ఉత్పత్తి శక్తి అల్లాహ్ తాలా ఉంచాడో అందులో తమకు వాటా లభించాలి. వారి ఈ కోరిక ఇంట కూర్చుంటే నెరవేరుతుందా? మీకు ఈ విషయం తెలుసు. రైతుకు ఎన్ని ఎకరాల పొలం ఉన్నప్పటికీ, ఆ పొలం నుండి అతను ఎంత దిగుబడిని ఆశిస్తున్నప్పటికీ ఉన్నపళంగా అది వచ్చిపడదు. అతను పొలం దున్నాలి. కష్టపడి పని చేయాలి. పంటను కంటికి రెప్పలా

కాపాడుకోవాలి. అప్పుడే పంట అతని చేతికి వస్తుంది. అదేవిధంగా మీలో ఎవరు వ్యాపారస్తులో, వారు తమ వ్యాపారంపై ఆశలు పెట్టుకుని ఉంటారు. వారు తమ వ్యాపారం ద్వారా లాభాన్ని ఆశిస్తారు. అయితే కేవలం కోరుకున్నంత మాత్రాన వ్యాపారపు లాభం రాదు అని మీకు తెలుసు. అందుకు బదులుగా వ్యాపారంలో దాగివున్న లాభంతో తమ జేబు నింపుకోవాలంటే ముందు సరైనపద్ధతిలో వ్యాపారంచేయాల్సి ఉంటుంది. మీరు రేయింబవళ్లు, వ్యయ ప్రయాసలకోర్చుకోవలసి ఉంటుంది. సరిగ్గా ఇదేవిధంగా ఎవరైతే తమను తాము సమర్పించుకుంటారో, దాని అక్కరలను పూరించడానికి సిద్ధపడతాడో వానికే పరలోకపు బహుమానం,దేవుని స్వర్గం లభిస్తుంది. ఇతర సఫలతల మాదిరిగానే పరలోక సాఫల్యం కూడా మీ నుండి ఏదో కోరుతుంది. అది ఇవ్వటానికి ముందు మీ నుండి మీ దానిని అది తీసుకోవాలని కోరు తుంది. ఒకవేళ ప్రస్తుత జీవితంలో మీరు దీని కోరికను తీరిస్తే నిస్సందేహంగా మరణానంతరం దాని మధురమైన ఫలాలు మీరు పొందుతారు. ఒకవేళ మీరు అలా చేయకపోతే స్వర్గపు బేరం మీ నుండి ఏ విలువను కాంక్షిస్తుందో దానిని ఇవ్వటానికి సిద్ధంగా లేకపోతే, ఉత్తుత్తిగా మిమ్మల్ని మీరు ముసల్మాన్ అని అనటం, దైవంతో ఏకపక్షంగా ఆశ పెట్టుకోవడమనే విషయం ఎలాంటి దంటే, ఒక వ్యక్తి యదార్థంగా కొట్టు పెట్టలేదు, కేవలం కృత్రిమంగా తన ఇంటి ముందు షాపు అనే పేరు రాసి బోర్డు వేలాడదీసి పెట్టినట్లుగా ఉంటుంది. ఇలాంటి వ్యక్తి వ్యాపారం అతడికేమీ ఇవ్వలేదు, సరికదా ప్రభుత్వాధి కారి ప్రజలను మోసం చేస్తున్నాడని ఒకరోజు అతడిని శిక్షించనూవచ్చు. తిరిగి అతడికి జరిమానా కూడా విధించవచ్చు. ఇది చాలా విచారకరమైన విషయం – నేటి ముస్లిమ్‌ల పరిస్థితి కూడా ఇలాగే వుంది. చెప్పుకోవడానికి ముస్లిములే. వారి పేరు స్వర్గపు అభ్యర్థుల జాబితాలో రాయబడి వుంది కూడాను. కానీ ఆచరణా విధానం చూడగా వారిలోనూ మరి ఇతరులలోనూ

తేడా ఏమీ లేదు. వీరి జీవితం కూడా పరలోక జీవితాన్ని విశ్వసించని వారి మాదిరిగానే ఉన్నది. వీరు పరలోక జీవితపు లక్ష్యంతో ప్రపంచంలో జీవితం గడిపేవారని వీరి ప్రయత్నాలు, వ్యాపకాల ద్వారా తెలియుటలేదు. ఏయే విషయాలలో సర్వప్రపంచపు జనావళి తలమునకలై ఉందో అదేవిధంగా వీరు కూడా వున్నారు. ఇతరుల వద్ద తమ సమయం, తమ సామర్థ్యాలు ఏయే విషయాలలో వ్యయపరుస్తున్నారో ఆ విషయాలలోనే వీరూ తమ సమయాన్ని, సామర్థ్యాలను, శ్రద్ధను వినియోగిస్తున్నారు. పరలోకాన్ని విశ్వసించేవారికీ, దానిని విశ్వసించని వారికీ మధ్య వాస్తవిక తేడా ఏదీ కానరావటం లేదు.

పరిస్థితి ఇలాగే ఉంటే ఇదొక బూటకపు విశ్వాసం అవుతుంది. దేవుని వద్ద మేము అసలైన దైవదాసుల శ్రేణిలో పరిగనింపబడతామనీ, దాని బహుమానం కూడా మనకు లభిస్తుంది అని అనుకోవటం అవివేకం. ప్రపంచంలో మన జీవితం ఇతరులకు భిన్నంగా లేనప్పుడు పరలోకంలో మన ఫలితం ఇతరులకు భిన్నంగా ఎలా కాగలదు? హదీసులో **'అద్దున్యా మజ్రఅతుల్ ఆఖిరతి'** అని వుంది. ప్రపంచం పరలోకపు పంట భూమి. ఎవడైతే విత్తనం నాటుతాడో అతడే పంటను కూడా కోస్తాడనే విషయం మీకు కూడా తెలుసు. ఇదేవిధంగా ప్రపంచంలో ఎవరైతే పరలోకపు వ్యవసాయం చేసి ఉంటాడో, అతడికే అక్కడ చేరిన తరువాత పైరుపచ్చని పంట లభిస్తుంది. ఎవడైతే ప్రపంచంలో పరలోకపు విత్తనం చాటలేదో అలాంటి వాడు పరలోకంలో తన పంటను నూర్చుకోలేడు. ఒక విషయం బాగా గుర్తుంచుకోండి – నేను చేసుకున్న కర్మే ఆనాడు పనికివస్తుంది. ఈనాడు ఎవరైతే ఏమరుపాటులో ఉన్నారో అలాంటి వారి కొరకు పరలోకంలో ఆవేదన, దిగులు, నిరాశ తప్ప మరేమీ మిగులదు.

**–: సమాప్తం :–**

spiritofislam.co.in cpsglobal.org goodwordbooks.com

**Goodword Quran App**



Download the free app and access the complete text and audio of the Quran in numerous languages

Inspire yourself with daily quotes, articles, videos, and audios anywhere

Share Quran passages on social media, as texts, or via email

App Store Google Play



To inspire yourself with spiritual content, please visit:

mwk.is
mariakhan.in
goodword.net
cpsglobal.org
quranonline.org

Goodword

Goodword Books
I, Nizamuddin West Market, New Delhi - 110 013
Tel. +9111-41827083
Mob. +91-8588822672
email : info@goodwordbooks.com
www.goodwordbooks.com
www.mwkhan.com

**Contact : 9394003049, 9573522690**

This pamphlet is copyright free. Goodword gives permision to translate or publish this pamphlet into any language.

*Momin Ki Tasweer (Telugu)*

అసలు విశ్వాసానికి (ఈమాన్‌కు) గల ఆనవాలు ఏమిటి? దీనికి సంబంధించిన ఒక సంక్షిప్త విషయ సూచికను రూపొందించదలిస్తే రెండే రెండు విషయాలు ముందుకు వస్తాయి. ఖుర్ఆన్, నమాజ్. నిజానికి ఈ రెండు పదాలూ సంపూర్ణ ధర్మానికే శీర్షికలు. ఇందులో మొదటిది, సైద్ధాంతికంగా అన్నిటికన్నా ఎక్కువ ప్రాముఖ్యం కలిగి ఉంది. రెండవది, ఆచరణకు సంబంధించింది. ఖుర్ఆన్‌ను, నమాజ్‌ను పొందిన వారే నిజానికి దైవాన్ని పొందిన వారు. ఈ రెండు విషయాలు ఒకవేళ మీ జీవితాల్లో అంతర్లీనం అయ్యాయనుకోండి విశ్వాసం, ఇస్లామ్‌లు కూడా మీ జీవితాల్లోకి ప్రవేశించాయన్నమాటే.

GOODWORD
info@goodwordbooks.com
www.goodwordbooks.com